WWW.nindam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం, మే 1, 2024 | సంపుటి - 20 | సంచిక 230 | వెల - 6 | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## పదేళ్లలో తెలంగాణకు గాడిదగుడ్డు ఇచ్చారు

అధికారం కోసం రాముడినీ వదలని బిజెపి
తెలంగాణ ఏర్పాటునే విమర్శించిన మోడీ
రిజర్వేషన్ల రద్దుకు కుట్ర పన్నుతున్నారు
కరీంనగర్ ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి

# మళ్లీ అమ్మాయిలదే హవా

## టెన్త్ ఫలితాలు విడుదల

- ఫలితాల్లో 91.31 ఉత్తీర్ణత శాతం నమోదు
- నిర్మల్ ఫస్ట్..వికారాబాద్ లాస్ట్
- జూన్ 3 నుంచి 13 వరకు సప్లిమెంటరీ పరీక్షలు



హైదరాబాద్,ఏప్రిల్30 (నినాదం):

తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు బషీర్‌బాగ్‌లోని ఎస్సీఈ ఆర్టీ కార్యాలయంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం పది ఫలితాలను విడుదల చేశారు. టెన్త్ ఫలితాల్లో 91.31 ఉత్తీర్ణత శాతం నమోదైంది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. 3,927 స్కూల్స్‌లో 100 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఆరు స్కూల్స్‌లో జీరో ఉత్తీర్ణత శాతం నమోదైంది. గతేడాది 89.60 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఈ ఏడాది 91.31 శాతానికి పెరిగింది. మొత్తం 5,05,813 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 4,91,862 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. టెన్త్ ఫలితాల్లో నిర్మల్ జిల్లా 99.05 శాతంతో ప్రథమ స్థానంలో నిలవగా, 65.10 శాతంతో వికారాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచింది.

02

# దద్దరిల్లిన దండకారణ్యం

కాల్పులతో నెత్తుటి మయమైన అబూజ్‌మడ్ అటవీప్రాంతం

## ఎన్‌కౌంటర్‌లో 10 మంది నక్సల్స్ హతం

- మృతుల్లో ముగ్గురు మహిళా మావోయిస్టులు
- ఏకె 47 సహా పలు ఆయుధాలు స్వాధీనం

వివరాలు 2లో







# బిజెపి కాంగ్రెస్‌లను నమ్మి మోసపోకండి




- కొత్తగూడెం రోడ్ షోలో మాజీ సీఎం కెసిఆర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్): బిజెపి, కాంగ్రెస్ నాయకులు చెప్పే అబద్దపు మాటలు నమ్మి మరోమారు ప్రజలు మోసపోవద్దని మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పిలుపునిచ్చారు. ఖమ్మం పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవితలను గెలిపించాలని కోరుతూ మంగళవారం కొత్తగూడెంలో రోడ్ షో ప్రసంగించారు.




## కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ఠ

- రాజకీయ లబ్ది కోసం దుష్ప్రచారలకు తెగింపు
- ఫేక్ వీడియోపై తీవ్రంగా స్పందించిన అమిత్ షా
- రిజర్వేషన్ల బలోపేతం బిజెపికే సాధ్యం అని వెల్లడి
- మతపరమైన రిజర్వేషన్లను అంగీకరించబోమని స్పష్టీకరణ

న్యూఢిల్లీ:రిజర్వేషన్ల రద్దుపై కాంగ్రెస్ రాజకీయ లబ్ది కోసం దుష్ప్రచారలకు తెగించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. దిగజారుడు రాజకీయాలకు ఇది పరాకాష్టగా చెప్పుకొచ్చారు. అమిత్ షా చెప్పినట్లు ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన సంగతి తెలిసిందే. తాజాగా అమిత్ షా దీనిపై స్పందిస్తూ.. కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆ పార్టీ అసహనంతోనే ఫేక్ వీడియోలు తయారు చేస్తోందని మండిపడ్డారు.

02



# మళ్లీ అమ్మాయిలదే హవా

**మొదటిపేజీ తరువాయి**

సిద్దిపేట 98.65 శాతంతో రెండో స్థానంలో, రాజన్న సిరిసిల్ల జిల్లా 98.27 శాతంతో మూడు స్థానంలో నిలిచింది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈసారి కూడా పదో తరగతి ఫలితాల్లో అమ్మాయిలు సత్తా చాటారు. బాలురు కంటే 3.81 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారు. ఇక ప్రైవేట్ విద్యార్థుల్లో 49.73 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. వీరిలో బాలురు 47.40 శాతం, బాలికలు 54.14 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రైవేట్‌లో కూడా బాలురు కంటే బాలికలు 6.74 శాతం అధికంగా ఉత్తీర్ణత పొందారు. ఈ సంవత్సరం 3927 పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణత నమోదైంది. కేవలం 6 పాఠశాలల్లో మాత్రమే జీరో పాస్ పర్సెంటైల్ నమోదైంది.ఈ ఏడాది టెన్త్ వార్షిక పరీక్షలను మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించారు. వీటికి 5,08, 385 విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 2,57,952 మంది బాలురు, 2,50,433 మంది బాలికలు ఉన్నారు. ఇకపోతే టెన్త్ ఫెయిలైన విద్యార్థులకు జూన్ 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ కొనసాగనుంది. ఫెయిలైన విద్యార్థులు సంబంధిత పాఠశాలల్లో మే 16వ తేదీ లోపు పరీక్ష ఫీజు చెల్లించాలి. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు 15 రోజుల పాటు అవకాశం కల్పించారు. రీకౌంటింగ్‌కు రూ. 500, రీవెరిఫికేషన్‌కు రూ. 1000 చెల్లించాల్సి ఉంటుంది.

# జనసేన గ్లాసు గుర్తు కేటాయింపు

**ఇసికి ఫిర్యాదు చేసిన మాజీ ఎంపి కనకమేడల**

న్యూఢిల్లీ:
జనసేన గ్లాసు గుర్తును ఇండిపెండెంట్‌లకు కేటాయించడంపై కేంద్ర ఎన్నికల సంఘానికి టీడీపీ మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ ఫిర్యాదు చేశారు. అలాగే మే నెలలో పెన్షన్‌కు సంబంధించిన అంశంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేయకపోవడంపైనా సీఈసీకి మాజీ ఎంపీ ఫిర్యాదు చేశారు. అనంతరం కనకమేడల మీడియాతో మాట్లాడుతూ... టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీ చేస్తుందని తెలిపారు. జనసేన పోటీ చేస్తున్న చోట స్వాతంత్ర అభ్యర్థులకు కూడా గ్లాస్ గుర్తును కేటాయించారని చెప్పారు. వైసీపీ నేతలు కావాలనే కొన్ని చోట్ల ఇండిపెండెంట్‌లతో పోటీ చేయిస్తున్నారని ఆరోపించారు. జనసేన అభ్యర్థులు పోటీ చేస్తున్న చోట కొంతమందితో నామినేషన్ వేయించారన్నారు. కొన్ని చోట్ల గ్లాస్ గుర్తును ఇండిపెండెంట్స్‌కు కేటాయించేలా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు వ్యవహరించారన్నారు. కొందరు రిటర్నింగ్ అధికారులు వైసీపీకి అనుకూలంగా మారారని విమర్శించారు. ఓటర్లలో వైసీపీ నేతలు గందరగోళం సృష్టిస్తున్నారని.. దాని ద్వారా లబ్ధి పొందాలని వైసీపీ చూస్తోందని వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల అధికారులు సరైన నిర్ణయం తీసుకోకపోవడంతో గ్లాస్ గుర్తును వేరే వారికి కూడా కేటాయించారన్నారు. జనసేన పోటీ చేయని చోట టీడీపీకి నష్టం చేసే విధంగా గ్లాస్ గుర్తుకు ఓటు వేసే విధంగా సింబల్ కేటాయించేలా వైసీపీ వ్యవహరించిందని వెల్లడిరచారు. పెన్షనర్లకు డబ్బులు ఇంటి వద్ద ఇవ్వకుండా వారిని తిప్పుతున్నారన్నారు. ఎన్నికల సంఘం గతంలో ఇంటి వద్దకే పెన్షన్లు పంపించాలని ఆదేశాలు ఇచ్చిందన్నారు. మేలో ఇచ్చే పెన్షన్ అంశాన్ని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. పెన్షన్ దారులను ఇబ్బందికి గురి చేసే విధంగా జగన్ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. పెన్షనర్లను రెచ్చగొట్టి ఓట్లు పొందాలని జగన్ చూస్తున్నారన్నారు. చీఫ్ సెక్రటరీ నుంచి అందరూ వైసీపీ గెలవాలని కుట్ర పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందన్నారు. కొందరు అధికారులు వైసీపీకి సపోర్ట్‌గా భక్తి ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఈసీపై జగన్ ఒత్తిడి చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. జగన్ ఎలక్షన్ కమిషన్‌ను పక్కదారి పట్టిస్తున్నారని కనకమేడల రవీంద్ర కుమార్ వ్యాఖ్యలు చేశారు.

# తండ్రిని కాపాడబోయి బాలిక మృతి

ములుగు : కండ్లముందే కన్నతండ్రి నదిలో మునిగిపోతున్న తండ్రిని కాపాడబోయి కూతురు మరణించింది. గుండెలను పిండివేసే ఈ విషాదకర సంఘటన ములుగుజిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..ములుగు జిల్లా మంగపేట మండలంలో కమలాపురానికి చెందిన నిఖిత సమీపంలోని గోదావరి నది వద్దకు తండ్రితో వెళ్లింది. అయితే తండ్రి సరదాగా స్నానం చేసేందుకు గోదావరిలో దిగాడు. లోతు ఎక్కువగా ఉండడంతో ఈతరాక మునిగిపోతుండగా ఒడ్డున ఉన్న కుమార్తె చేయి అందించి బయటకు లాగింది. ఇదే క్రమంలో బండమీద నుంచి ఆమె కాలుజారి గోదావరిలో పడి మునిగి మృతి చెందింది. బాలిక మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. పూర్తి వివరాలు తెలియాల్సిఉంది.

# రాముడిపేరుతో బిజెపి రాజకీయం


**రాముడు అందరివాడు - రేగొండ జనజాతరలో రేవంత్ రెడ్డి**

జయశంకర్ భూపాలపల్లి,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): రాముడి పేరు చెప్పి బీజేపీ ఓట్లు అడుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేవుడిపేరుతో రాజకీయం చేయడం తగదన్నారు. దేవుడు అందరివ ఆడని, బిజెపి మాత్రం రాజకీయాలకు వాడుకుటంఉందని అన్నారు. తెలంగాణకు మోదీ గాడిద గుడ్డు ఇచ్చారని విమర్శించారు. సీతారాముల కళ్యాణం చేసిన తర్వాత అక్షింతలు ఇస్తామని.. కానీ కల్యాణం జరగకముందే బీజేపీ నేతలు ఇక్కడ అక్షింతలు పంచారని చెప్పారు. రాముడిని బీజేపీ అవమానించిందని మండిపడ్డారు. తామంతా రాముని భక్తులమేనని స్పష్టం చేశారు. తమకంటే గొప్ప హిందువులు ఉన్నారా
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రేగొండ జనజాతర భారీ బహిరంగ సభలో బీఆర్ఎస్, బీజేపీలపై రేవంత్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఉద్యమంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కరీంనగర్ అండగా నిలబడ్డిందని తెలిపారు. కరీంనగర్ ప్రజలను కేసీఆర్ మోసం చేశారని మండిపడ్డారు. సెమీ ౕ నైల్లో కేసీఆర్‌ను ఓడిరచాం..ౕ నైల్లో గుజరాత్ గులాములను ఓడిస్తామని చెప్పారు. మోదీ తెలంగాణకు ఇచ్చింది ఏం లేదని.. బండి సంజయ్ రాష్ట్రానికి తెచ్చింది ఏం లేదన్నారు. తెలంగాణను మోదీ అవమానిస్తుంటే..బండి సైలెంట్‌గా ఉన్నారని ధ్వజమెత్తారు. గుండు, అరగుండును గెలిపిస్తే.. ఏం చేశారని ప్రశ్నించారు. నిజామాబాద్, కరీంనగర్ బీజేపీ ఎంపీలు నాటకాలు ఆడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు.

# బిజెపి కాంగ్రెస్‌లను నమ్మి మోసపోకండి

**- కొత్తగూడెం రోడ్ షోలో మాజీ సీఎం కెసిఆర్**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):
బిజెపి, కాంగ్రెస్ నాయకులు చెప్పే అబద్ధపు మాటలు నమ్మి మరోమారు ప్రజలు మోసపోవద్దని మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పిలుపునిచ్చారు. ఖమ్మం పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవితలను గెలిపించాలని కోరుతూ మంగళవారం సాయంత్రం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో జరిగిన రోడ్ షో కార్నర్ మీటింగ్‌లో కెసిఆర్ పాల్గొని అశేషజనాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కైనాయని కెసిఆర్ ఆరోపించారు. ప్రజలను తప్పుదారి పట్టించేందుకు బిజెపి, బిఆర్ఎస్ కలిసినట్లు రేవంత్‌రెడ్డి ప్రచారం చేస్తున్నారని, కాంగ్రెస్ వాళ్ళ దుష్ప్రచారాన్ని బిఆర్ఎస్ శ్రేణులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గ్యారంటీల అమలులో ఘోరంగా విఫలమైన రేవంత్‌రెడ్డి సర్కార్‌పై తెలంగాణ ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. కాంగ్రెస్‌లో అసమ్మతి నివురుగప్పిన నిప్పులా ఉందని అది ఏ క్షణంలోనైనా భగ్గుమని ప్రభుత్వాన్ని పడగొట్టినా ఆశ్చర్యం లేదన్నారు. తెలంగాణలో మళ్ళీ మన బిఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. బిఆర్ఎస్ ఒక్కటే ఈ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని మూడు నెలల్లోనే తెలంగాణ ప్రజలు తెలుసుకున్నారని కెసిఆర్ అన్నారు. ఇంత తొందరగా ప్రజావిశ్వాసం కోల్పోయిన ప్రభుత్వం ఏదీ లేదన్నారు. ఆరోపణలు చేయడం కంటె దమ్మింటే ప్రధాని మోడీ రేవంత్‌పై కేసులు నమోదు చేయాలని కెసిఆర్ డిమాండ్ చేశారు. బిజెపి, కాంగ్రెస్ డ్రామాలను తెలంగాణ ప్రజలు నమ్మబోరని తెలిపారు. ఖమ్మం, మహబూబాబాద్ ఎంపి స్థానాలని బిఆర్ఎస్ గెలవబోతోందని అన్నారు. సభలో ఎంపి వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతామధు, బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థులు నామా నాగేశ్వరరావు, మాలోతు కవిత, బిఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఉమ్మడి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. సభకి ఆశించిన మేరకు జనం హాజరుకావడంతో బిఆర్ఎస్ శ్రేణుల్లో ఆనందం వ్యక్తమైంది.






# దద్దరిల్లిన దండకారణ్యం



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్30(నినాదం):
కాల్పుల మోతలతో దండకారణ్యం మరోమారు దద్దరిల్లింది. మావోయిస్టుల స్థావరంగా భావించే అబూజ్‌మడ్ అటవీప్రాంతం నెత్తుటి ఏరులై పారింది. మావోయిస్టులకు, భద్రతా బలగాలకు నడుమ మంగళవారం జరిగిన ఎన్‌కౌంటరలో 10 మంది నక్సల్స్ హతమైనారు. మృతుల్లో ముగ్గురు మహిళా మావోయిస్టులు ఉన్నారు. ఎన్‌కౌంటర్ వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణపూర్ – కాంకేర్ జిల్లాల సరిహద్దులోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో ప్రభుత్వ నిషేధిత మావోయిస్టుల కదలికలు ఉన్నట్లుగా నిఘావర్గాల నుంచి అందిన సమాచారం మేరకు డిఆర్‌జి, ఎస్‌టిఎఫ్ జవాన్ల బృందం వెళ్ళి గాలిస్తుండగా టెక్మటా – కాకూర్ గ్రామాల మధ్య అటవీప్రాంతంలో మావోయిస్టులు తారసపడి భద్రతా బలగాల వైపు కాల్పులు జరపడంతో ఎదురుకాల్పులు జరిపినట్లు పోలీసు అధికారులు తెలిపారు. కాల్పులు అగిన అనంతరం సంఘటన ప్రాంతంలో శోధించిన భద్రతా బలగాలు 10 మంది మావోయిస్టుల మృతదేహాలు, ఒక ఏకె 47, ఒక ఇన్‌శాస్ రైఫిల్‌సహా ఇతర ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, రోజువారీ ఉపయోగించే వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌ని ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లా పోలీసు అధికారులు ధృవీకరించారు.






# ఉత్తీర్ణత ఒడి కృష్ణవేణి బడి

**● పది ఫలితాల్లో ప్రత్యేక జయకేతనం ● ఐదు 10/10 జిపిఎ సాధించి నగరంలో రికార్డు**

గోదావరిఖని, ఏప్రిల్ 30
(నినాదం న్యూస్) :

గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని కృష్ణవేణి పాఠశాల మంగళవారం నాటి పది ఫలితాల్లో ప్రత్యేక జయకేతనం ఎగురవేసింది. ఐదు 10/10 జిపిఏ కైవసం చేసుకుని ఐదు 9.8 జిపిఏ తో పాటు 100 శాతం ఉత్తీర్ణత సాధించింది. చక్కటి విద్య,ప్రత్యేక శ్రద్ధ వహించి సదరు పాఠశాల నిర్వాహకులు కార్మిక నగరంలోనే ముందునిలిచారు. ఈ సందర్భంగా 10/10 సాధించిన పాఠశాలకు చెందిన విద్యార్థులు కెసాయి నాథ్ , ఎండి, నిహాల్ , పి శ్రేయస్, పి.సాత్విక్, ఎం విగ్నేష్ తో పాటు 9.8 సాధించిన ఐదుగురు విద్యార్థులైన కే కీర్తన, ఎం.హాశ్రిత , కే సహస్ర, టి.మనస్విని, ఎండి ఆశ్రత్ రెహమాన్, లను పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు. ఉత్తమ విద్యతోపాటు మంచి క్రమశిక్షణ అలవర్చుకొని విద్యార్థులు ఉన్నత విద్యలోనూ ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు.





# ఆర్థికంగా రాష్టాన్ని చిందరవందర చేసిన కెసిఆర్

**కెసిఆర్ తీరువల్ల రాష్ట్రం అధోగతి**
**మండిపడ్డ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

ఖమ్మం :
గత ప్రభుత్వం ఆర్థిక దివాళకు కారణమయ్యిందని ,బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత పాలకులు ఈ రాష్ట్రంలో పాలనను చిందరవందరగా చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి, ఆర్థిక దోపిడీ చేసి, అస్తవ్యస్తం చేసిన ఈ రాష్టాన్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్క రైతుకి రైతుబంధు అందజేస్తామని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిద్దామని.. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకుందామని కార్యకర్తల సమావేశంలో మంత్రి పిలుపునిచ్చారు. ఈ దేశం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# పదేళ్లలో తెలంగాణకు గాడిదగుడ్డు ఇచ్చారు

- అధికారం కోసం రాముడినీ వదలని బిజెపి
- తెలంగాణ ఏర్పాటునే విమర్శించిన మోడీ
- రిజర్వేషన్ల రద్దుకు కుట్ర పన్నుతున్నారు
- కరీంనగర్ ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి విమర్శలు

కరీంనగర్,ఏప్రిల్30(నినాదం):

కరీంనగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన సభలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..పదేళ్లలో కరీంనగర్ గడ్డకు బండి సంజయ్ చేసింది ఏం లేదన్నారు. పార్లమెంట్ సాక్షిగా మోడీ.. తెలంగాణ ఏర్పాటును అవమానించారు. ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు సీఎం రేవంత్ రెడ్డి. 10 ఏళ్లు ప్రధానిగా ఉండి తెలంగాణకు మోదీ ఇచ్చందేమి లేదన్నారు.

తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చారని విమర్శించారు. కర్ణాటకకు చెంబు, ఏపీకి మట్టి, చెంబుడు నీళ్లు, తెలంగాణకు గాడిద గుడ్డు ఇవే మోదీ పదేళ్లలో ఇచ్చారని విమర్శించారు. 2014 లో సోనియమ్మ తెలంగాణకు ఇచ్చిన హామీలను మోదీ అమలు చేయలేదని ఆరోపించారు. జమ్మికుంటలో కాంగ్రెస్ పార్టీ జన జాతర సభలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిని సంపి బిడ్డను బతికించారని మోదీ పార్లమెంట్ సాక్షిగా అన్నారని.. నరేంద్ర మోదీ తెలంగాణను అవమానించినప్పుడు బండి ఎందుకు మౌనంగాఉన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు నిజామాబాద్ గుండు, కరీంనగర్ అరగుండు చేసిందేమి లేదని విమర్శించారు. ఇప్పుడు వచ్చి మాయమాటలతో తెలంగాణను ఆక్రమించుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ చేతిలో కరీంనగర్, పాలమూరు జిల్లాలు బందీ అయ్యాయని విమర్శించారు. సెమీ ఫైల్స్ లో కేసీఆర్ ను ఓడిరచినట్టు ఫైనల్స్ లో బీజేపీ, నరేంద్ర మోదీని ఓడిరచాలని కోరారు. ఇకపోతే రిజర్వేషన్లపై బిజెపి కుట్ర చేస్తోందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేసేందుకు మోడీ, అమిత్ షాలు కుట్రలు చేస్తున్నారని చెప్పారు. గత పదేళ్లలో పాలమూరు, కరీంనగర్ జిల్లాలు కెసిఆర్ చేతుల్లో బంది అయ్యాయని చెప్పారు. ఈ జిల్లాలకు కెసిఆర్ ఏం చేయలేదన్నారు. సెమిఫైనల్స్ లో కెసిఆర్ ను చిత్తుగా ఓడిరచారు.. ఇప్పుడు ఫైనల్లో మరోసారి చిత్తుగా ఓడిరచాలని సిఎం రేవంత్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంత్రి పొన్న ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



పదేళ్లలో తెలంగాణకు మోడీ ఇచ్చింది.. గాడిద గుడ్డు అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అధికారం కోసం బిజెపి..రాముడిని కూడా వదలటం లేదని విమర్శించారు. కళ్యాణం జరగకముందే అక్షింతలు పంచి శ్రీరాముడిని అవమానించారని బిజెపిపై నిప్పులు చెరిగారు. మోడీ తెలంగాణ తల్లిని అవమానిస్తుంటే.. బండి సంజయ్ చూస్తూ ఉండిపోయాడని మండిపడ్డారు.

# కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ఠ

**రాజకీయ లబ్ధి కోసం దుష్ప్రచారలకు తెగింపు**

**ఫేక్ వీడియోపై తీవ్రంగా స్పందించిన అమిత్ షా**

**రిజర్వేషన్ల బలోపేతం బిజెపికే సాధ్యం అని వెల్లడి**

**మతపరమైన రిజర్వేషన్లను అంగీకరించబోమని స్పష్టీకరణ**

న్యూఢిల్లీ:
రిజర్వేషన్ల రద్దుపై కాంగ్రెస్ రాజకీయ లబ్ధి కోసం దుష్ప్రచారలకు తెగించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. దిగజారుడు రాజకీయాలకు ఇది పరాకాష్టగా చెప్పుకొచ్చారు. అమిత్ షా చెప్పినట్లు ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. తాజాగా అమిత్ షా దీనిపై స్పందిస్తూ.. కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆ పార్టీ అసహనంతోనే ఫేక్ వీడియోలు తయారు చేస్తోందని మండిపడ్డారు. తమ మాటలు వక్రీకరించి దుష్ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు. అయితే మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇచ్చేందుకు భాజపా వ్యతిరేకమని మరోసారి స్పష్టం చేశారు. ‘400 సీట్లు దక్కించుకున్న తర్వాత భాజపా రిజర్వేషన్లను రద్దుచేస్తుందంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోంది. ఆ మాటలన్నీ నిరాధారమైనవి. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లకు మా పార్టీ మద్దతు ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేసారు. నాతోపాటు మా పార్టీకి చెందిన ఇతర నేతల నకిలీ వీడియోలను ప్రచారం చేసే స్థాయికి వారి అసహనం పెరిగిపోయింది. ముఖ్యమంత్రులు, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఇతరులు ఈ ఫేక్ వీడియోను వ్యాప్తి చేశారు. ప్రస్తుతం ఆ పార్టీకి చెందిన ఒక ప్రముఖనేత క్రిమినల్ నేరాన్ని ఎదుర్కొంటున్నారు. ఇవన్నీ వారి అసంతృప్తిని వెల్లడి చేస్తున్నాయి. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి రాజకీయాలను మరింత దిగజార్చేపనిలో ఉన్నారు. ఈ తరహా దృశ్యాలను ప్రచారం చేసి, ప్రజల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేయడం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. ఏ ప్రధాన పార్టీ కూడా ఇలాంటి చర్యలకు పాల్పడకూడదు‘ అని అమిత్ షా అన్నారు. తప్పుడు ప్రచారంతో కాంగ్రెస్ ప్రజల్లో అయోమయం సృష్టించే ప్రయత్నం చేస్తోందన్నారు. ఫేక్ వీడియోలతో కావాలనే తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. ఎప్పుడైనా..ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రక్షించేది బీజేపీ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లకు మద్దతిచ్చేది కూడా బీజేపీనే అని చెప్పారు. ఇదే విషయాన్ని తాను గతంలో ప్రధాని నరేంద్ర మోదీకి కూడా చెప్పినట్లుగా అమిత్ షా గుర్తుచేశారు. గౌహతిలో విలేకరుల సమావేశంలో అమిత్ షా ఈ కామెంట్స్ చేశారు.
2023లో హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడిన వీడియోను ఎడిట్ చేసిన వీడియో సోషల్ మీడియాలో షేర్ చేయగా అది వైరల్ గా మారింది. అందులో అమిత్ షా.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని మాట్లాడినట్లుగా ఉంది. దీంతో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు దాటితే రిజర్వేషన్లను రద్దు చేసేందుకు బీజేపీ సిద్ధమవుతోందంటూ పలువురు కాంగ్రెస్ నాయకులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫేక్ వీడియోను కేంద్ర హోంశాఖ సీరియస్ గా తీసుకుంది. హైదరాబాద్ తో పాటుగా పలు ప్రాంతాల్లో కేసులు నమోదయ్యాయి. కర్ణాటకలో తమ మిత్రపక్షం జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు సంబంధించినవిగా చెప్తున్న అభ్యంతరకర వీడియోలపై స్పందించారు. ‘దేశంలో మేం మాతృ శక్తికి అండగా నిలుస్తామన్నది స్పష్టం. అక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు. అది ఆ రాష్ట్ర శాంతి భద్రతల అంశం. మేం విచారణకు అనుకూలంగా ఉన్నాం. ఆ ఘటనపై చర్యలు తీసుకుంటామని జేడీఎస్ కూడా ఇప్పటికే ప్రకటించింది‘ అని తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని నియోజకవర్గాలైన అమేఠీ, రాయబరేలీలో రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ పోటీ గురించి అడగ్గా..‘వారు బరిలో ఉంటారా? లేదా? అనేది తెలీదు. అయితే వారిలో గందరగోళం చూస్తుంటే.. ఆత్మవిశ్వాసం లేనట్లు కనిపిస్తోంది. ఆ పార్టీ అగ్రనేతలు సొంత సీట్లను వదిలిపారిపోయిన పరిస్థితి ఉందని తెలిపారు.



## సంపాదకీయం

# ప్రచారంలో.. అందరూ జాదూగాళ్లే !

సిద్ధాంతాలు పక్కకు పోయాయి. సమస్యల ప్రస్తావన లేదు. ఎదుటివారిని బురిడీ కొట్టించడం..బురదజల్లడం, ఓట్లను లాగడం వంటి విద్యల్లో రాజకీయ నేతలు ఆరితేరారు. రాజకీయం లాభసాటి వ్యాపారంగా మారడంతో అబద్ధాలు ప్రచారం చేయడం..ఫేక్ వీడియోలు విడుదల చేయడం ఎన్నికల్లో సర్వసాధారణం అయ్యింది. ఓ మూడు నెలలు కష్టపడితే ఐదేళ్లు అధికారం వెలగబెట్టవచ్చు. ప్రజలను నిత్యం మోసం చేస్తూ ఉండవచ్చు. అందినకాడికి దోచుకోవచ్చు. ఇందుకు ఎవరూ అతీతులు కారు. అంతా ఒకే తాను ముక్కలు. ఇందులో ఒకరికి ఒకరు పోటీ పడుతున్న తీరు భారత ప్రజాస్వామ్యంలో వేళ్లూనుకుపోయింది. ప్రజలు పేదలుగా ఉండిపోవాలి. అడుక్కుతినే స్థితి నుంచి దాటి రావద్దు. ఉచిత బియ్యం, పెన్షన్లు, ఇళ్ల పందేరం, డబ్బుల పందేరం వంటివి చూపి ఓట్లు కొల్లగొట్టడం అలవాటు చేసుకున్నారు. దేశంలో కీలకమైన సమస్యలను పరిష్కరించే సత్తా నేతల్లో కానరావడం లేదు. సాగు,తాగునీటి సమస్యలను పరిష్కరించే ఉపాయాలు నేతల్లో లేవు. వ్యవసాయాన్ని ఎలా ముందుకు తీసుకుని వెళ్లవచ్చో..అన్న లోచనలు అస్సలు లేవు. పన్నులు పెంచడం, పందేరం చేయడంలో నేతలు పోటీ పడుతున్నారు. దీనికోసం మనమంతా ఓట్లు వేస్తున్నామని గుర్తించడం లేదు. ఎన్నికలలో ప్రజలను నమ్మించేందుకు అన్ని పార్టీలు కూడా మితిమీరిన వాగ్దానాలు చేయటం చూస్తున్నాం. అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారు. పరస్పర ఆరోపణలు చేసుకోవటం హద్దులు దాటింది. కొత్తగా వీడియోలు మార్ఫింగ్ చేయడం..చెప్పని డైలాగులు చొప్పించడం వంటివి కూడా చేస్తూ ఎదుటి వారిని ప్రజల్లో బద్నాం చేయడంలో నిష్ణాతులు అవుతున్నారు. ఈసారి చూస్తున్నంతగా అబద్ధాలు, పరస్పర దూషణలు గతంలో ఎన్నడూ లేవు. తిట్టుకోవడంలో ఒకరిని మించి ఒకరు పోటీ పడుతున్నారు. సభ్య సమాజం ఒకటి ఉందన్న విషయం మరిచిపోయారు. సోషల్ మీడియా ముఖ్యంగా టీవీలు, యూట్యూబుల్లో ఈ పైత్యం పెరిగింది. రాజకీయ పార్టీల మధ్య పోటీ అన్నది పోయి..వ్యక్తుల మధ్య దూషణల పోటీలాగా ఎన్నికల ప్రచారం సాగుతోంది. మేనిఫెస్టోలను ప్రకటించినపుడు అలవిగాని హామీలు అన్నీ ఇందులో చోటు చేసుకుంటున్నాయి. కలిపి నోట్లో ముద్ద పెట్టడమే తరువాయి అన్నచందంగా హామీల జాబితా తయారయ్యింది. ఇక విషయం ఏదైనా ప్రజల వద్దకు వెళ్లి విషప్రచారాలు చేసుకోవడంలో నైపుణ్యాలు ప్రదర్శిస్తున్నారు. అబద్ధాలు, ఆరోపణలు, చివరకు ఎన్నడూ లేని విధంగా వ్యక్తిగత దూషణలు పెరుగుతున్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థ ఎంతగా పతనం అయ్యిందో తాజా ఎన్నికల ప్రచారం చూస్తే తెలుస్తుంది. తమ పాలనా కాలంలో చేసిన మంచిపట్ల ప్రజలకు విశ్వాసం కల్పించలేక పోతున్నారు. అందుకు కారణం.. సమస్యలను పరిష్కరించే సత్తా ప్రదర్శించలేక పోవడమే. అయినప్పటికీ అధికారం కోసం నానా గడ్డీ కరుస్తున్నారు. ప్రజలను మరోమారు వంచించాలంటే అబద్ధాలే అవసరం అని గుర్తిస్తున్నారు. అబద్ధాలతో, ప్రత్యర్థులపైన ఆరోపణలతో ఏదో ఒక విధంగా మెప్పించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. తమ వైఫల్యాలను, బలహీనతలను ప్రజల దృష్టిలో మరుగునపడేట్లు చేయడం కోసం ఎదుటి పక్షంపై ఎంతకైనా తెగిస్తున్నారు. బురదజల్లుతున్నారు. ఇలా ప్రజల దృష్టిని పక్క దారి పట్టించేందుకు అవసరమైన టక్కుటమార, గజకర్ణ,గోకర్ణ విద్యలన్నీ ప్రదర్శిస్తున్నారు. అబద్ధాలు, ఆరోపణలు, దూషణలతో హంగామా సృష్టించడంలో రాటుదేలారు. ఇలాంటి ప్రచారాలతో వ్యక్తులు స్థాయి, సంస్కృతి, సంస్కారం, నాగరికత, ప్రజాస్వామిక విలువలు పతనమవుతుండటం చూస్తున్నాం. అధికారం ద్వారా సంపదను పోగుచేసుకోవడం లక్ష్యంగా రాజకీయం సాగడం వల్ల అధికారం కోసం ఇలా నానాగడ్డీ కరుస్తున్నారు. మనకు స్వాతంత్రం లభించినప్పటి నుంచి పాలించిన పార్టీలు గాని, తర్వాత ఉనికిలోకి వచ్చిన ప్రాంతీయ పార్టీలు, కులపార్టీలు, వేర్వేరు సిద్ధాంతాల పార్టీల గాని క్రమంగా తమ పరిపాలనలో విఫలమవుతూ వచ్చాయి. సిద్ధాంతాలకు దూరమవుతూ వచ్చాయి. ఆర్థిక సంస్కరణలు వ్యక్తులు, నాయకులు, పార్టీలు సంస్థల ప్రాపంచిక దృక్పథాన్ని గణనీయంగా ప్రభావితం చేయసాగింది. అధికారంలో ఉంటే సుఖాలు అనుభవించవచ్చు. అప్పనంగా సంపాదించవచ్చు. అన్న ఏకైక లక్ష్యం కోసం రాజకీయ పార్టీలు ప్రజలను సమిధలుగా చేస్తున్న తీరు ప్రతి ఎన్నికల్లోనూ చూస్తున్నాం. ప్రజలు మంచి అనుకున్న వారిని నమ్మి గద్దెనెక్కించినా వారు కూడా అలాగే తయరావుతున్నారు. తెలంగాణలో ఉద్యమం చ ఏసిన పార్టీనే గద్దెనెక్కిస్తే ఎంతగా భ్రష్టుపట్టించిందో చూశాం. ఎపిలో అయితే బటన్ నొక్కుడే అభివృద్ధి అని కొత్త తరహా రాజకీయం నెరిపారు. ఇలా ఎవరిని నమ్మాలి. కేంద్రంలో మోడీని నమ్మితే ఆదానీ, అంబానీలు రాజ్యమేలుతున్నారు. ప్రజల నడ్డి విరిచేలా పన్నులు వేస్తూ..బతకడం అన్నది భారంగా చేశారు. అంతకు ముందు పదేళ్ల కాంగ్రెస్ పాలనలో అవినీతి ఊడలు విశ్వవ్యాప్తం అయ్యాయి. అయినా ఇవే పార్టీలు మళ్లీ ప్రజల ముందుకు వస్తున్నాయి.దశాబ్దాలు గడిచిన తర్వాత కూడా నేటికీ ఇదే దుస్థితి కొనసాగుతున్నది. చివరకు వామపక్షాల ఏలుబడిలో వరుసగా 34 సంవత్సరాలు బెంగాల్ ఎలా తయారయ్యిందో చూశాం. అందరూ రాజకీయాధికార సాధన, ధన సంపాదనలనే ఏకైక ధ్యేయంగా మార్చి, అబద్ధాలు, ఆరోపణలు దూషణలు చేసుకోవటం కారణంగానే భారత ప్రజాస్వామ్యంలో ప్రజలు ప్రతి ఎన్నికల్లో ఓడిపోతున్నారు. ఈ సువిశాల దేశంలోని అన్ని ప్రాంతాలను, అన్ని వర్గాల ప్రజలను రాజకీయ పార్టీలు బలిపశువులను చేస్తున్నారు. ఎన్నకల ప్రచారాలు శృతిమించటం, గతంలో ఎన్నడూలేని స్థాయిలో ఆరోపణలు, దూషణలు , డబ్బులు వెదజల్లడం వంటి చర్యల కారణంగా మన వ్యవస్థ దెబ్బ తింటూనే ఉంది.

# శ్రామిక శక్తిని క్యాష్ చేసుకుంటున్న పారిశ్రామికవేత్తలు

### ఏటేటా మేడేలు జరుపుకుంటున్నా మారని బతుకులు

**న్యూఢిల్లీ:**
ఏటేటా కార్మిక దినోత్సవాలు జరుపుకుంటూ,,మేడే ఉత్సవాలు నిర్వహిస్తున్నా కార్మిక రంగం మాత్రం పురోగతి సాధించడం లేదు. కార్మికుల శ్రమశక్తితో ఎదుగుతున్న వారు వారిని పట్టించుకోవడం లేదు. గతం కన్నా మిన్నగా శ్రమదోపిడీ ఇప్పుడు అన్ని రంగాల్లోనూ కానవస్తోంది.
యాంత్రికయుగం రాకముందు మనిషి గంటలకొద్దీ పనిచేసేవాడు. అదొక బానిస బతుకు. మనిషి తన విజ్ఞాన పరిశోధనల మూలంగా యంత్రాలను సృష్టించుకున్నాడు. యాంత్రిక యుగంలో క్యాపిటలిజం ఏవిధంగా పెరిగిందో అదే స్థాయిలో సామాజిక స్పృహ, చైతన్యం కూడా పెరిగాయి. అందు వల్లనే పనిగంటల పోరాటం వచ్చింది. కానీ భారతదేశంలో చికాగో కంటే ముందే, కలకత్తాలో కార్మికులు నిర్ణీత పనిగంటల కోసం హౌరా రైల్వేస్టేషన్‌లో 1862లో సమ్మెచేశారు. అప్పటివరకు ఆ రైల్వే కార్మికులు 10 గంటలు పనిచేసే వారు. అప్పుడే బెంగాల్ పత్రికల్లో పాలకవర్గానికి చెందిన అధికారులు ఎన్ని గంటలు పనిచేస్తారో మేము కూడా అన్ని గంటలే పనిచేస్తామని డిమాండ్ చేశారు. కాగా, అది విస్తృత స్థాయిలో ప్రజా పోరుగా మారలేదు. కాబట్టి ఆ సంఘటన ఉద్యమ స్వరూపాన్ని అందుకోలేదు. 1923లో మొదటిసారి భారతదేశంలో 'మే డే'ను పాటించడం జరిగింది. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటం మూలంగా అప్పటినుంచే కార్మికవర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది. అప్పటినుండి 'మే డే'ను పాటించడం జరుగుతుంది. కానీ అసంఘటిత కార్మికవర్గం అన్ని రంగాల్లో వచ్చింది. 1985 తర్వాత చోటుచేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మికవర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడంలేదు. ముఖ్యంగా, ఐ.టి.రంగంలో ఎంతోమంది ఆడపిల్లలు, యువకులు పనిచేస్తున్నారు. ఈనాడు మార్కెట్ శక్తులు ఎక్కడ శ్రమను దోచుకునే అవకాశం వుంటే అక్కడ కంపెనీలు పెడుతున్నారు. అమెరికాలో వున్న కంపెనీలు అక్కడ ప్రజాచైతన్యం ఉన్నది కాబట్టి కార్మిక చట్టాలు అమలుకానటువంటి ఇండియాలో కంపెనీలు పెడుతూ వాళ్ళచే 10,12 గంటలు పనిచేయిస్తున్నారు. మాదాపూర్‌లోని హైటెక్ సిటీలో విద్యావంతులైన యువత ఈనాడు శ్రమ దోపిడీకి బలవుతున్నది. రాత్రుళ్లు ఆడపిల్లలను భద్రత లేకుండా ఇళ్ళకు పంపించడం మూలంగా నేరాల సంఖ్య కూడా పెరుగుతున్నది.



పెట్టుబడిదారీ వ్యవస్థ వున్నంతవరకు శ్రమదోపిడీ, ఎక్కువ పనిచేయించుకోవడం సర్వసాధారణం. కార్మిక చట్టాలను ఐ.టి. రంగంలో కూడా అమలుకై పోరాటం ఈనాడు అత్యంత అవసరం. కార్మిక చట్టాలు అమలు చేయబోమని పాలకవర్గాలు బహుళజాతి కంపెనీలకు హామీలిస్తూ దేశంలోకి స్వాగతిస్తున్నాయి. అసంఘటితరంగంలో అయితే సరేసరి. ఇటీవల ప్రభుత్వం కాంట్రాక్టు, పార్ట్‌టైం ఉద్యోగుల పేరుతో ప్రవేశపెట్టిన ఔట్ సోర్సింగ్‌లోను కార్మిక చట్టాల నియమాలు అమలులో లేవు. నిరుద్యోగాన్ని, బలహీనతలను ఆసరా చేసుకొని వాళ్ళచే 10,12 గంటలు పనిచేయిస్తున్నారు. ఇది విద్యా, వైద్య రంగాల్లో ప్రయివేటీకరణ పెరిగిన కొద్దీ సర్వీసు భద్రత తక్కువవుతుంది కాబట్టి శ్రమదోపిడీ కూడా పెరుగుతుంది. వెనుకటికి స్కూళ్ళు 10 నుండి 14గంటల వరకు పనిచేసేవి. పిల్లవాణ్ణి ఆరు గంటల కంటే ఎక్కువ చదివించకూడదని విద్యావేత్తలు, పరిశోధకులు చెబుతున్నా, సెమీ రెసిడెన్షియల్, రెసిడెన్షియల్ పేర పాఠశాలలు సర్వసాధారణమైపోయాయి. ఆ టీచర్స్ నోరు మెదపకుండా 12 గంటలు పనిచేయాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రపంచీకరణ, సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారులు, బహుళజాతి కంపెనీలు, మొదలైన పీడక వర్గాలు శ్రామిక దోపిడీకి, కార్మిక చట్టాల ఉల్లంఘనకు సంఘటితమవుతున్న ఈ తరుణంలోనే ప్రపంచ కార్మిక వర్గం ఆ శక్తులను ప్రతిఘటించేందుకు ద్విగుణీకృత ఉత్సాహంతో పోరాడాలి. ప్రపంచ శాంతిని అసలు ఈ భూగోళాన్నే కాపాడుకోవాల్సిన అవసరం కూడా ఉంది. అందుకు కార్మిక శ్రేణులు ఏకం కావాల్సిన చారిత్రక సందర్భం కూడా ఇదే.

# కోవిడ్ వ్యాక్సిన్‌పై మరో దుమారం

### దుష్ప్రభావాలు ఉన్నాయని గుర్తింపు

**న్యూఢిల్లీ:**
కొవిడ్‌-19 వ్యాక్సిన్‌పై మరోసారి వివాదం ముసురుకుంది. ఇన్నాళ్లు దీనిపై రకరకాల వాదనలు వినిపిస్తున్నప్పటికి అధికారికంగా ఎవరూ సైడ్‌ఎఫెక్ట్స్‌ను ఎత్తి చూపలేదు. ఈ కొవిడ వ్యాక్సిన్‌తో దుష్ప్రభావాలు ఉన్నాయని తొలిసారిగా ఆస్ట్రాజెనెకా ఫార్మాస్యూటికల్ దిగ్గజం నోరు విప్పింది. యునైటెడ్ కింగ్‌డమ్ హైకోర్టు సమర్పించిన డాక్యుమెంట్స్‌లో కీలక అంశాలను వెల్లడిరచింది ఆస్ట్రాజెనెకా సంస్థ. చాలా అరుదైన సందర్భాల్లో వచ్చే టీటీఎస్‌కి కొవిడ్ –19 వ్యాక్సిన్ కారణం కావచ్చని పేర్కొంది. టీటీఎస్ అంటే థ్రొంబోసిస్ విత్ థ్రొంబోసైటోపెనియా సింద్రోమ్. ఈ వ్యాధి కారణంగా రక్తం గడ్డకట్టడం జరుగుతుందని అదే టైంలో రక్తంలోని ప్లేట్‌లెట్ కౌంట్‌ను కూడా తగ్గిస్తుందని తెలిపిందని టెలిగ్రాఫ్ పేర్కొంది. కోవిషీల్డ్‌తోపాటు వాక్స్‌జ్రెవ్రియా వ్యాక్సిన్‌ను ఆస్ట్రాజెనెకా, ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ కలిసి రూపొందించాయి. ఈ వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చిన తర్వాత అనేక ఆరోపణలు వచ్చాయి. దీని వల్ల రోగులు వేరే వ్యాధుల బారిన పడుతున్నారని చాలా మంది వైద్యులు మొత్తుకున్నారు. కానీ ఆస్ట్రాజెనెకా మాత్రం వాటిని ఖండిస్తూ వచ్చింది. కోర్టుల్లో కూడా చాలా కేసులు ఈ వ్యాక్సిన్‌పై వేశారు. ఇన్నాళ్లకు వాటన్నింటికీ పుల్‌స్టాప్ పెడుతూ తాము తయారు చేసిన వ్యాక్సిన్ వల్ల సైడ్‌ఎఫెక్ట్ ఉన్నట్టు కోర్టుకు తెలిపిందీ ఆస్ట్రాజెనెకా. ఈ వ్యాక్సిన్ వల్ల చాలా మంది తీవ్రమైన అస్వస్థతకు గురవుతున్నారని వేర్వేరు వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారని కేసులు రిజిస్టర్ అయ్యాయి. కొందరు కోర్టులను కూడా ఆశ్రయించారు. ఈ కంపెనీకి వ్యతిరేకంగా మొదటి కేసును జామీ స్కాట్ అనే వ్యక్తి దాఖలు చేశాడు. 44 ఏళ్ల స్కాట్ వ్యాక్సిన్ తీసుకున్న పది రోజులకే అస్వస్థతకు గురయ్యారు. అప్పుడే అతన్ని ఆసుపత్రిలో చేర్పిస్తే వ్యాక్సిన్ వల్ల వచ్చే ఇమ్యూన్ థ్రొంబోసైటోపెనియాగా వైద్యులు అనుమానించారు. స్కాట్ తాత్కాలికంగా కోలుకున్నా పూర్తిగా ఆరోగ్యవంతుడు కాలేకపోయాడు. ఆయన మెదడు దెబ్బతింది. ఆ వ్యక్తి బతకడం కష్టమని పదే పదే వైద్యులు కుటుంబాని చెపుతూ వచ్చారు. దీనంతటికీ వ్యాక్సినే కారణమని గ్రహించిన స్కాట్ ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. ఆయనతోపాటు సుమారు 51 కేసులు నమోదు అయ్యాయి. వీళ్లంతా వంద మిలియన్ డాలర్లు నష్టపరిహారం సంస్థ నుంచి కోరుతున్నారు.ఇన్నాళ్లూ ఈ ఆరోపణలు ఖండిస్తూ వచ్చింది ఆస్ట్రాజెనెకా. టీటీఎస్ కు కారణం వ్యాక్సిన్ అనే వాదనతో తాము ఏకీభవించబోమంటూ వాదిస్తూ వచ్చారు. ఇన్నాళ్లు తప్పు అన్నది ఇప్పుడు ఒప్పుకుందా సంస్థ. ఫిబ్రవరిలో కోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో సంస్థ ఇలా చెప్పుకొచ్చింది. 'ఏజెడ్ టీకా వల్ల చాలా అరుదైన సందర్భాల్లో టీటీఎస్‌కి కారమమవుతుందని గ్రహించాం. దీనికి కారణాలు మాత్రం తెలియడం లేదు. బాధితుల తరఫున వాదించిన లాయర్లు... వ్యాక్సిన్ లోపభూయిష్టంగా ఉందని వాదించారు. ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించడంలో కూడా సంస్థ ప్రయత్నించలేదని మార్కెట్‌లోకి వదిలారంటూ వాదించారు. దీన్ని ఆస్ట్రాజెనెకా సంస్థ లాయర్లు ఖండిరచారు. ఈ కరోనా వ్యాక్సిన్‌పై తొలి కేసు వేసిన జామీస్కాట్ భార్య ది టెలిగ్రాఫ్ పత్రికతో మాట్లాడుతూ జామీ పరిస్థితికి ఆస్ట్రాజెనెకా , ఆ సంస్థ తయారు చేసిన వ్యాక్సిన్ మాత్రమే కారమణని వాపోయారు. ఈ లోపాన్ని ప్రపంచమంతా గుర్తించిందని తెలిపారు. ఇప్పుడు వాళ్లు అంగీకరించడానికి మూడేళ్ల సమయం పట్టిందని నిజంగా ఇదో పెద్ద పురోగతిగా అభిప్రాయపడ్డారు.



## పోలింగ్ విధులపై నేటినుంచి శిక్షణ

**భూపాలపల్లి:**
లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ విధులపై మే 1, 2 ,3 తేదీల్లో ట్రైనింగ్ క్లాసులు నిర్వహించనునట్లు జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. రెండో విడత ర్యాండమైజేషన్ పక్రియ నిర్వహణ తదుపరి పీవో, ఏపీవోలకు విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. మే 1, 2న 397 మంది పీఓలు, 425 మంది ఏపీఓలకు, 3న 789 మంది ఓపీవోలకు శిక్షణ ఉంటుందన్నారు. ఉదయం 9 గంటలకు భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మాంటిసోరి ఉన్నత పాఠశాలలో రిపోర్టు చేయాలన్నారు. శిక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలని స్టాఫ్ మేనేజ్?మెంట్ ఆఫీసర్లను ఆయన ఆదేశించారు. అంతకుముందు కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ భవేశ్ మిశ్రా 18 దరఖాస్తులను స్వీకరించారు.

# లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి ప్రియాంక దూరం

### ఎన్నికల ప్రచారంలో పాల్గొనేలా వ్యూహం

**న్యూఢిల్లీ:**
లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఒక్క సీటు నుంచి పోటీ చేయకుండా దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తే పార్టీకి మంచి ఫలితాలు వస్తాయని ఆమె భావిస్తున్నట్లుగా సమాచారం. అంతేకాకుండా తాను పోటీ చేస్తే వారసత్వంపై విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రియాంక అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో పోటీకి దూరంగా ఉంటూ పార్టీ తరుపున ప్రచారం చేయాలని ప్రియాంక ఫిక్స్ అయినట్లుగా తెలుస్తోంది. మే 3వ తేదీ నుంచి ఆమె యూపీలో ప్రచారం ప్రారంభించనున్నట్లు సమాచారం. ఉత్తర్‌ప్రదేశ్‌లోని అమేథీ, రాయ్‌బరేలీ లోక్ల సభ స్థానాల్లో ఎవరు పోటీ చేస్తారనేదానిపై మరో 24 గంటల్లో క్లారిటీ రానుంది. అమేథీ నుంచి పోటీ చేసేందుకు ప్రియాంక భర్త రాబర్ట్ వాద్రా ఆసక్తి చూపుతున్నట్లుగా తెలుస్తోంది. ఈ రెండు స్థానాలకు ఐదో విడతలో భాగంగా మే 20వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. ఇక అమేథీ నుంచి బీజేపీ తమ అభ్యర్థిగా స్మృతి ఇరానీని ప్రకటించగా ఆమె నిన్న నామినేషన్ వేశారు. ఇక రాహుల్ గాంధీ గతంలో కేరళలోని వాయనాడ్ నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి భారీ మెజార్టీతో గెలిచారు. దీంతో మళ్లీ అక్కడినుంచే పోటీకి దిగారు.

# కర్నాటకలో జెడిఎస్ సంచలన నిర్ణయం

**లైగింక ఆరోపణలపై రేవణ్ణ సస్పెన్షన్**

**సిట్ విచారణను స్వాగతించిన కుమారస్వామి**

**నిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్**

**బెంగళూరు:**
హసన్ సిటింగ్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ పై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలు కన్నడ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. అదే సమయంలో జేడీఎస్ కీలక నిర్ణయం తీసుకుంది. మంగళవారం ప్రజ్వల్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఈ మేరకు పార్టీ కోర్ కమిటీ నిర్ణయం తీసుకుంది.ఇదిలా ఉంటే..ఈ పరిణామానికి ముందు ప్రజ్వల్ బాబాయ్, మాజీ ముఖ్యమంత్రి హెచ్.డి. కుమారస్వామి మీడియాతో మాట్లాడారు. ఈ వివాదం వెనక కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ హస్తం ఉందని ఆరోపించారు. వెంటనే ఆయన్ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. 'ఆ వీడియోల్లో ప్రజ్వల్ ముఖం కనిపిస్తోందా.. అవి అతడివేనన్న ఆధారం ఏంటి.. అయినా సరే నైతికత ఆధారంగా చర్యలు ఉంటాయి' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంపై సిట్ దర్యాప్తు చేస్తోందన్న మాజీ సీఎం.. వీడియో క్లిప్పులు ఉన్న పెన్‌డ్రైవ్‌లు ఎక్కడి నుంచి వచ్చాయి ఎవరు పంపిణీ చేశారనే విషయాలపైనా దర్యాప్తు సాగాలన్నారు. 'అసలు ఈ వీడియోల వెనక ఉన్నది ఎవరు? వారు స్త్రీల పరిరక్షకులా అలాగే తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు' అని అన్నారు. ప్రజ్వల్‌పై అభియోగాలు వాస్తవమని తేలితే చట్టప్రకారం శిక్ష తప్పదని గతంలో వెల్లడిరచారు. కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను ప్రస్తావించిన ఆయన.. భాజపాకు, ప్రధాని మోదీకి ఈ కేసుతో సంబంధం ఏంటని ప్రశ్నించారు. ఇక దేవేగౌడకు, తనకూ ఈ కేసుతో ఎటువంటి సంబంధం లేదన్నారు. అయితే మహిళలతో అసభ్యకర వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో ఈ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా ప్రజ్వల్‌కు పార్టీ షోకాజ్ నోటీసు కూడా జారీ చేసింది. 'ప్రజ్వల్ రేవణ్ణపై సిట్ దర్యాప్తును స్వాగతిస్తున్నాం. సిట్ విచారణ పూర్తయ్యే వరకు పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని మా పార్టీ జాతీయ అధ్యక్షుడికి సిఫార్సు చేస్తూ నిర్ణయం తీసుకున్నాం' అని జేడీ(ఎస్) కోర్ కమిటీ అధ్యక్షుడు జీటీ దేవెగౌడ తెలిపారు. మరోవైపు తన కొడుకు ప్రజ్వల్ రేవణ్ణతో పాటు తనపై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణల వెనుక రాజకీయ దురుద్దేశాలు ఉన్నాయని జేడీఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హెచ్ డీ రేవణ్ణ అన్నారు. తమపై వచ్చిన ఆరోపణలపై విచారణకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అభియోగాలు రుజువైతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవచ్చని చెప్పారు. రేవణ్ణతో పాటు ఆయన తనయుడు ప్రజ్వల్ రేవణ్ణ వందలాది మంది మహిళలను లైంగికంగా వేధించినట్టు అనేక వీడియోలు బయటికొచ్చాయి. దీనిపై రేవణ్ణ విలేకర్లతో మాట్లాడారు. 'చట్టపరంగా దీనిని ఎదుర్కొంటాం. ఆ వీడియోలన్ని నాలుగైదేండ్ల క్రితం నాటివి. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా వాటిని బయట పెట్టారు. చట్ట ప్రకారం వారిని చర్యలు తీసుకోనివ్వండి'అని పేర్కొన్నారు..

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ:**
దేశంలో బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గుముఖం పడుతున్నాయి. ఏప్రిల్ నెలలో పరుగులు పెట్టిన పసిడి ధర.. నెల చివరిలో కాస్త స్వల్పంగా తగ్గుతూ వస్తోంది. ఏప్రిల్ 30వ తేదీన పది గ్రాముల బంగారం ధరపై స్వల్పంగా తగ్గింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,540 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.72,590 ఉంది. ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.67,390 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.73,520 ఉంది. ఇక దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,540ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,590 ఉంది. దేశ రాజధాని ఢల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.66,690 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,740 ఉంది. ఇక హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,540 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,590 ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 66,540 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,590 ఉంది. ఇక దేశంలో కిలో వెండి ధర రూ.83,900 ఉంది.ఇండియన్ బులియన్ జువెలర్స్ అసోసియేషన్ విడుదల చేసిన ధరలు వివిధ స్వచ్ఛతలతో కూడిన బంగారం ప్రామాణిక ధర గురించి సమాచారాన్ని అందజేస్తాయి. ఈ ధరలన్నీ పన్ను, మేకింగ్ ఛార్జీలకు ముందు ఉంటాయి. కానీ వాటి ధరలలో జీఎస్టీ ఉండదు. ఆభరణాలను కొనుగోలు చేసేటప్పుడు, పన్నులు కూడా ఉన్నందున బంగారం లేదా వెండి ధరలు ఎక్కువగా ఉంటాయని గుర్తించుకోవాలి. మీరు బంగారాన్ని కొనుగోలు చేయాలనుకుంటే బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హాల్‌మార్క్‌తో



ఎల్లప్పుడూ ధృవీకరించబడిన బంగారాన్ని కొనుగోలు చేయాలి. కొత్త నిబంధన ప్రకారం, ఆధార్ కార్డుపై 12 అంకెల కోడ్ ఉన్నట్లే, బంగారంపై కూడా 6 అంకెల హాల్‌మార్క్ కోడ్ ఉంటుంది. దీన్ని హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్ అంటారు.

# దప్పు దరువులతో ధూంధాంగా బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

## రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 - గాజులరామారం డివిజన్ బతుకమ్మ బండ, నరసింహ బస్తి, రావి నారాయణరెడ్డి నగర్, కట్ట మైసమ్మ బస్తి, దేవేందర్ నగర్ లలో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి మద్దతుగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద దప్పు దరువుల మధ్య ధూమ్ ధామ్ గా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒకపక్క హైదరాబాద్ శివారులోని బస్తీలల్లో, కాలనీలలో కోట్లాది రూపాయల నిధులతో మౌలిక వసతులు కల్పిస్తూ మరోపక్క సంక్షేమ పథకాలతో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన మొదటి నెలనే దాదాపు 46 లక్షల పంది లబ్ధిదారులకు ఆసరా పెన్షన్లను ఎగ్గొట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. ప్రతి పేదవాడి ఖాతాలో 15 లక్షలు వేస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం నేటికీ ఏ ఒక్కరికి 15 రూపాయలు వేసిన పాపానా పోలేదన్నారు. ఇటువంటి నాయకుల వల్ల తెలంగాణ ప్రజలకు ఇటువంటి ఉపయోగం లేదని కేంద్రంతో కొట్లాడి మన నిధులను మనము తెచ్చుకుంటేనే సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయన్నారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేసే రాగిడి లక్ష్మారెడ్డిని మే 13న జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయరామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, ఫాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ ఉపాధ్యక్షులు ఇబ్రహీం ఖాన్, నాయకులు శివ ముదిరాజ్, అజయ్ ప్రసాద్, చెట్ల వెంకటేష్, లక్ష్మణ్, తారా సింగ్, హుస్సేన్, షాకీర్, సంధ్యారెడ్డి, సమ్మయ్య యాదవ్, తెలంగాణ సాయి, ఇమ్రాన్ బేగ్, చిన్న చౌదరి, నారాయణ, విటల్, నరసింహ, బాబీ చౌదరి, జునైద్, చందు ముదిరాజ్, మామి, నవీన్, దుర్గా, ఊర్మిళ, షమీమ్, షాదీదా బేగం, ప్రసాద్, శేఖర్, రాజా భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను గెలిపించుకుందాం

- కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి సర్కిల్ సీనియర్ నాయకులు పిట్ల నాగరాజు
- నేరేడ్ మెట్, వినాయక్‌నగర్‌లో ఇంటి ఇంటికి విస్తృత ప్రచారం



**మల్కాజిగిరి, ఏప్రిల్ 30(నినాదం న్యూస్):** వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించుకుందామని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి సీనియర్ నాయకులు పిట్ల నాగరాజు అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు పిట్ల నాగరాజు ఆధ్వర్యంలో నేరేడ్ మెట్, వినాయక్ నగర్ ఇంటి ఇంటికి తిరుగుతూ, కరపత్రాలను పంపిణి చేస్తూ, విస్తృత ప్రచారంను నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని, ప్రతి ఒక్కరు చెయ్యి గుర్తుపై ఓటు వేసి, మల్కాజిగిరి అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

## అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 నినాదం న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని వికారాబాద్ నియోజకవర్గం మోమిన్ పేట్ మండలం కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన రోడ్‌షో కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి పాల్గొన్నారు అనంతరం ఏజీఆర్ గార్డెన్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సమావేశంలో పాల్గొన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిలా ఇంటింట ప్రచారం చేస్తూ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. బిజెపి పార్టీకి ఓటు వేస్తే రాజ్యాం గాన్ని, రిజర్వేషన్ రద్దు చేస్తారని అన్నారు. బ్యాంకు ఖాతాలో 15 లక్షల రూపాయలు వేస్తానని చెప్పి దేశంలోని ప్రజలను మోసం చేసారు రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్




పార్టీకి పెద్ద ఎత్తున ఓట్లు వేసి నన్ను ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సునీత మహేందర్ రెడ్డి గెలుపునకు సమిష్టి కృషి చేయాలి : కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం పార్టీ శ్రేణులంతా సమిష్టి కృషి చేయాలని కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు. మే 2న 6న 9వ తేదీలలో జరగనున్న మల్కాజ్గిరి కాంగ్రెస్‌పార్టీ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం, రోడ్ షోలను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో సుభాష్ నగర్ 130 డివిజన్ సూరారం సాయిబాబానగర్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ ఇచ్చే విధంగా ప్రతిఒక్క కార్యకర్త పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్ శోభరాణి, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం.. ధర్మం కోసం మోడీకి మద్దతు ఇవ్వండి

## బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్



**అల్వాల్, ఏప్రిల్ 30 ( నినాదం న్యూస్):** దేశం కోసం ధర్మం కోసం దేశ ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతు తెలిపి మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాజీ మంత్రి ఈటెల రాజేందర కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్లోని యాప్రాల్ ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన 6గ్యారంటీలను అమలు చేయక రైతులను యువకులను ప్రజలను నానా ఇబ్బంది గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో భాను ప్రకాష్, మాణిక్క రెడ్డి, ప్రసన్న, సత్యనారాయణ, ప్రేమ్, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యమూర్తి

**మల్కాజిగిరి, ఏప్రిల్ 30(నినాదం న్యూస్):** రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ సీనియర్ నాయకులు సత్యమూర్తి అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మంగళవారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని సత్తి రెడ్డి నగర్ లో ఇంటి ఇంటికి తిరుగుతూ, కరపత్రాలను పంపిణి చేస్తూ, ప్రచారంను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న



సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రతి ఒక్కరిని చెయ్యి గుర్తు పై ఓటు వేసి, మరొక్కసారి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఈస్ట్ ఆనందబాగ్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు బాబు, సత్యనారాయణ, బ్రహ్మయ్య, రాము, పసిద్దిన్, రవి, మధు, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

# పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు మన అందరి బాధ్యత





## కొలను గోపాల్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్) :** మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించుకోవడం మనందరి బాధ్యత అని పార్టీ సీనియర్ నాయకులు కొలను గోపాల్ రెడ్డి తెలిపారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు,మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ వారికి మద్దతుగా మంగళవారం ఉదయం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని పలు ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా శ్రీరామ్ కుంట,కోలన్ నారాయణ రెడ్డి కాలనీ పార్క్ లో ప్రచారం నిర్వహించి, పరిసర ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ఓటర్లను అభ్యర్థించా. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ,ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్,కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరా,సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్,వెంగయ్య చౌదరీ,ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి , ఆవుల జగదీష్ యాదవ్,కుమార్ యాదవ్,నాగరాజ్ యాదవ్,తలారి సాయి ముదిరాజ్,శ్రీనివాసరావు, అశోక్,మధుసూదన్ రెడ్డి,సీనియర్ నాయకులు,యువ నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, అభిమానులు,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దులూరులో బిజెపి ఎన్నికల ప్రచారం



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్30 (నినాదం న్యూస్):** భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ వికారాబాద్ అసెంబ్లీ వికారాబాద్ మండల్ సిద్దులూరులో ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. కంటెస్టెడ్ ఎమ్మెల్యే పెద్దింటి నవీన్‌కుమార్ మాట్లాడుతూ బిజెపి పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కమలం పువ్వు గుర్తుకు ఓట్లు వేసి భారీమె జారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గోపాల్ బూత్ అధ్యక్షులు నరేష్, గోపాల్, శివ, రాకేష్, రాజు, రవికుమార్, నరసింహారెడ్డి, బూత్ అధ్యక్షుడు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుందాం

## మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 నినాదం న్యూస్:** మంగళవారం వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతు కు ఆనంద్ వికారా బాద్ మున్సిపాలిటీ పరిధిలోని మద్గుల్ చిట్టెంపల్లిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి రాబోవు పార్లమెంటరీ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ లు గోపాల్, సంతోష నర్సింలు, పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, కృష్ణ రెడ్డి, సీనియర్ నాయకులు మేక చంద్ర శేఖర్ రెడ్డి, పిఎసి ఎస్ వైస్ చైర్మన్ పాండు, నాయకులు నర్సింలు, మల్లేశం, కిషోర్, ముర్తుజా అలీ, సోషల్ మీడియా అధ్యక్షులు మల్లేష్, యూత్ అధ్యక్షులు గిరీష్ కొఠారి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విధుల్లో పాల్గొనే ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలట్ వినియోగించుకోవాలి

## జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** మంగళవారం కల్లెక్ట్రేట్ సమావేశం హాలు నందు ఓటరు స్పెసిలిటేషణ్ సెంటర్ ఏర్పాటు, జిల్లాలో ఎన్నికల విదులలో పాల్గొనే ఉద్యోగులం దరూ పోస్టల బ్యాలట్ ద్వారా తమ ఓటును వినియోగించుకోవాలని, పోస్టల బ్యాలట్ పై పూర్తి అవగాహనా కలిగి ఉండాలన్నారు. అందుకోసం ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సౌకర్యం కల్పించడం జరిగిందని, మీకు ఓటు హక్కు ఉన్న నియోజకవర్గం సంబంధిం చిన అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా మీరు ఓటు వేసే సౌకర్యం కల్పించడం జరిగిందని,అసెంబ్లీ సెగ్మెంట్ వారిగా ఎన్నికల విదులలో ఉన్న వారికీ పోస్టల బ్యాలట్ ఇస్తారు ఎంప్లాయ్ ఐడి చూసుకొని,పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు ఫారం-12 D ద్వారా వివరాలు ఇవ్వాలని,ఎన్నికల విదుల సర్టిఫికేట్ ఇవ్వాలని, ఫారం 12 ప్రకారం పోస్టల్ బ్యాలట్ ప్రిపరేషన్ జరుగుతుందన్నారు. పోస్టల బ్యాలట్ ద్వారా ఓటు వేసిన తర్వాత 13-బి కవర్‌లో పెట్టి సీల్ చేయాలనీ, కవర్ సీలు చేసే విషయంలో అజాగ్రతగా ఉండవద్దని, పోస్టల బ్యాలట్ ను వదలిపెట్టి బయటకు వెళ్ళవద్దని, రికార్డ్ లో ఒక్కఓటు కూడా తేడా రాకుడదని, రిజిస్టర్లు ప్రాపర్‌గా నిర్వహిం చాలని తప్పులు లేని ఓటరు స్పెషాలిటీ సెంటర్‌లు ఉండాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ట్రిని కలెక్టర్ ఉమా హారతి, కార్మిక శాఖఅసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస రావు, మాస్టర్ ట్రైనర్ వీరకాంతం సంబంధిత అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు..

# బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే కుత్బుల్లాపూర్ సంపూర్ణ అభివృద్ధి

## ఎమ్మెల్యే కేపీ.వివేకానంద




**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్) :** జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూమ్ నగర్ లో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో కోట్లాది రూపాయల నిధులతో మౌలిక వసతులు కల్పిస్తూ సంపూర్ణ అభివృద్ధి చేశామన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని మరిచి రాజకీయాలకే ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధిని మరిచాం న్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధిని కొనసాగించాలంటే ఎంపీ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి ని మే 13న జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీ అందించాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, డివిజన్ మాజీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, సీనియర్ నాయకులు హజ్రత్ అలీ, బండ మహేందర్, శశిధర్ ముదిరాజ్, పాపులు గౌడ్, దినేష్, ఇందిరాగౌడ్, రేణుక యాదవ్, మల్లారెడ్డి, జై హింద్, వెంకట్ రెడ్డి, లక్ష్మణ్, శాంతి, శోభ, మంజుల, మెట్ల శ్రీను, ఆజం, మహమూద్, యాదగిరి, మనోజ్, నర్సింగ్, పప్పి రెడ్డి, దాసు, విటల్, నాగరాజు, నరసింహారెడ్డి, బ్రహ్మానంద చారి, రాజమణి, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వల్ల ఆటో కార్మికుల బతుకులు దిగజారాయి : ఆటో కార్మికులు

## ఆటోవాలాగా నామ





**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 30.(నినాదం న్యూస్):** ఖమ్మం బస్టాండ్ లో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామనాగేశ్వరరావు ఆటోవాలాగా మారారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఉదయం ఖమ్మం పాత బస్టాండ్‌కు పోయి ప్రయాణీకులను, ఆటోవాలాలను కలిసి, ఓట్లు అభ్యర్థించారు. పిలిస్తే పలుకు తాను మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, అండగా ఉండి అదుకుంటాను. మీ వాడిని మీలో ఒకడిని. ఆశీర్వదించండటూ నామ వారితో మమేకమయ్యారు. మీఅందరి ఆశీర్వాదంతో రెండు సార్లు మంచి మెజార్టీతో గెలిచి పార్లమెంట్‌కు వెళ్లి కేంద్రంతో కొట్లాడి ఎంతో అభివృద్ధి చేశాను. మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. అక్కడే చిన్న చిన్న వ్యాపారాలు చేసు కుంటున్న రోజు వారీ కార్మికులను కూడా కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సంద ర్భంగా నామ స్వయంగా ఆటో నడిపి వారితో ఏకమయ్యరు. ఆటోడ్రైవర్లు ఆత్మీయంగా పలకరించి, నామకు మద్దతు తెలిపారు. అనంతరం నామ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చాతగాని తనం వల్ల నేడు ఆటో డ్రైవర్లు పనులు లేక పూట గడవక నానా అవస్థపడుతున్నారని ఆటో డ్రైవర్లు నామకు తెలిపారు. ఈ సంద ర్భంగా డ్రైవర్లు తమ సమస్యలను నామకి వివరించి, ఆవేదన వ్యక్తంచేశారు. కుటుంబాలు గడవక కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడడం తనను ఎంతగానో కలచివేసిందని నామ పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో ఎలా ఉండేది. ఇప్పుడెలా ఉందన్నారు. తనను మంచి మెజార్టీతో గెలిపించి, కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేరంగుల బ్రహ్మం, గోద్దేటి మాధవరావు, వాకదాని కోటేశ్వరరావు, చిత్తారు సింహాద్రి యాదవ్, మోరంపూడి ప్రసాద్, నామ రామారావు, నామ భవ్య తేజ, సాయిరాం, నల్లమోతు కోటేశ్వరరావు, ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు సందీప్, సుబ్బారావు, వెంకటేష్, పుల్లారావు తదితరులతో పాటు తాళ్లూరి హరీష్, చీకటి రాంబాబు, సరిపూడి గోపీ సందేశ్, కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో లక్ష్య టాలెంట్ స్కూల్ విజయభేరి



**పెనుబల్లి ఏప్రియల్ 30 (నినాదం న్యూస్):** వియం బంజర్ లక్ష్య టాలెంట్ స్కూల్ విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఛేదించి విజయ భేరి మ్రోగించారు. తెలంగాణ ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన 10 వ తరగతి పరీక్షా ఫలితాలలో తమ విద్యార్థులు 41మందికి గాను 100% ఉత్తీర్ణత సాధించినారు. జిపిఏ 10 కి 10/10 ఇద్దరు సాధించారు. టాలెంట్ స్కూల్ విద్యార్థి కుప్పెనగుంట్ల గ్రామానికి చెందిన ఈలప్రోలు ప్రేమ్ చంద్ 10/10,లింగగూడెం గ్రామానికి చెందిన కె హేమంత్ సాయి 10/10 జిపిఏ సాధించినారు. అలాగే 9.8 జిపిఏ ముగ్గురు విద్యార్థులు సాధించారు. వారిలో పి మధు గీతిక,టి కీర్తి,రావుల లిఖిత, ద్వితీయ ర్యాంకులు సాధించినారని,అలాగే 9.7 జిపిఏ ఐదుగురు విద్యార్థులు, 9.0జిపిఏకు పైగా సాధించి నవారు 22మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారని లక్ష్య టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ పాలగాని ఈశ్వర్ తెలిపారు. స్థానిక వియం బంజరరింగ్ సెంటర్లో బాణ సంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంలో ఉపాధ్యాయుల కృషితో పాటు విద్యార్థులు ఉమ్మ డిగా శ్రమించిన ఫలితంగానే 100% ఉత్తీర్ణులయ్యారని, అలాగే తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతోనే లక్ష్యాన్ని సాధించగలిగామన్నారు. లక్ష్యాన్ని సాధించడంలో సఫలీకృతమైన విద్యార్థులను సహకరించిన తల్లిదండ్రులను, విద్యార్థుల అభ్యున్న తికి కృషి చేసిన ఉపాధ్యాయులకు ప్రిన్సిపల్ పాలగాని ఈశ్వర్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపముఖ్యమంత్రిని కలిసిన రఘురాంరెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కాంగ్రెస్ లోక్‌సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి సోమవారం కలిశారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తో కలిసి ఖమ్మంలోని భట్టి క్యాంప్ కార్యాలయానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పారు. భట్టిరఘురాం రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి ప్రచార సరళిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# అందరికీ అండగా నిలుస్తాం..: మంత్రి పొంగులేటి



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** ఖమ్మం:లి కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, ప్రజలందరికీ రఘురాం రెడ్డి అండగా నిలుస్తారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం కవిరాజ్ నగర్ లో మహావిష్ణు బిల్డర్స్, కాంపాటి పిచ్చయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి తో కలిసి మంత్రి పొంగులేటి మాట్లాడారు. ఖమ్మం సీటును, రాష్ట్రంలోని అన్ని సీట్లను గెలిపించుకొని సోనియమ్మకు కానుకగా ఇద్దాం అన్నారు. ఇందుకోసం నాయకులు విశేష ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తిలో నాణ్యతను పెంచండి

### భద్రతా లోపాలను అరికట్టండి సింగరేణి డైరెక్టర్





**మణుగూరు ఏప్రిల్ 30( నినాదం న్యూస్) :** బొగ్గు ఉత్పత్తిలో లోపాలను అరికట్టి నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసేందుకు అధికారులు కార్మికులంతా సమిష్టి కృషి చేయాలని సింగరేణి సంస్థ డైరెక్టర్ సత్యనారాయణ స్పష్టం చేశారు. మంగళవారం మణుగూరు సింగరేణి కాలరీస్ జీఎం ఆఫీస్‌లో జరిగిన అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బొగ్గు ఉత్పత్తిలో లక్ష్యాలను అధిగమిస్తూ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసే దిశగా అధికారులంతా సమిష్టి కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. బొగ్గు ఉత్పత్తిలో లోపాలను సవరించి భద్రతా చర్యలను కట్టుదిట్టం చేస్తూ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసి సంస్థ పేరును నిలబెట్టాలన్నారు. ముందుగా ఓసి ఫోర్ గనిలో జరుగుతున్న ఉత్పత్తి నాణ్యతను పరిశీలించి అధికారులకు సూచనలు సలహాలు ఇచ్చారు. లక్ష్యాలను అధిగమిస్తూ ఉత్పత్తిలో జరుగుతున్న లోపాలను సరిదిద్దాలని కార్మికులు సంస్థ అధికారుల మధ్య అవినాభావ సంబంధం ఉండాలన్నారు. నిబంధనలకు లోబడే అధికారులు కార్మికులందరూ సంస్థ అభివృద్ధికి తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉందని సంస్థలో నిబంధనలు ఉల్లగించే అధికారులైనా కార్మికులపైన అయినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అని తెలిపారు. ఉత్పత్తి అనేది భవితరాల భవిష్యత్తుఅని అధికారులు కార్మికులు అందరూ గుర్తించాలన్నారు. ఓపెన్ కాస్ట్ గనులలో భద్రతా చర్యలను కట్టదిద్దం చేయాలని అగ్ని ప్రమాదాల నుంచి గనులను కార్మికులను కాపాడాల్సిన అవసరం అధికారులేదేనన్నారు. ఎవరైనా సంస్థలో పనిచేసే అధికారులుకానీ సూపర్వైజర్స్‌గాని కార్మికులుగాని నిర్లక్ష్యం వహిస్తే ఒక నిండు ప్రాణాల్ని కోల్పోవాల్సి వస్తుందన్నారు. దీని ద్వారా సంస్థకు కుటుం బానికి చెడ్డ పేరు వస్తుందని ఆయన తెలిపారు. సింగరేణిలో మొదటి నుంచి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను ప్రోత్సహిస్తుందన్నారు. సమావేశంలో మణుగూరు జీఎం దుర్గం రామచందర్ ఏరియా ఇంజనీరు మట్టా నర్సిరెడ్డి ఓసిటు ప్రాజెక్ట్ ఇంజనీర్ వీరభద్రుడు డీజీఎం మదన్ నాయక్ ఎస్ ఓ టు డైరెక్టర్ కెవి రావు ఏరియా ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ లక్ష్మీపతి గౌడ్ శ్రీనివాసచారి డిజిఎం పర్సనల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు..

### మేడే స్ఫూర్తితో కార్మికుల రక్షణ కోసం పోరాడుదాం...

# రైతు-కార్మిక వ్యతిరేకి బిజెపిని ఓడిద్దాం

### సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి జె.చంద్ర శేఖర్



**కాప్రా, ఏప్రిల్ 30(నినాదం న్యూస్):** మేడే స్ఫూర్తితో కార్మికుల రక్షణ కోసం పోరాడి, రైతు కార్మిక వ్యతిరేకి బిజెపిని ఓడిద్దామని సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి జె.చంద్ర శేఖర్ పిలుపునిచ్చారు. బిజెపి వికసిత భారత్, రామరాజ్య స్థాపన వంటి నినాదాలతో ప్రజలను మభ్యపెట్టి మళ్ళీ అధికారంలోకి రావడానికి జిమ్మిక్కులు చేస్తుందన్నారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి సమస్యలు ప్రజలను వేధిస్తున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో కార్మిక వర్గం బాధ్యతగా ఆలోచించి కార్మిక వ్యతిరేక బిజెపిని ఓడించాలని సిఐటియూ సంఘం పిలుపునిస్తుందన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇస్తే తప్ప కార్మికుడు కనీసం బతలేని పరిస్థితి ఉంది.. బిజెపి ప్రభుత్వం మినిమం వేజ్ రోజుకి రూ.178 గా నిర్ణయించింది అన్నారు. ధరలు తగ్గిస్తాం అని అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం నడ్డి విరిచే విధంగా ధరలు పెంచింది అన్నారు. గ్యాస్ ధర 2010లో రూ.410 ఉంటే, 2024లో రూ.895 ఉంది అన్నారు. పెసర పప్పు రూ.97 నుంచి రూ.180కి పెరిగింది అన్నారు. మినప పప్పు రూ.79 నుంచి రూ.179 కి పెరిగింది అన్నారు. కందిపప్పు రూ.75 నుంచి రూ.180 కి పెరిగింది అన్నారు. కానీ కార్మికుల జీతాలు మాత్రం పెరగా లేదు అన్నారు. 10 ఏండ్ల నుంచి కనీస వేతనాల జీఓ లను సవరించ లేదు అన్నారు. 2014లో ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి, ప్రభుత్వ రంగ సంస్థలు, పర్మినెంట్ ఉద్యోగాలను పోగొట్టింది అన్నారు. కాంట్రాక్టు కార్మికులతో పని చేపిస్తున్నారు అన్నారు. దేశం నిరుద్యోగ సమస్యతో తాండవిస్తుంది అన్నారు. విభజన చట్టంలో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధితో ఏర్పాటు కావాల్సిన ఐటిఐఆర్ ప్రాజెక్ట్ ను ఈ పది ఏండ్లలో ఏర్పాటు చేయలేదు అన్నారు. రాష్ట్రానికి రావాల్సిన ఫండ్ ఇవ్వకుండా అన్యాయం చేసింది అన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తాం అన్న వాగ్దానాన్నీ తుంగలో తొక్కిన బిజెపికి ఎందుకు ఓటు వేయాలి అన్నారు ?? కార్మిక చట్టాలను యాజమాన్యాలకు అనుకూలంగా మార్చి 4 లేబర్ కోడ్స్ తెచ్చిన ఎందుకు ఓటు వేయాలి అని ప్రశ్నించారు. మున్సిపల్, గ్రామ పంచాయతీ కి రావాల్సిన కేంద్ర ప్రభుత్వ గ్రాండ్లు ఇవ్వకుండా రాష్ట్రానికి తూట్లు పెడుతున్నారని, ఆశ, అంగన్వాడి మధ్యాహ్న భోజనం, దాదాపు 70 నుండి స్కీములకు బడ్జెట్ తగ్గిస్తూ పేద ప్రజలకి, స్కీం వర్కర్లకు , ప్రజలకి అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. ధరల పెరుగుదలకు కారణమైన బిజెపిని ఓడిద్దామని పిలుపునిచ్చారు.

# వన్యప్రాణి వేటగానిపై కేసు నమోదు



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 30(నినాదం న్యూస్):** మధిర పరిధిలోని నరసింహపురం సెక్షన్లో కాచవరం గ్రామానికి చెందిన వ్యక్తి వన్యప్రాణులను వేటాడుతున్నారని సమాచారంతో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఒక వ్యక్తి ఇంటిపై నిర్వహించి లిరెండు కేజీల కనుజు మాంసాన్నిలి స్వాధీనం చేసుకున్నట్లు డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ ఖమ్మం సిద్ధార్థ విక్రమ్ సింగ్ IFS స్థానిక ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ నందు ఇచ్చిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. నేరగాడు వలలను ఉపయోగించి రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో అడవి జంతువుల అక్రమ వేటాడినట్లు తెలియజేశారు. భీమవరం రిజర్వ్ ఫారెస్ట్, కాచారం (V) , నిందితుడి మార్తా శ్రీను, (50), కుల.బిసి, ముధిరాజ్, ఆర్/ఓ. కచర (వి), ఏర్రుపాలెం (ఎం), ఖమ్మం జిల్లా ఇంటి వద్దఅటవీ బృందంS.విజయ లక్ష్మి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, మధిర ఎల్‌డబ్ల్యూ2: ఎస్.కొండారెడ్డి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్, నరసింహపురం ఎల్‌డబ్ల్యూ3: పి.శ్రీనివాసరావు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, కాచారం,రేంజ్ సిబ్బంది., మధిర రేంజ్ ఫారెస్ట్ ప్రొటెక్షన్ వాచర్స్. సీనియర్ అధికారుల నుంచి విశ్వసనీయ సమాచారం అందుకున్న ఫారెస్ట్ రేంజ్ అధికారి మధిర నేతృత్వంలోని బృందం ఖమ్మం జిల్లా ఏర్రుపాలెం (ఎం) నరసింహపురం సెక్షన్ నరసింహాపురం మండలం కాచారం గ్రామంలోని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో అక్రమంగా వన్యప్రాణులను వేటాడేందుకు వచ్చిన వేటగాళ్లను పట్టుకునేందుకు వెళ్లింది. 28న 23 గంటల సమయంలో విశ్వసనీయ సమాచారం మేరకు ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎస్.విజయలక్ష్మి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీ ఎస్.కొండారెడ్డి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కాచారం ఇతర సిబ్బందితో కలిసి నరసింహపురం కాచారం గ్రామంలోని కాచారం బీట్‌లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఏర్రుపాలెం (ఎం) ప్రాంతంలో సుమారు 2 కిలోల కనుజు (సాంబార్) మాంసం కనుగొనబడింది. దొరికిన వలలు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చర్యల నిమిత్తం నిందితుడిని గౌరవ మేజిస్ట్రేట్ ముందు పర్చనున్నట్లు డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ విక్రమ్ సింగ్ IFS తెలిపారు.

### జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులుగా

# సురేందర్ మనియార్

### నియామక పత్రం అందించిన కాంగ్రెస్ నేతలు



**కారేపల్లి, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులుగా కారేపల్లి కి చెందిన ప్రముఖ వ్యాపారి సురేందర్ మనియర్ నియమితులైనారు. దీనికి సంబంధించి నియామకపత్రాన్ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ చేతుల మీదిగా అందుకున్నారు. కారేపల్లికి చెందిన సురేందర్ మనియార్ కుటుంబం కాంగ్రెస్ కుటుంబం కావటంతో పార్టీ కార్యక్రమాలలో సురేందర్ మనియార్ చురుకుగా పాల్గంటున్నారు. సురేందర్ మనియార్ సేవలను గుర్తించిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించటానికి సిపార్స్ చేశారు. తనను జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులుగా నియమించటం పట్ల సురేంధర్ మనియార్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

### కాంగ్రెస్ ప్రచార చైతన్య రథాన్ని

# ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



**మణుగూరు ఏప్రిల్ 30( నినాదం న్యూస్) :** మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా సంచరించే ప్రచార రథాన్ని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. అసెంబ్లీ ఎన్నికలు లాగినే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్తలు బూత్ కమిటీ మెంబర్లు అభిమానులు విశేష కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. మహబూబాబాద్ పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేస్తున్న బలరాం నాయక్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేస్తూ తమ లక్ష్యాలను సేదించాలని ఆయన అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో బలరాం నాయక్ గెలిపే లక్ష్యం దిశగా ప్రతికార్యకర్త కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేయాలని ఆయన అన్నారు. మన పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ కి ఓటు వేస్తే రాహుల్ గాంధీకి ఓటేసినట్టేనని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే దేశ భవిష్యత్తు మారిపోతుందని ఆయన అన్నారు. బూటకపు మాటలు చెప్పే టిఆర్ఎస్ బిజెపి నాయకులకు పార్లమెంట్ ఎన్నికల్లో కూడా గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతే భారత రాజ్యాంగమే స్వరూపం మారిపోతుందని దీనిని ప్రతి ఒక్క కార్యకర్త గుర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పదేళ్ల అధికారంలో ఉన్న టిఆర్ఎస్ నేత కేసీఆర్ వారి కుటుంబ సభ్యులు దోచుకోవడమే సరిపోయిందని ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. కెసిఆర్ చెప్పే కల్లబొల్లి మాటలకు తల వగ్గొద్దని భవిష్యత్ తరాలకు అభివృద్ధిని అందించే కాంగ్రెస్ పార్టీకే ప్రతి ఒక్కరు ఓటు వేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. పినపాక నియోజకవర్గంలో ఏడు మండలాలలో ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సైనికుడిగా పని చేయాలనే అని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో మండల నాయకులు పార్టీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అరుణోదయ మెరిట్ స్కూల్ విజయ పరంపర....



**పెనుబల్లి ఏప్రియల్ 10 ( నినాదం న్యూస్)** వియం బంజ అరుణోదయ మెరిట్ స్కూల్ విజయ పరంపర కొనసాగించింది. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి పరీక్షా ఫలితాలలో అరుణోదయ మెరిట్ స్కూల్ విద్యార్థులు విజయ కేతనం ఎగురవేశారు. అరుణోదయ మెరిట్ స్కూల్ విద్యార్థులు పెనుబల్లి మండలంలో మూడు 10/10 లు సాధించి మెరిట్ స్కూల్ ను ముందంజలో నిలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిలో వంగా రామ్ చరణ్ 10/10, పడిగల సాయి నందిని10/10, చీమకుర్తి తనూజ10/10, లు జి పి ఎ సాధించి మండలంలోనే రికార్డు సృష్టించారు. 9.8 జిపిఏ కెలోత్ మౌనిక , 9.7 జిపిఏ ఐదుగురు, 9.5 జిపిఏ ఏడుగురు, 9.3 ముగ్గురు విద్యార్థులు, 9.2 నలుగురు విద్యార్థులు, 9.0 జిపిఏ ముగ్గురు విద్యార్థులు సాధించి అతి ఎక్కువ ర్యాంకులతో అరుణోదయ మెరిట్ స్కూల్ విజయ పరంపరను కొనసాగించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను మెరిట్ స్కూల్ డైరెక్టర్లు బి శంకర్, వి శ్రీనివాస్ నాయక్ లు విద్యార్థులను అభినందించారు. అరుణోదయ మెరిట్ స్కూల్ ప్రిన్సిపల్ వెల్ది ప్రసాద్ రావు మాట్లాడుతూ... చదువును ఇష్టంగా చదివినప్పుడే ఉత్తమ ఫలితాలను అందుకోవచ్చునని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ... ఇంతటి ఘన విజయాన్ని సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రిన్సిపల్ కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్త కమిటీలు లేవు.. పాత కమిటీల్లో మార్పు లేదు

### కారేపల్లిలో టిడిపి కార్యకర్తల సమావేశం



**కారేపల్లి, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల టిడిపిలో కొత్త కమిటీలు ఏమీ లేవని, పాత కమిటీలే నడుస్తున్నాయని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పోలూరి రామారావు అన్నారు. కొద్దిరోజుల క్రితం టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మండేపూడి శ్రీనివాసరావు తాను మండల అధ్యక్షుడిగా ప్రకటించుకోవడం పట్ల మంగళవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర, జిల్లా కమిటీలు పాత కమిటీలనే నడిపిస్తుందని వాస్తవం లేదని అన్నారు. పార్టీ అధి ష్టా నం నిర్ణయం మేరకే త్వరలో జరగనున్న ఎంపీ ఎన్నికల్లో పనిచేస్తామని, ఇతర పార్టీలకు మద్ద తుగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడ మంగీలాల్, దూదిపాళ్ల భాస్కరరావు, భూక్య రాంబాబు, కోటాచారి, యాకూబ్ అలీ, హీరాలాల్, ఉన్నం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

# రెండు ఎంపీల గెలుపుతో జిల్లా అభివృద్ధి వేగవంతం

- కాంగ్రెస్ నాయకులు ఏపీ మిథున్ రెడ్డి



**ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
సీఎం రేవంత్ రెడ్డి మన జిల్లా బిడ్డ అని, రెండు కాంగ్రెస్ ఎంపీల గెలుపుతో జిల్లా అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని కాంగ్రెస్ నాయకులు ఏపీ మిథున్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అరాచక పాలనకు ప్రజలు తమ ఓటు ద్వారా అంతమొందించారని అన్నారు. ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ గల్లీలో లేదు, ఢిల్లీలో లేదన్నారు. బిజెపి పార్టీ సిద్ధాంతాలను మరిచిందన్నారు. రాజకీయ స్వలాభం కోసం బిజెపి నాయకుల తీరుతో ఆ పార్టీ రాష్ట్రంలో ఎదగడం లేదన్నారు. ఇతర పార్టీల వాళ్లకు బిజెపి పార్టీ ఎంపీలుగా నిలబెట్టిందన్నారు. యువకుడు, విద్యావంతుడు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశిచంద్ రెడ్డి గెలుపు మనకు ఎంతో అవసరమని అన్నారు. ఎంపీగా గెలిస్తే ఆయన జిల్లాకు అధికంగా నిధులు తెచ్చి అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. రాజకీయాలకు భక్తితో ముడి పెట్టవద్దని అన్నారు. నేను కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినా గతంలో నేను ఎమ్మెల్యేగా నిలబడినప్పుడు నాకోసం పనిచేసిన కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఆ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. యువకులకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా మేము అండగా ఉంటామని తెలిపారు. ఎన్నికల్లో మహబూబ్నగర్ నుంచి వంశీచంద్ రెడ్డిని, నాగర్ కర్నూల్ నుంచి మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పదిలో శివాని విజయకేతనం




**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
విద్యార్థులకు నాణ్యమైన బోధనా అంశాలను సులభమైన పద్ధతిలో విద్యను అభ్యసించే విధంగా అధ్యాపకులు బోధించడం వల్లనే పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించినట్లు శివాని గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ టి స్వామి తెలిపారు. మంగళవారం విడుదల చేసిన ఫలితాలలో శివాని హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచినట్లు ఆయన వివరించారు. తమ పాఠశాలలో నిష్ణాతులైన అధ్యాపకులతో విద్యార్థులకు సులువైన పద్ధతిలో పాఠ్యాంశాలను నేర్పిస్తూ ఉన్నతమైన ప్రణాళికలతో కూడిన నైపుణ్యాలను అలవర్చుకునే విధంగా సులభతరం చేసినట్లు ఆయన తెలిపారు. గడిచిన విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలను సాధిస్తూ 2024 ఫలితాలలో మరోసారి చరిత్ర తిరగరాసినట్లు ఉద్బోధించారు. 100% మార్కులు సాధించిన ఆవుల అక్షయ, ఆదాకుల నిక్షిత, పొన్నోజు సంజన, ఉప్పాల సాయినాథ్, తాళ్లపల్లి శ్రీ సాయి హిమావరి, మాట్ల మేఘన, గట్టిపల్లి రష్మిక కు శివాని గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జి సురేందర్ రెడ్డి, చంద్రమోహన్, రాజు, రమేష్, మురళీధర్, సురేష్, సంతోష్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



**కేసముద్రం, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
కేసముద్రం మండలం మహమూద్ పట్నం గ్రామపంచాయతీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ లు రాజేంద్ర చారి, ఎలిజాల యాకన్న, బిఆర్ఎస్ నాయకులు పెరుమాండ్ల హనుమంతరావు, వర్ధమాన కిరణ్, భోగ శంకర్, బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, మిట్టగడుపుల యాకూబ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు దస్రు నాయక్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, కాసోజు రాజేంద్ర చారి, గ్రామ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో తేజ విద్యార్థుల ప్రతిభ



**కోదాడ టౌన్, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
తేజ విద్యాలయ కొమరబండ విద్యార్థులు పది ఫలితాల్లో ప్రతిభ చూపారు. మొత్తం 38 మంది విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారు . విద్యార్థుల సరాసరి గ్రేడు 9.5 రావడం జరిగింది. ఇద్దరు విద్యార్థులు ప్రవీణ్ మరియు ధరణి శ్రీ 10/10 జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపల్ రమాసోమిరెడ్డి , వైస్ ప్రిన్సిపల్ వేణుగోపాలరావు అభినందించారు.

# నోటీసులకు భయపడే ప్రసక్తే లేదు

- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
కేంద్ర హోం మంత్రి అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ ముఖ్య నేతలకు ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి లు తమలైన శైలిలో స్పందించారు. ఢిల్లీ పోలీసులు ఇచ్చిన నోటీసులకు కాంగ్రెస్ పార్టీ భయపడేది లేదని వారు అన్నారు. బిజెపి పార్టీకి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన వారిపై భయభ్రాంతులకు గురిచేస్తూ తప్పుడు అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేయడం బిజెపి నైజామని వారు అన్నారు. రాజ్యాంగం ప్రకారం అడుగు బలహీన వర్గాలకు అర్హులైన వారందరికీ రిజర్వేషన్ల ప్రకారం తగిన న్యాయం కల్పించేందుకు రిజర్వేషన్లను కల్పించడం జరిగిందని కానీ బిజెపి నేతలు, రిజర్వేషన్లను తొలగించాలని బలమైన డిమాండ్ చేస్తూ అన్ని పార్టీలపై ఒత్తిడి తీసుకువస్తూ దేశంలో రిజర్వేషన్లు అనేవి లేకుండా చేయాలని బిజెపి పార్టీ లక్ష్యమన్నారు. అందుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని రిజర్వేషన్ల ఫలాలు అందరికీ అందడం కోసమే కాంగ్రెస్ ప్రయత్నిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ముగిసిందని ఇప్పుడు ఆ పార్టీని గాని కేసీఆర్‌ని పట్టించుకునే వారు ఎవరూ లేరన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి ఎక్కడ కూడా ప్రజలు మద్దతు తెలపడం లేదని ఆ పార్టీని ప్రజలు బొంద పెట్టారని కెసిఆర్ కు కూడా అదే గతి పట్టిందన్నారు. మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హుందాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరాల రత్నాకర్, నగర అధ్యక్షులు కేశ వేణు, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ కాంగ్రెస్ కు ఓటు వేసి మోసపోవద్దు

- జిల్లాకు శుద్ధి కర్మాగారాలు తీసుకువస్తా
- డొంకేశ్వర్ ఎన్నికల ప్రచారంలో ఎంపీ అభ్యర్థి దర్మపురి అరవింద్



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు నెలలలో ఇచ్చిన హామీల్లో ఏమీ నెరవేర్చలేదని మళ్లీ కాంగ్రెస్ కు ఓటు వేసి మోసపోవద్దని బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ అన్నారు. మంగళవారం నందిపేట్ లోని డొంకేశ్వర్ మండలంలో లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నన్ను రెండోసారి గెలిపిస్తే నిజాంబాద్ అభివృద్ధికి కృషి చేస్తానని, పసుపు బోర్డు సాధించినట్లే, మరెన్నో శుద్ధి చేసే కర్మాగారాలు తీసుకొస్తానని అన్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తానని చెప్పిన మాటలు ఎక్కడికిపోయాయని, 4000 పింఛన్ ఇస్తామన్నారు ఇచ్చారా..? 2500 గృహ మహిళల కింద ఇస్తామని ఇచ్చారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు అధికారంలోకి రావడానికి జనాల్ని మోసం చేయడానికి వెనుకాడరని అన్నారు. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి జులై 14 వరకు మధ్యప్రదేశ్ కోర్టు గడువు ఇచ్చిందని అరవింద్ గుర్తు చేశారు. అనంతరం ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ధర్మపురి అరవింద్‌ని ఎంపీగా గెలిపించే బాధ్యత మనందరిపై ఉందని, కాంగ్రెస్ పార్టీ చెప్పే అసత్య ప్రచారాలను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ ప్రచారంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కుల చారి, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రూప్ -1 పరీక్షా సెంటర్‌ను సందర్శించిన భూపాలపల్లి ఆర్డీవో



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
గణపురం మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో జూన్ 2024లో నిర్వహించనున్న గ్రూప్ -1 ఎగ్జామ్స్ సంబంధించి మోడల్ స్కూల్ సెంటర్‌ని భూపాలపల్లి ఆర్డీవో మంగీలాల్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. పాఠశాలను సందర్శించిన ఆర్డీవో ప్రధానోపాధ్యాయులు సుమన్ తో కలిసి పాఠశాలలోని వసతులను పరిశీలించారు.

# 10 ఫలితాలలో వివేకవర్ధిని హవా..



**కేసముద్రం, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
మంగళవారం ప్రకటించిన 10వ తరగతి ఫలితాలలో మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు మహబూబాబాద్ జిల్లాలోనే ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. పాఠశాలకు చెందిన శ్రీ వేదవ్యాస శ్రీకర్, కంది శివకుమార్, కాసు యామినిలు 10 జీపీఏ సాధించినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా 9.8 - 5గురు విద్యార్థులు, 9.7 - 8 మంది విద్యార్థులు, 9.5 - 6గురు విద్యార్థులు సాధించడం కాక 9 పైగా 33 మంది విద్యార్థులు జిపిఎ పొందినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపల్ చిర్రా నరేష్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

# మాదిగల మద్దతు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డికే...

- రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాం..
- తెలంగాణ ఎంఆర్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ..



**కోదాడ టౌన్, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి కే మాదిగల సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతబాబు మాదిగ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో పట్టణ అధ్యక్షులు ఏర్పులచిన్ని మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ఆదేశాల మేరకు జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఐక్యంగా ఉండి రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్సీ రాజ్యసభ నామినేటెడ్ పోస్టుల్లో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. గత బి. ఆర్. ఎస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఇతర పథకాలకు మళ్లించి దళిత బందు పేరిట మాదిగలను మోసం చేసింది అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతోన్మాద పార్టీ అని కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపి పార్టీని గ్రామస్థాయి నుండి తరిమికొట్టాలన్నారు.రాష్ట్రంలో ఉన్న 17 ఎంపీ స్థానాల్లోమాదిగల అందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మణ్ మాదిగరాష్ట్ర ఉపాధ్యక్షులు కునుకు జానయ్య మాదిగ, రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం జిల్లా కార్యదర్శి కోదాడ మండల అధ్యక్షులు నారకట్ల ప్రసాద్, అనంతగిరి మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్, మోతే మండల అధ్యక్షులు ఉప్పల్లివినోద్, మునగాల మండలం నాయకులు రాంబాబు. పెదమర్తి బాబురావు ఏర్పుల వేణు, చింత. వినయ్ కుమార్, గోపి, రాహుల్ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులు కల్పించని అధికారులు..!

- చేసిన పనులకు కొలతలు లేవు..
- గిట్టుబాటు కానీ కూలి..
- రోడ్డెక్కి ఆందోళన చేపట్టిన ఉపాధి కూలీలు..
- మహాముత్తారం మండలం యామన్‌పల్లిలో ధర్నా



**కాటారం, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం యామన్ పల్లిలో సుమారు 400 మంది ఉపాధి హామీ కూలీలు రొడ్డెక్కారు. మంగళవారం తమకు అధికారు పనులు కల్పించడం లేదని, చేసిన పనికి కొలతలు పెట్టడం లేదని ఆరోపించారు. ఇంతకుముందు చేసిన పనికి రూ. 100 నుంచి రూ.150 వరకే అకౌంట్లలో పడ్డాయని తెలిపారు. గత వారం రోజుల నుంచి పనులు కావాలని డిమాండ్ చేసిన అధికారులు మాత్రం 2 రోజులు పనులు కల్పించి మిగతా రోజులు పనులు లేవని చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నాలుగు ఐదు రోజుల నుంచి పనులు లేక ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు పనులు కల్పించి న్యాయం చేయాలని ఉపాధి కూలీలు డిమాండ్ చేశారు.

## పది ఫలితాల్లో నిజామాబాద్ కు 14వ స్థానం

- పది ఫలితాల్లోనూ బాలికలదే పైచేయి





**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో నిజామాబాద్ 14వ స్థానంలో నిలిచింది. రాష్ట్రంలో 10వ తరగతి పరీక్ష ఫలితాలను మంగళవారం విడుదల చేశారు. రాష్ట్రంలో 10వ తరగతి పాస్ పర్సంటేజ్ 91.31 వ శాతం కాగా నిజామాబాద్ జిల్లా 93.72% ఉత్తీర్ణతతో 14వ స్థానంలో నిలిచింది. నిజామాబాద్ జిల్లాలో 21,858 మంది పరీక్షలకు హాజరు కాగా 20,486 మంది ఉత్తీర్ణత సాధించారు. పదవ తరగతి పరీక్షల్లో 11,14 4 మంది బాలురు పరీక్షలు రాస్తే పదివేల 10,330 మంది పాసయ్యారు. బాలికల విషయానికి వస్తే 10,714 మంది పరీక్షలు రాస్తే 10156 మంది బాలికలు ఉత్తీర్ణులయ్యారు. బాలుర ఉత్తీర్ణశాతం 92.70 శాతం కాగా బాలికల ఉత్తీర్ణత శాతం 94.79 శాతం గా రికార్డ్ అయింది. నిజామాబాద్ జిల్లాలో 284 మంది విద్యార్థులు 10 జీపీఏలు సాధించారు. అందులో బాలికలు 201 మందికి రాగా 83 మంది బాలికలకు 10 జీపీఏ సాధించారు. బీసీ వెల్ఫేర్ లో 25 మది, కేజీబీవీలలో ఇద్దరికి, మోడల్ స్కూల్ లో 17 మందికి, రెసిడెన్షియల్ స్కూల్ లో 4, మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ లో 9, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 10, జిల్లా పరిషత్ పాఠశాలలో 36 మందికి జీపీఏ సాధించారు.

**ఎస్.ఆర్ విద్యార్థుల ప్రభంజనం**

నిజామాబాద్ లోని ఎస్.ఆర్ విద్యాసంస్థలు అత్యుత్తమ ప్రతిభను కనబరిచాయి. ఎస్ ఆర్ పాఠశాలకు చెందిన 12 మందీ విద్యార్థులు ఎం.డి.సనం, జి. అభిగ్న, ఈ. విట్టల్, యస్.హర్షిత్ రెడ్డి , యన్. స్వంజనా, వెంకట ప్రసూన్, యమ్. హరిణి, ఈ.శ్రీశాంత్, జి.మనస్విని , కె. రుచితా, బి.నక్షత్ర, బి.లలితాదిత్య, 10 జీపీఏ సాదించారు. అలాగే 9.8 - 16 విద్యార్థులు , 9.7 - 18 విద్యార్థులు 9.5 - 27 విద్యార్థులు , 9.3 - 37 విద్యార్థులు , 9.2 - 23 విద్యార్థులు , 9.0 - 27 విద్యార్థులు ఉత్తీర్ణత సాదించి అత్యుత్తమ ప్రతిభను కనబరిచినారు. విద్యా సంస్థల చైర్మన్ వరదా రెడ్డి , డైరెక్టర్లు సంతోష్ రెడ్డి, మధుకర్ రెడ్డి , జోనల్ ఇంచార్జ్ ప్రణీత్ కుమార్ గారు, ప్రిన్సిపాల్స్ ఇషాక్అహ్మద్, సరళ, మేరి విద్యార్థులను, వారి తల్లితండ్రులను, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

## సృజన విద్యార్థుల విజయ ప్రభంజనం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
మంగళవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో సృజన పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారని పాఠశాల యాజమాన్యం శ్రీనివాసరావు, రవికుమార్ తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 మంది విద్యార్థులు 10/10 జిపిఏ సాధించారని అదేవిధంగా ఐదుగురు విద్యార్థులు 9.5 , పదిమంది విద్యార్థులు 9.7 సాధించారని అన్నారు. మొత్తం 66 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 100% ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించారు.

## ఉపాధి హామీ పనిచేస్తుండగా కూలీకి గాయాలు



**మల్హర్ రావు, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో ఊర చెరువు వద్ద ఉపాధి హామీ పథకంలో భాగంగా గడ్డపారతో మట్టిని త వ్వుతుండగా ప్రమాదవశాత్తు గునపం తగిలి విజయగిరి జయ అనే కూలికి తీవ్రమైన గాయాలయ్యాయి. ఈ విషయాన్ని ఉపాధి హామీ ఎపిఒ గిరి హరీష్ దృష్టికి తీసుకపోగా వెంటనే చికిత్స కోసం భూపాలపల్లి ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదాన్ని వెంటనే ఏపీఓ గిరి హరీష్ జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న భూపాలపల్లి డిఆర్డిఓ పల్లికొండ నరేష్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న బాధితురాలని పరామర్శించి జయ అనే ఉపాధి కూలీ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చినట్లుగా ఏపీవో తెలిపారు.

## పది ఫలితాల్లో కోదాడ మండలం 95.24 శాతం ఉత్తీర్ణత

- 651 మంది విద్యార్థులకు 620 మంది విద్యార్థులు ఉత్తీర్ణత
- గుడిబండ హైస్కూల్ నుండి ఇద్దరు బాలికల కు 10/10 జిపిఏ

**కోదాడ, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో కోదాడ మండలం 95.24 శాతం ఉత్తీర్ణత తో జిల్లాలో అగ్రస్థానంలో నిలిచిందని కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 15 జిల్లా పరిషత్ , ఒకటి ఎయిడెడ్, ఒకటి ఆశ్రమ, ఒకటి మైనార్టీ గురుకుల పాఠశాలలు ఉండగా మొత్తం 651 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 620 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. వీరిలో బాలికలు 369 మంది బాలికలు 251 మంది ఉత్తీర్ణత సాధించినందుకు తెలిపారు. మండలంలో గుడిబండ హై స్కూల్ చెందిన ఇద్దరు విద్యార్థినిలు జి సమతకే కల్పన పదికి పది జిపిఏ సాధించి మండలంలో అగ్రస్థానంలో నిలిచినట్లు తెలిపారు. మండలంలో 5 పాఠశాలల్లో నూరు శాతం ఫలితాలు కోదాడ మండలంలో బాలాజీ నగర్ తొగర్రాయి, గుడిబండ, బాలికల ఆశ్రమ పాఠశాల, బాలికల మైనార్టీ గురుకుల పాఠశాల నూటికి నూరు శాతం ఫలితాలు సాధించినయని తెలిపారు.

## కాలిన మామిడి తోట..

- రూ. 3 లక్షల ఆస్తి నష్టం
- సందర్శించిన జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సునీల్ కుమార్

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**



గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో చేతికొచ్చిన మామిడి తోట దగ్ధమై చిట్యాల మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన క్యాతం రాజయ్య అనే రైతుకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. బాధిత రైతు రాజయ్య తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రైతు రాజయ్యకు కైలాపురం గ్రామ శివారు లో మూడు ఎకరాల భూమి ఉంది. అందులో గత పది ఏళ్ల క్రితం మామిడి తోట నాటాడు. మామిడి తోట ఈ సీజన్ లో విరివిగా కాసింది. పంట చేతికి వచ్చే సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం రాత్రి నిప్పంటించినట్లు బాధిత రైతు ఆరోపిస్తున్నా డు. మూడు ఎకరాల విస్తీర్ణంలో 435 మామిడి చెట్లు ఉన్నట్లు చెప్పారు. ఈ ప్రమాదంలో తనకు రూ 3 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు విలపిస్తూ చెప్పాడు. సమాచారం తెలుసుకున్న జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సునీల్ కుమార్ మామిడి తోటను సందర్శించి , తోట కాలిపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పంట నష్టాన్ని అంచనా వేసి , జిల్లా అధికారులకు సమర్పించడం జరుగుతుందని సునీల్ కుమార్ తెలిపారు. అలాగే కాలిపోయిన తోటకు వెంటనే నీటిని అందించాలని సూచించినట్లు చెప్పారు. కోత సమయంలో మామిడి తోట కాలిపోవడం రైతు రాజయ్య దిగ్భ్రాంతికి లోనయ్యా డు. జిల్లా అధికారులు స్పందించి తనకు నష్టపరిహారం చేసి ఆదుకోవాలని రైతు వేడుకుంటున్నాడు.

## విజయదుందుభి మోగించిన కృష్ణవేణి హైస్కూల్

**చౌటుప్పల్, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**



చౌటుప్పల్ పురపాలక పరిధిలోని కృష్ణవేణి హై స్కూల్ పది 2024 ఫలితాలలో మరోసారి విజయదుందుభి మోగించింది మంగళవారం 10వ తరగతి ఫలితాలు వెలుబడడంతో కృష్ణవేణి హై స్కూల్ కు చెందిన పది 2024 ఫలితాలలో ఇద్దరు వనం తన్విజ , ఎలమోని ఆమత్ర లు 10/10 జి పి ఎ సాధించారు, యం. అనూష , ఎ. భవ్య శ్రీ , టీ.లాస్య శ్రీ కె.చందన,9.8 జిపిఏ సాధించగా 96 మంది విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించిన ఏకైక పాఠశాల గా కృష్ణవేణి హై స్కూల్ నిలవడంతో ఈ సందర్భంగా విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను పాఠశాల డైరెక్టర్ గుత్తా కవిత గోపాల్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తు లో మరెన్నో విజయాలను ఈ విద్యార్థులు సాధించాలని అన్నారు. . ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ చందన, వైస్ ప్రిన్సిపాల్ వి. రమేష్, ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య.

**కోదాడ, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
నల్గొండ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరి రఘువీరా రెడ్డి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలి అని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని పెరిక భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయ సంకల్ప యాత్రలో భాగంగా పట్టణానికి విచ్చేసినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్ ఇచ్చింది. వంద రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్ని చేస్తే ఇంకా మిగిలిన రోజుల్లో ఇంకా ఎన్ని చేస్తుందోనని అన్నారు. 10 సంవత్సరాలు ఏం చేసినావ్ అని టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించారు. లక్షల కోట్ల అప్పులు తప్ప ఏమీ లేవని అన్నారు. వికలాంగులు, రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు అని అన్నారు. ఏమీ చేయని నువ్వు 10 సంవత్సరాలు పాలించి నీ కూతురు లిక్కర్ కేసులో అరెస్ట్ అయింది అని, రేపు మా పోనీ కొడుకు ఫోన్ ట్రైపింగ్ కేసులో, డ్రగ్స్ కేసు లో అరెస్టు అవుతాడని గాటుగా కేసీఆర్ ను విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్నది ప్రజా పాలన అని అన్నారు. బిజెపికి అమ్ముడు పోయావని కెసిఆర్ ని ఘాటుగా విమర్శించారు. బిఆర్ఎస్ అంటే బిజెపి…అని బిజెపి అంటే బీఆర్ఎస్ అని రెండు ఒకటే అన్నారు. బిజెపి వాళ్లు అభివృద్ధి పేరుతో కాకుండా మతం ప్రాతిపదికన ఓట్లు అడుగుతున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజలని మోసం చేస్తుంది అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో రఘువీరారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ముందుగా మొదటిసారిగా పట్టణానికి తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య రావడంతో పెరిక సంఘం నాయకులు ఘన స్వాగతం పలికినారు.తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య , మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావును పెరిక సంఘం నాయకులు ఘనంగా



సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెరిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాయల కోటేశ్వరరావు, రామనేని శ్రీనివాసరావు,వార్డు కౌన్సిలర్ తిప్పిరి శెట్టి సుశీల రాజు, అమీనాబాద్ తాజా మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో సత్తాచాటిన శ్రీనలంద పాఠశాల

- నాగపురి హంసిక, డి. సిరికి 10/10 జీపీఏ

**తొర్రూరు, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో పట్టణంలోని శ్రీ నలంద విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. మొదటి బ్యాచ్ లోనే ఇద్దరు విద్యార్థులు 10 జీపీఏ సాధించి పాఠశాల పేరును నిలిపారు. మొత్తం 16 మంది విద్యార్థుల్లో నాగపురి హంసిక, దేవులపల్లి సిరిలు 10/10 జీపీఏ సాధించారు. మిగతా విద్యార్థులు మెరుగైన జీపీఏలు సాధించి ప్రతిభ కనబర్చారు. ముగ్గురు 9.7 జీపీఏ సాధించగా , మరో ముగ్గురు 9.5 జీపీఏ, 9.3 జీపీఏలు, ఒక్కొక్కరు చొప్పున 9.2 జీపీఏ, 9 జీపీఏలు సాధించి సత్తా చాటారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగు రవీందర్, యాజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తొలి బ్యాచ్‌లోనే ఇద్దరు విద్యార్థులు 10 జిపిఏ సాధించడం గర్వంగా ఉందని తెలిపారు. దీనికి శ్రీ చైతన్య మేనేజ్మెంట్ అనుసరిస్తున్న టెక్నో కరిక్యులం, ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారమే కారణమన్నారు. అకడమిక్



డీన్ డి. యాకన్న మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలను సాధించడంలో ఫేజ్ రివిజన్ ప్రోగ్రాం దోహద పడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం చేతన్, ఏజీఎం రాజేశ్వర్ రెడ్డి, స్టేట్ కోఆర్డినేటర్ జయరాజ్, జెడ్ ఏసీ కోటేశ్వరరావు, ఏజెడ్ ఏసీ శ్రీహరి, ప్రైమరీ కోఆర్డినేటర్ అశ్విని, ప్రైమరీ ఇన్చార్జ్ పుష్ప, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ శ్వేతారెడ్డి, 10వ తరగతి ఇన్చార్జి రాజశేఖర్, తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాలలో ట్రినిటీ హవా..

**చౌటుప్పల్, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
పదవ తరగతి ఫలితాల్లో ట్రినిటీ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ప్రతి ఏడాది లాగే ఈ సంవత్సరం సైతం పాఠశాల విద్యార్థులు 10 జీపీఏ సాధించారు.మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో ట్రీనీటి పాఠశాలకు చెందిన విద్యార్థులు కె.వివేకనంద 10 జీపీఏ న్యూటన్ శ్రీజ జయలక్ష్మి శ్రీజ రమ్య శ్రీ 9.8 ఎమ్.మానస,పి.బిందు, సహస్ర,హిమని 9.7 జిపిఏ లతో మరో 24మంది 9.0 విజయం సాధించడం విశేషం. ఈ సందర్భంగా డైరెక్టర్ కె. వి. బి.కృష్ణారావు ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ, ఫలితాల అనంతరం ట్రినిటీ విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాల అనుగుణంగా నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా తినిటి విద్యాసంస్థ పనిచేస్తున్నాయన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేయడంతో



పాటు అందుకు విద్యార్థులను సిద్ధం చేసిన అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం 10/10 జిపిఏ సాధించిన విద్యార్థులకు 25 వేల రూపాయలు చెక్కు అందజేయడం జరిగింది.

## పది ఫలితాలలో జయకేతనం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
పదో తరగతి పరీక్షలో జయ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. మంగళవారం తెలంగాణ విద్యాశాఖ ప్రకటించిన పరీక్ష ఫలితాలలో 386 మంది విద్యార్థులలో 73 మంది విద్యార్థులు 10 సిజీపీఏ సాధించారని పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ డైరెక్టర్లు బింగి జ్యోతి, జిల్లా పద్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 64 మంది విద్యార్థులు 9.8 సి జి పి ఏ, 57 మంది 9.7 సి జి పి ఏ, 46 మంది 9.5 సిజిపిఏ సాధించారని అదేవిధంగా 333 మంది విద్యార్థులు



9.0తో అత్యధిక సిజిపిఏ సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను సన్మానించారు.

## నాగేశ్వరరావు మృతి పార్టీకి తీరని లోటు...

**కోదాడ, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.అనంతగిరి మండలం గోండ్రియాలలో కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి నాగేశ్వరరావు మంగళవారం అకాల మరణం చెందారు .నాగేశ్వరరావు పార్థీవ దేహం పై మండల అధ్యక్షుడు తో పాటు ఆ పార్టీ నాయకులు పలువురు పూలమాలలు ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు కొంత మేర ఆర్థిక సహాయం అందించారు. నివాళులు అర్పించిన వారిలో మండల నాయకులు బుర్ర పుల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గొట్టేముక్కల బాబురావు , కాంగ్రెస్



సీనియర్ నాయకులు నెల్లూరి వెంకటేశ్వర్లు, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నెల్లూరి వినయ్, సీనియర్ నాయకులు గొట్టేముక్కల శేషగిరి రావు, మండల పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కలకొండ కోటేశ్వరరావు, ఏపూరి బ్రహ్మం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణలో కేసీఆర్ హవా మొదలైంది

- మంత్రి జగదీష్ రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హవా మొదలైందని మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గం శాసనసభ్యుడు గుంట కండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కొరకు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ బిజెపి లోపాయికారి ఒప్పందాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయని విమర్శించారు .బిజెపి ముస్లిం రిజర్వేషన్ల రద్దు పేరుతో కుట్ర చేస్తుందని బిజెపి పార్టీ వ్యాపారస్తుల పార్టీ అని ఎద్దేవా చేశారు. మోడీ రేవంత్ లోపాయికారి ఒప్పందం బహిర్గతమైందని, ఆ ఒప్పందంలో భాగమే రేవంత్ కి నోటీసులు డ్రామాలని తెలిపారు. ఆరు రోజుల కేసీఆర్ పర్యటనలో వారు వన్ సైడ్ అయిందని స్వచ్ఛందంగా కెసిఆర్ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ప్రజలని ఆకలితో ఉంచాలని దుర్మార్గమైన సిద్ధాంతం కోసం బిజెపి పార్టీ పనిచేస్తుందని మండిపడ్డారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా టిఆర్ఎస్ పార్టీ 16 ఎంపీ సీట్లు చేసుకుంటుందని అన్నారు.

## పదిలో న్యూ కౌటిల్యాస్ హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ తూర్పు నియోజకవర్గం వరంగల్ అండర్ రైల్వే గేటు ప్రాంతం లోని కరీమాబాదులో గల న్యూ కౌటిల్యాస్ హై స్కూల్ విద్యార్థులు మంగళవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.9.8 జి పి ఎ సాధించి కరివేపాకు ప్రాంతంలో ప్రధమంగా నిలిచారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్ అభినందించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కోడం సబితా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పదిలో అద్భుత ఫలితాలు సాధించారన్నారు.డి శ్రీజ, డి నాగచరిత, ఎ శ్రీక్షిత, కె సిరి చందన, ఎ విద్యానంద్. ప్రతి సబ్జెక్టులోను 10/10 లు రావడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా చెరువులలో మట్టి దందా...

- ఉదయం సాయంత్రం సమయంలో కొనసాగుతున్న దందా...
- అటువైపుగా కన్నెత్తి చూడని అధికారులు..
- పదుల సంఖ్యలో తో మోత మోగిస్తున్న ట్రాక్టర్లు..
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి..

**కోదాడ, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
కోదాడ పెద్ద చెరువు , అనంతగిరి మండలంలోని వాయిల సింగారం, కిష్టాపురం నుండి భారీ ఎత్తిన మట్టి అక్రమంగా తరలిస్తున్నారు. జేసీబీలతో చెరువులో పెద్ద పెద్ద గోతులు తవ్వుతున్నారు. ఇంత భారీ ఎత్తున మట్టి తవ్వకాలు జరుగుతున్నా అధికారులలో చలనం లేదని, ఇది రాజకీయనాయకులు, ప్రభుత్వ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందని ప్రజలు వాపోతున్నారు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని అంటున్నారు. ఒకవైపు టిప్పర్ల సౌండ్, మనుషులు కూడా కనపడని దుమ్ము, ధూళితో నిండిన రహదారుల పై ముందు ఏ వాహనం వస్తుందో కూడా తెలియని పరిస్థితిలో ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. అనుమతులు లేకుండా ఇంత భారీ ఎత్తున అక్రమంగా మట్టిని తరలిస్తుంటే రెవెన్యూ అధికారులు కానీ, ఇరిగేషన్ అధికారులు కానీ, మైనింగ్ అధికారులు కానీ పట్టించుకునే పాపాన లేదంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యజమానులు కేవలం ధన దాహంతో విచ్చల విడిగా మైనింగ్ కు పాల్పడుతున్నారని అంటున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు భూముల్లో మట్టి తవ్వకానికి జిల్లా అధికారులు సిఫార్సు మేరకు ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు ఆధారంగా తహశీల్దార్ ప్రత్యేక అనుమతులు ఇస్తారు. కానీ నిబంధనలు అన్ని తుంగలో తొక్కి, కొండలు, గుట్టలు, ప్రభుత్వ భూములలో సైతం, చివరకు చెరువులలో శిఖం భూములలో సైతం పెద్ద పెద్ద గోతులు పెట్టి మట్టి తవ్వుతున్నారు.ప్రభుత్వ భూముల్లో ఎక్కడ తవ్వకాలు జరిపినా హెక్టార్ కు యాభై వేలు, గనుల శాఖకు మరో యాభైవేలు రిజిస్ట్రేషన్ చార్జీలు చెల్లించాలి. కానీ ఇవేమీ చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి లక్షల్లో గండి కొడుతూ యధేచ్చగా చెరువుల్లో మట్టి తరలిస్తున్నారు.



ప్రజాప్రతినిధులు, అధికారులు అండతోనే దందా మట్టి రవాణా గూర్చి పలుసార్లు పత్రికలలో వార్తలు వచ్చినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, వార్తలు ప్రచారం అయినప్పుడు కొన్ని రోజులు పనులను ఆపి సద్దుమనిగాక మళ్ళీ విజృంభించి అక్రమ రవాణా జరుగుతుందని స్థానికులు చెబుతున్నారు. అధికారులే అక్రమార్కులకు వెన్నుదన్నులా ఉన్నారని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని ప్రకృతి సంపద కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# నీచస్థాయికి చేరిన కాంగ్రెస్ రాజకీయాలు

- ఫేక్ వీడియోలతో పేదలను గందరగోళంలో పడేస్తారా..?
- ఢిల్లీ నోటీసులతో కాంగ్రెస్ నైజం బయటపడింది
- వేములవాడలో మోదీ సభాస్థలిని పరిశీలించిన బండి సంజయ్



**కరీంనగర్, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు నీచాతి నీచ స్థాయికి దిగజారాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. బీజేపీని నేరుగా ఎదుర్కొనే దమ్ములేక ఫేక్ వీడియోలు సృష్టించి రాజకీయ లబ్ది పొందాలనుకుంటోందన్నారు. రిజర్వేషన్ల రద్దుపై తాము అనని మాటలను అన్నట్లుగా ఫేక్ వీడియో చిత్రీకరించి పేదల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. కరీంనగర్ లో కాంగ్రెస్ డిపాజిట్ రాదని తెలిసి స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ఆక్రోశంతో అసభ్య పదజాలం ఉపయోగిస్తూ మరింత దిగజారిపోతున్నారని చెప్పారు. కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే చేసిన అభివృద్ధితోపాటు వంద రోజుల్ల 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఈ నెల 8న ప్రధానమంత్రి నరేంద్రమోదీ వేములవాడ వస్తున్న నేపథ్యంలో ఈరోజు ఎములాడ విచ్చేసి పార్టీ నేతలతో కలిసి సభాస్థలిని పరిశీలించారు. అనంతరం వేములవాడ నియోజకవర్గ నేతలతో సమావేశమై సభ ఏర్పాట్లు, జన సమీకరణపై చర్చించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.మనోహర్ రెడ్డి, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ, అధికార ప్రతినిధి రాణి రుద్రమాదేవి, రాష్ట్ర నాయకులు చెన్నమనేని వికాస్ రావు, వాసాల రమేశ్, ఎర్రం మహేశ్, గంద్ర నళిని తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో బండి సంజయ్ ఏమన్నారంటే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మే 8న ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వేములవాడకు వచ్చే అవకాశముంది. రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో ఎములాడలో ఉదయం 9 గంటలకు బహిరంగ సభను ఏర్పాటు చేయబోతున్నం. ఈ సభను విజయవంతం చేయాలని ప్రజలకు, బీజేపీ కార్యకర్తలను కోరుతున్నా. ఎములాడ రాక సందర్భంగా ఎన్నికల్ కోడ్ అడ్డంకి కాకపోతే మోదీ రాజన్నను దర్శించుకుంటాం. రాష్ట్రంలో నీచాతి నీచమైన రాజకీయాలు తెలంగాణలో కొనసాగుతున్నాయి. దేశానికి తప్పుడు సంకేతాలు వెళ్లే ప్రమాదముంది. రాజకీయ పార్టీలన్నీ స్ఫూర్తిదాయంగా వ్యవహరించాలే తప్ప సభ్యసమాజం తలదించుకునేలా ఉండొద్దు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సిరిసిల్ల అడ్డాగా ఫోన్ ట్యాపింగ్ చేస్తూ ప్రత్యర్థి పార్టీలను బెదిరించడంతోపాటు చివరకు భార్యాభర్తల ఫోన్లు వినే దుస్థితికి దిగజారింది. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఫేక్ వీడియోలు సృష్టిస్తూ లేనిది ఉన్నట్లు చూపిస్తూ బీజేపీని బదనాం చేసేందుకు కుట్రలు చేయడం సిగ్గు చేటు. బీజేపీ అంటే కాంగ్రెస్ కు భయం పట్టుకుంది. తెలంగాణలో అత్యధిక స్థానాలు బీజేపీ గెలుస్తోందనే భయంతో ఫేక్ వీడియోలతో ప్రజలను తప్పు దోవ పట్టిస్తోంది. ఓడించింది. ఆయనను అడుగడుగునా అవమానించిన దుష్ట పార్టీ కాంగ్రెస్. గిరిజన మహిళను రాష్ట్రపతిగా నిలబెడితే ఓడించేందుకు కుట్ర చేసిన పార్టీ కాంగెస్. రిజర్వేషన్లకు తూట్లు పొడిచిన పార్టీ కాంగ్రెస్. అలాంటి పార్టీ బీజేపీ రిజర్వేషన్లను రద్దు చేయబోతోందంటూ దుష్ప్రచారం చేయడం సిగ్గు చేటు. మీకు దమ్ముంటే 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయలేకపోయారో చెప్పండి. మీకు దమ్ముంటే మీరు చేసిన అభివృద్ధి గురించి మాట్లాడండి. ఢిల్లీ నుండి సీఎంకు నోటీసులు అందిన తరువాత కాంగ్రెస్ బండారం బయటపడింది. ఫేక్ వీడియోల భాగోతం బయటపడింది. జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ 2019లో నాపై పోటీ చేస్తే డిపాజిట్ కూడా దక్కలే. అలాంటి వ్యక్తి నామీద ఇష్టమొచ్చినట్లు తిడుతుంటే జనం నవ్వుకుంటున్నరు. అన్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం

- అంబాల ఐలమ్మ మృతి బాధాకరం
- హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్



**జమ్మికుంట, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
జమ్మికుంటలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన జాతర సభకు వచ్చి దూరదృష్టవశాత్తు మృతి చెందిన అంబాల ఐలమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి న కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్. మంగళవారం జమ్మికుంట లో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా జాతర సభా ప్రాంగణంలో వడదెబ్బకు మృతి చెందిన అంబాల ఐలమ్మ మృతదేహాన్ని జమ్మికుంట ప్రభుత్వ హాస్పిటల్లో పరామర్శించి ఆ కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పిన ప్రణవ్. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ఐలమ్మ మృతి బాధాకరమని ఆ కుటుంబానికి అండగా ఉండి అన్ని విధాల ఆదుకుంటామని ఆయన తెలిపారు.

## రాజేందర్ రావుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం



**కరీంనగర్, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
ఇంటిటి ప్రచారానికి వెళ్ళిన క్రమంలో ప్రజల నుండి మంచి స్పందన వస్తోందని ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నామని స్పష్టం చేస్తున్నారని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. యాభై ఎనిమిదవ డివిజన్‌లో ఇంటిటి ప్రచారంలో పాల్గొని కరపత్రం పంచుతూ ఓటు అభ్యర్థించారు. ఈ ప్రచారంలో నరేందర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కూతుళ్ళు రచన,రితిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని కరీంనగర్ లో రాజేందర్ రావు గెలుపు ఖాయమని అన్నారు. ప్రతి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఇంటిటికి కరపత్రం చేరే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బాధ్యుడు కొరివి అరుణ్ కుమార్,పెంచాల లక్ష్మణ్ రావు,జూపాక సుదర్శన్,గొట్టే బాబు,దాచవరం సురేందర్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,మామిడి సత్యనారాయణ రెడ్డి, సతీష్ రావు,వెన్నం రజితా రెడ్డి,కిరణ్ రెడ్డి,నీర్ల సబితా,మీరాజ్,భారీ,కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీని భూస్థాపితం చేద్దాం

- కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు సృష్టించి దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు విమర్శించారు. హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరు గ్రామం, అక్కన్నపేట మండల కేంద్రం, హుస్నాబాద్ మండలంలోని పందిళ్ళ గ్రామ శివారుల నుండి ఆయా గ్రామ సెంటర్ల వరకు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి రోడ్డు షోలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముల్కనూరు, పందిళ్ళ గ్రామాల్లో గిరిజన సాంప్రదాయ దుస్తులతో తమకి స్వాగతం చెప్పేందుకు వచ్చిన మహిళలతో కలిసి మంత్రి పొన్నం, ఎంపీ అభ్యర్థి వెలిచాలలు నృత్యం చేశారు. ఈ సందర్భంగా అక్కన్నపేట మండల కేంద్రంలో



మాట్లాడుతూ 2001లో అక్కన్నపేట నుండి హుస్నాబాద్ వరకు వేసిన ఆర్ అండ్ బి రోడ్డు పనులు తన కాంట్రాక్టులోనే జరిగాయని తెలిపారు. తనను ఎంపీగా గెలిపిస్తే హుస్నాబాద్ నుండి జనగాం వరకు ఫోర్ వే లైన్ రోడ్డు మంజూరుకి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ స్థాయి పార్టీ నాయకులు, వివిధ హెూదాలో ఉన్న ప్రజాప్రతినిధులు, ఆయా మండలాలకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో సత్తాచాటిన మైనార్టీ స్కూల్ విద్యార్థులు

- ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఉత్తీర్ణత
- 10 జిపిఏ సాధించిన విద్యార్థులను అభినందించిన ఎంఈఓ



**జమ్మికుంట, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
తెలంగాణలో మంగళవారం విడుదలైన 10వ తరగతి ఫలితాలలో జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మైనార్టీ పాఠశాల విద్యార్థులు 10 జిపిఎ సాధించి తమ సత్తాను చాటారు. జమ్మికుంట విద్యాధికారి విడుప శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట మండలం లో మొత్తం 13 ప్రభుత్వ పాఠశాలల నుండి 169 బాలురు, 181 బాలికలు మొత్తం 293 మంది పరీక్షకు హాజరుకాగా వీరిలో 145 మంది బాలురు, 272 మంది బాలికలు మంది ఉత్తీర్ణత సాధించారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తీర్ణత శాతము బాలురు 86 శాతం బాలికలు 93 శాతం మొత్తం ప్రభుత్వ పాఠశాలల ఉత్తీర్ణత శాతము 93 గా రావడం జరిగిందని ఆయన తెలిపారు. జమ్మికుంట మండలంలోని మైనారిటీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న డి.పూజ కు 10/10 గ్రేడ్ సంపాదించడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా మండలంలోని 15 ప్రైవేట్ పాఠశాలల్లో 371 మంది బాలురు,225 మంది బాలికలు పరీక్షకు 596 హాజరుకాగా 365మంది బాలురు,222 మంది బాలికలు మొత్తం 587 మంది ఉత్తీర్ణులైనారు. బాలుర శాతం 98,బాలికల శాతం 99 మొత్తం శాతం 98గా రావడం జరిగింది ప్రైవేట్ పాఠశాలలలో మొత్తం 28 మంది10/10 జిపిఏలు నమోదు నమోదు అయింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సంవత్సరము 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి మన మండలానికి మంచి పేరు తెచ్చినటువంటి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను హాజరైనటువంటి విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ యొక్క ఫలితాల ఆధారంగా వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసి మరిన్ని ఉత్తమ ఫలితాలకు కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు.

## హత్య కేసులో నిందితుల అరెస్టు



**మల్యాల, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
ఈనెల 23వ తేదీన మల్యాల మండలం రాజారం గ్రామ శివారులో ముసుకు మల్లారెడ్డి అనే యువకున్ని హత్య చేసిన చేసిన కేసులో ఇరువురిని మంగళవారం అరెస్టు చేసినట్లు మల్యాల సిఐ నీలం రవి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం మల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన ముస్కు మల్లారెడ్డి నిందితులలో ఒకరైన జగిత్యాల పట్టణంలోని మహాలక్ష్మి నగర్ కాలనీకి చెందిన రాంపల్లి మహేందర్ తో కలిసి జగిత్యాల పట్టణంలోని బాలాజీ బార్ లో మద్యం సేవించారు. వీరి ఇరువురు కలిసి మద్యం సేవిస్తున్న సమయంలోనే అక్కడికి వచ్చిన ప్రధాన నిందితుడు గొల్లపెల్లి మండలం ఇస్రాజ్ పల్లి గ్రామానికి చెందిన సిద్ధి భియాతో అప్పటికే పరిచయం ఉన్న మరో నిందితుడు మహేందర్ అతని వద్దకు వెళ్లి మృతుడు మహిపాల్ ను పరిచయం చేశాడు. అయితే అక్కడ ముగ్గురు కలిసి మద్యం సేవించి సాయంత్రం బార్ నుండి బయటకు వచ్చారు. అయితే వారికి మద్యం సరిపోక పోవడం తో మహేందర్ ఆటోలో ముగ్గురు కలిసి ధరూర్ వైన్స్ వద్ద మద్యం తీసుకొని రాజారం శివారులో ఎస్సారెస్పీ కాలువ మోతే గేట్ల వద్ద కూర్చొని మద్యం సేవిస్తున్న తరుణంలో మృతునికి ప్రధాన నిందితునికి మధ్య గొడవ తలెత్తడంతో ప్రధాన నిందితుడైన భియాను మృతుడు బూతులు తిట్టడంతో ఇరువురు కలిసి ఎంత సద్దిచెప్పినప్పటికి మహిపాల్ వినకపోవడంతో నిందితులు ఇరువురు కలిసి మహిపాల్‌పై దాడి చేసి చేతులతో కొడుతూ కాళ్లతో తన్నారు. అయితే మహిపాల్‌ను ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో విచక్షణరహితంగా దాడి చేసి తీవ్రంగా కొట్టడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం మహిపాల్‌ను కాల్చివేస్తే ఎలాంటి ఆనవాలు ఉండవని భావించి మహేందర్ ఆటోలో ఉన్న పండ్లను సరఫరా చేసే ప్లాస్టిక్ డబ్బా, చెదరి మృతుని పై వేసి లైటర్‌తో నిప్పంటించారు. అనంతరం మృతుని ఫోన్ తీసుకొని మహేందర్ ఆటోలో నిందితులు ఇరువురు పారిపోయి కరీంనగర్‌లో తిరుగుతున్నారు. అయితే పోలీసులు వారికోసం వెతుకుతున్న విషయం తెలుసుకొని ఇంటికి వెళ్లి డబ్బులు బట్టలు తీసుకొని పారిపోదామని ఉద్దేశంతో ఆటోలో జగిత్యాల వైపు వస్తుండగా కొండగట్టులో వాహనాల తనిఖీ చేస్తున్న పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయడంతో వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించినట్లు సిఐ తెలిపారు. కాగా ప్రధాన నిందితుడైన సిద్ధి భియాపై జగిత్యాల జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ లలో కేసులు ఉన్నట్లు ఆయన తెలిపారు.


## పది పరీక్షల్లో సత్తాచాటిన కాకతీయ విద్యా సంస్థల విద్యార్థులు

- పరీక్ష ఏదైనా ఫలితం కాకతీయకే సొంతం
- కాకతీయలో 10 జీపీఏ సాధించిన 24 మంది విద్యార్థులు

**జమ్మికుంట, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
జమ్మికుంట పట్టణంలోని కాకతీయ పాఠశాల విద్యార్థులు మంగళవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తమ సత్తాను చాటారు. కరీంనగర్ జిల్లాలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న జమ్మికుంట పట్టణంలోని కాకతీయ విద్యాసంస్థల్లో మంగళవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 24 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించి తమ సత్తాను చాటారు. ఈ సందర్భంగా కాకతీయ విద్యా సంస్థల చైర్మన్ ఆవిర్నేని సుధాకర్ రావు మాట్లాడుతూ, 24 మంది విద్యార్థులు 10 జిపిఏ సాధించడం సంతోషంగా ఉందని కాకతీయ విద్యాసంస్థల్లో చదివిన ఎంతోమంది విద్యార్థులు ఐఏఎస్ లాంటి ఉన్నత పదవులు సాధించారని ఈ గొప్పతనం చదువుకున్న విద్యార్థులతో పాటు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయుల కే చెందుతుందని ఆయన అన్నారు. కాకతీయ విద్యాసంస్థల్లో పనిచేసే అధ్యాపకులు అనుభవంతో క్రమశిక్షణ కలిగిన విద్యను విద్యార్థులకు అందిస్తారని విద్యాసంస్థలను స్థాపించినప్పటి నుండి ఫలితాలు ఈ విధంగానే వచ్చాయని కరీంనగర్ వరంగల్ హనుమకొండ లాంటి పట్టణాలకు దీటుగా జమ్మికుంటలో ఉన్నతమైన నాణ్యమైన విద్యను అందిస్తున్న ఏకైక పాఠశాల కాకతీయ పాఠశాల అని ఆయన అన్నారు. మా విద్యాసంస్థల్లో తమ పిల్లలను చేర్పించి తమకు సహకరిస్తున్న పిల్లల తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**ఈ సంవత్సరం నుండే సీబీఎస్ఈ ప్రారంభం**

కాకతీయ విద్యా సంస్థల నుండి మరో ఆణిముత్యం ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభమవుతుందని సుధాకర్ రావు తెలిపారు. జమ్మికుంట పట్టణంలోని వీణవంక రోడ్డులో గల కాకతీయ డిజి స్కూల్లో ఇకపై సి బి ఎస్ ఈ సిలబస్ తో నూతన పాఠశాలను ప్రారంభిస్తున్నామని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చే నాణ్యమైన విద్యను అందించడానికి కాకతీయ యజమాన్యం ప్రత్యేక శ్రద్ధతో ఈ విద్య




సంవత్సరం నుండి సీబీఎస్ ఈ పాఠశాలను ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. అనుభవజ్ఞులైన విద్యార్హత కలిగిన ఉపాధ్యాయుల చే విద్యాబోధన ఉంటుందని కార్పొరేట్ స్థాయి విద్యను జమ్మికుంటలో అందించడమే లక్ష్యంగా కాకతీయ విద్యాసంస్థలు మరొక అడుగు ముందుకు వేసిందని ఆయన తెలిపారు. 10 పరీక్షల్లో సత్తా చాటిన తన విద్యార్థులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా కాకతీయ విద్యా సంస్థల నుండి మరింత మెరుగైన విద్యను అందిస్తూ ఉత్తమ ఫలితాలను సాధించడంలో తనకు తానే సాటి తనకు ఎవరు పోటీ లేరు అన్న చందంగా కాకతీయ పాఠశాల రిజల్ట్ ఉంటుందని ఆయన అన్నారు. మమ్మల్ని ఆదరించి మాపై నమ్మకంతో తమ పిల్లలను కాకతీయ విద్యాసంస్థలలో చదివిస్తున్న తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం బహిరంగ సభకు వచ్చి వృద్ధురాలు మృతి

- కాంగ్రెస్ పార్టీకి కలిసిరాని వీణవంక మండలం



**జమ్మికుంట, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జమ్మికుంటలో నిర్వహించిన జనజాతర బహిరంగ సభకు వచ్చిన అంబాల ఐలమ్మ (65) అనే వృద్ధ మహిళ ఎండ వేడిమి తట్టుకోలేక చనిపోయినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంబాల ఐలమ్మ అనే వృద్ధ మహిళ సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు వచ్చి సభా ప్రాంగణంలో కళ్ళు తిరుగుతున్నాయని తనతో వచ్చిన వారికి చెప్పి ఇంటికి వెళ్తానని సభా ప్రాంగణం నుండి బయటకు వచ్చి తాను వచ్చిన వాహనం ఎక్కడైతే పార్కింగ్ చేశారో అక్కడికి వెళ్లాలని ఉద్దేశంతో వెళ్తుండగా స్పృహ తప్పి పడిపోయిందని వెంటనే స్థానికులు జమ్మికుంట ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించగా అప్పటికే ఆమె చనిపోయినట్లు డాక్టర్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారానికి వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన ఒక మహిళ సమావేశానికి వచ్చి తిరిగి వెళుతున్న క్రమంలో ట్రాక్టర్ మీద నుండి పడి మృతి చెందింది. సీఎం రేవంత్ రెడ్డి ప్రచారానికి వచ్చిన రెండు సమావేశాలలో ఇలాంటి ఘటన జరగడం బాధాకరం.


## ఆంజనేయస్వామి ఆలయంలో చాలీసా పారాయణం ప్రారంభం



**మల్యాల, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
మల్యాల మండల కేంద్రంలోని మఠమాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం మంగళవారం ప్రారంభించారు. నిత్యం 11 సార్లు పారాయణం మఠమాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం వరకు 21 రోజుల పాటు నిర్వహించనున్నట్లు ప్రముఖ ఆధ్యాత్మిక గురువు మఠమాంజనేయ స్వామి ఆలయ వ్యవస్థాపకులు మిట్టపెల్లి లక్ష్మీనారాయణ తెలిపారు. దీంతోపాటు ఆలయంలో శ్రీ ఆంజనేయ స్వామి వారికి ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రోజు 12 గంటల పాటు శ్రీరామ నామాన్ని స్మరిస్తూ ఆపకుండా అభిషేకం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆలయ వార్షికోత్సవం వరకు నిత్యం ఆపకుండా జరిగే అభిషేక కార్యక్రమంలో పాల్గొనే భక్తులు ఆలయానికి వచ్చి తమ సమయాన్ని పేరును నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. హనుమాన్ చాలీసా పారాయణం మొదటి రోజు అయిన మంగళవారం ఆలయ అర్చకులతో పాటు కన్నోజు రామ్మోహన్, గుండేటి మోహన్,బండారి అశోక్ లతోపాటు దీక్ష స్వాములు మహిళలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మున్సిపల్ వైస్ చైర్మన్ దంపతులు


- మున్సిపల్ అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని వినతి
- సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి



**జమ్మికుంట, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జమ్మికుంట లో నిర్వహించిన జన జాతర కు హాజరైన సందర్భంగా వారిని కలిసి జమ్మికుంట మున్సిపల్ అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని కోరిన జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ దంపతులు దేశిని స్వప్న కోటి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జమ్మికుంట మున్సిపల్ అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని కోరగా ఎన్నికల తర్వాత తప్పకుండా కేటాయిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి నిధులు కేటాయిస్తాను అని చెప్పడం సంతోషంగా ఉందని భారీ సందర్భంగా తెలిపారు.

## కొత్తపల్లిలో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

- మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు



**కరీంనగర్, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్)**
మంగళవారం రోజున కొత్తపెల్లి పట్టణంలో మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు ఆధ్వర్యంలో స్థానిక వార్డులో ఇంటింటికి,బిఆర్ఎస్ కార్యక్రమం తీసుకొని కరీంనగర్ నియోజకవర్గం పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను గెలిపించాలని కోరుతూ, చైర్మన్ రుద్ర రాజు గడప,గడపకు ప్రచారం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో స్థానిక నాయకులు రుద్రరాద, మంచి కట్ల అశోక్, అడిగొప్పుల చక్రపాణి, ఏడో వాడు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# నల్లని, మెరిసే ఒత్తైన జుట్టు కోసం కలబంద







కలబందలో ఉండే విటమిన్లు, ఎంజైమ్‌లు, అమినో యాసిడ్స్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. జుట్టు పెరుగుదలకు సహాయపడే ఈ ఔషధ మొక్కను అనేక రకాల హెూం రెమెడీస్‌లో ఉపయోగిస్తారు. దీని వాడకం వల్ల అనేక జుట్టు సంబంధిత సమస్యలు తగ్గుతాయి. దీని కోసం అలోవెరా జెల్‌ను మార్కెట్ నుండి కొనుగోలు చేయవచ్చు. తాజా కలబంద ఆకు నుండి జెల్‌ను సేకరించి అప్లై చేయవచ్చు. తాజా అలోవెరా జెల్‌ను నేరుగా కుదుళ్లకు అప్లై చేసి మసాజ్ చేయాలి. 30 నిమిషాల తర్వాత క్లీన్ చేసుకోవాలి. దీనివల్ల కుదుళ్లకు రక్త ప్రసరణ మెరుగ్గా జరిగి జుట్టు పొడవుగా పెరుగుతుంది. కలబందను కొబ్బరి నూనెలో కలిపి జుట్టుకు పట్టించాలి. ఇందుకోసం కొబ్బరినూనెలో అలోవెరా జెల్ మిక్స్ చేసి హెయిర్ మాస్క్ లాగా అప్లై చేసుకోవాలి. కావాలంటే ఈ మిశ్రమాన్ని కొద్దిగా వేడి చేసి జుట్టుకు పట్టించి 20 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. ఈ ప్యాక్‌ను క్రమం తప్పకుండా వాడుతూ ఉంటే..త్వరలోనే పొడవాటి మెరిసే జుట్టును పొందుతారు. దీంతో వెంట్రుకల బలానికి కావాల్సిన పోషణ అందుతుంది.

కలబందను కొబ్బరి నూనెలో కలిపి జుట్టుకు పట్టించాలి. ఇందుకోసం కొబ్బరినూనెలో అలోవెరా జెల్ మిక్స్ చేసి హెయిర్ మాస్క్ లాగా అప్లై చేసుకోవాలి. కావాలంటే ఈ మిశ్రమాన్ని కొద్దిగా వేడి చేసి జుట్టుకు పట్టించి 20 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. ఈ ప్యాక్‌ను క్రమం తప్పకుండా వాడుతూ ఉంటే.. త్వరలోనే పొడవాటి మెరిసే జుట్టును పొందుతారు. దీంతో వెంట్రుకల బలానికి కావాల్సిన పోషణ అందుతుంది. అలోవెరా జెల్‌ను గుడ్డుతో కలిపి జుట్టుకు అప్లై చేయడం వల్ల జుట్టుకు పూర్తి పోషణ లభిస్తుంది. దీని కోసం ఒక గిన్నెలో కలబందను తీసుకుని అందులో ఒకటిన్నర చెంచా ఆలివ్ ఆయిల్, గుడ్డులోని తెల్లసోనను కలిపి జుట్టుకు పట్టించి అరగంట సేపు అలాగే ఉంచి కడిగేయాలి ఈ హెయిర్ మాస్క్‌ని వారానికి ఒకసారి జుట్టుకు అప్లై చేయవచ్చు. కోడిగుడ్డులోని ప్రొటీన్స్ జుట్టు బలంగా పెరిగేందుకు సహాయపడతాయి. అలోవెరా జెల్‌ను గుడ్డుతో కలిపి జుట్టుకు అప్లై చేయడం వల్ల జుట్టుకు పూర్తి పోషణ లభిస్తుంది. దీని కోసం ఒక గిన్నెలో కలబందను తీసుకుని అందులో ఒకటిన్నర చెంచా ఆలివ్ ఆయిల్, గుడ్డులోని తెల్లసోనను కలిపి జుట్టుకు పట్టించి అరగంట సేపు అలాగే ఉంచి కడిగేయాలి ఈ హెయిర్ మాస్క్‌ని వారానికి ఒకసారి జుట్టుకు అప్లై చేయవచ్చు. కోడిగుడ్డులోని ప్రొటీన్స్ జుట్టు బలంగా పెరిగేందుకు సహాయపడతాయి. అలోవెరా జెల్, కొబ్బరి పాల మిశ్రమాన్ని జుట్టుకు అప్లై చేయడం వల్ల జుట్టుకు మంచి పోషణ లభిస్తుంది. కాబట్టి ఇది జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది. దీని కోసం 4 చెంచాల కొబ్బరి పాలలో 4 చెంచాల అలోవెరా జెల్ కలపండి. అవసరమైతే, మీరు కొంచెం కొబ్బరి నూనెను కూడా యాడ్ చేసుకోవచ్చు. ఇలా తయారుచేసుకున్న హెయిర్ మాస్క్ ను జుట్టుకు పట్టించి అరగంట నుంచి గంట పాటు అలాగే ఉంచాలి. తర్వాత జుట్టును కడిగి శుభ్రం చేసుకోవాలి. అలో వెరా జెల్, కొబ్బరి పాల మిశ్రమాన్ని జుట్టుకు అప్లై చేయడం వల్ల జుట్టుకు మంచి పోషణ లభిస్తుంది. కాబట్టి ఇది జుట్టు పెరుగుదలకు సహాయపడు తుంది. దీని కోసం 4 చెంచాల కొబ్బరి పాలలో 4 చెంచాల అలోవెరా జెల్ కలపండి. అవసరమైతే, మీరు కొంచెం కొబ్బరి నూనెను కూడా యాడ్ చేసుకోవచ్చు. ఇలా తయారుచేసుకున్న హెయిర్ మాస్క్ ను జుట్టుకు పట్టించి అరగంట నుంచి గంట పాటు అలాగే ఉంచాలి. తర్వాత జుట్టును కడిగి శుభ్రం చేసుకోవాలి. తాజా కలబంద ఆకు నుండి తీసిన గుజ్జును మీ జుట్టుకు పట్టించాలనుకుంటే, ముందుగా ఆకును కత్తిరించి లోపల ఉన్న జెల్‌ను బ్లెండర్‌లో రుబ్బుకోవాలి. అలోవెరా జెల్‌లో కొద్దిగా ఆముదం నూనె వేసి కుదుళ్లకు అప్లై చేయాలి. దీనిని 30 నిమిషాల పాటు ఉంచి తర్వాత క్లీన్ చేసుకోవాలి. ఈ రెండింటిలోని పోషకాలు జుట్టును మెరిసేలా చేస్తాయి. ఇలా చేస్తే జుట్టుకు తగినంత తేమ అందు తుంది. జుట్టు పొడవుగా పెరుగుతుంది. తాజా కలబంద ఆకు నుండి తీసిన గుజ్జును మీ జుట్టుకు పట్టించాలనుకుంటే, ముందుగా ఆకును కత్తిరించి లోపల ఉన్న జెల్‌ను బ్లెండర్‌లో రుబ్బుకోవాలి. అలోవెరా జెల్‌లో కొద్దిగా ఆముదం నూనె వేసి కుదుళ్లకు అప్లై చేయాలి. దీనిని 30 నిమిషాల పాటు ఉంచి తర్వాత క్లీన్ చేసుకోవాలి. ఈ రెండింటిలోని పోషకాలు జుట్టును మెరిసేలా చేస్తాయి. ఇలా చేస్తే జుట్టుకు తగినంత తేమ అందుతుంది. జుట్టు పొడవుగా పెరుగుతుంది. తాజా అలోవెరా జెల్‌ను నేరుగా కుదుళ్లకు అప్లై చేసి మసాజ్ చేయాలి. 30 నిమిషాల తర్వాత క్లీన్ చేసుకోవాలి. దీనివల్ల కుదుళ్లకు రక్త ప్రసరణ మెరుగ్గా జరిగి జుట్టు పొడవుగా పెరుగు తుంది. అలోవెరా జెల్‌లో కొద్దిగా యోగర్ట్ కలిపి హెయిర్ మాస్క్ తయారు చేయాలి. దీనిని కుదుళ్లకు అప్లై చేసి కొద్దిసేపు ఉంచి క్లీన్ చేసుకోవాలి. దీని ద్వారా కుదుళ్లలో పీహెచ్ విలువ సమతుల్యం అవుతుంది. వెంట్రుకలు ఒత్తుగా పెరుగుతాయి. తాజా అలోవెరా జెల్‌ను నేరుగా కుదుళ్లకు అప్లై చేసి మసాజ్ చేయాలి. 30 నిమిషాల తర్వాత క్లీన్ చేసుకోవాలి. దీనివల్ల కుదుళ్లకు రక్త ప్రసరణ మెరుగ్గా జరిగి జుట్టు పొడవుగా పెరుగుతుంది. అలోవెరా జెల్‌లో కొద్దిగా యోగర్ట్ కలిపి హెయిర్ మాస్క్ తయారుచేయాలి. దీనిని కుదుళ్లకు అప్లై చేసి కొద్దిసేపు ఉంచి క్లీన్ చేసుకోవాలి. దీని ద్వారా కుదుళ్లలో పీహెచ్ విలువ సమతుల్యం అవుతుంది. వెంట్రుకలు ఒత్తుగా పెరుగుతాయి.

అవని



## చిన్న ఏలకులు... పెద్ద ప్రయోజనం..!


**మాటల్లో చెప్పలేనన్ని, రాయలేనన్ని లాభాలు.. తెలిస్తే అవాక్కే..**

ఏలకులు అనేక ఔషధ గుణాలను కలిగి ఉన్నాయి. అనేక తీవ్రమైన వ్యాధులను నివారించడంలో ఇది ఉపయోగపడుతుంది. ఏలకులు సాధారణంగా రెండు రకాలు.. ఒకటి నలుపు, రెండు ఆకుపచ్చ. వంటగదిలో దొరికే ఏలకులు రుచికి, సువాసనకు మాత్రమే కాదు.. ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. అధిక రక్తపోటు ఉన్నట్లయితే, ఏలకులు తీసుకోవడం మంచిది. అంతేకాదు..ఏలకులు బరువు తగ్గడానికి సహాయపడే అనేక అంశాలను కలిగి ఉంటాయి. మీ ఆహారంలో ఏలకులను చేర్చుకోవటం వల్ల వేగంగా బరువు తగ్గడంతో పాటు మంచి ఆరోగ్య ప్రయోజనాలు పొందుతారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఏలకులు మధుమేహంలో మేలు చేస్తుంది. ఏలకులలోని యాంటీ ఆక్సిడెంట్లు రక్తంలో చక్కెర స్థాయి లను అదుపులో ఉంచడంలో ప్రయోజనకరంగా పనిచేస్తాయి. జీర్ణవ్యవస్థను మెరుగు పరచడమే కాకుండా క్యాన్సర్ లాంటి వ్యాధుల్ని కూడా అడ్డుకుం టాయి. ఏలకులలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు నోటి క్యాన్సర్, చర్మ క్యాన్సర్ కణాలతో పోరాడడంలో సహాయపడతాయి. డిప్రెషన్ నుంచి బయట పడాలంటే యాలకుల టీకానీ, పాలుకానీ తాగితే మంచి ఉపశ మనం కలిగిస్తుంది. అధిక రక్తపోటును నియంత్రించడంలో పచ్చి ఏలకులు మేలు చేస్తుందని అనేక అధ్యయనాలు వెల్లడించాయి. ఇది రక్త ప్రసరణను సాధారణీకరించడానికి సహాయపడే యాంటీఆక్సిడెంట్ మూలకాలను కలిగి ఉంటుంది. ఏలకులు దగ్గు నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఆకుపచ్చ ఏలకులు వార్మింగ్ ప్రభావాన్ని కలిగి ఉంటాయి. కాబట్టి, రాత్రిపూట దీనిని ఉపయోగించడం వలన జలుబు, దగ్గు లేదా గొంతు నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. రాత్రిపూట గోరువెచ్చని నీళ్లలో ఏలకులను కలుపుకుంటే త్వరగా ఉపశమనం పొందవచ్చు. అంతేకాదు.. స్థూలకాయులు రాత్రిపూట గోరువెచ్చని నీళ్లల్లో కాస్త యాలకుల పొడి కలిపి తాగడం వల్ల ఈ సమస్య నుంచి బయటపడవచ్చు. అంతేకాకుండా, శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో ఇది సహాయపడు తుంది. నరాల బలహీనత ఉన్నవారు, లైంగిక సామర్థ్యం లేనివారు ప్రతి రోజు యాలకులు వాడాలని వైద్యులు సూచిస్తున్నారు. కడుపులో మంట, నొప్పి వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారు ఏలకులు వాడితే ఫలితం ఉంటుంది. నెగెటివ్ ఆలోచనల నుంచి ఏలకులు మనల్ని రక్షిస్తా యి. అలాగే, కిడ్నీలోని మలినాలను తొలగించేందుకు కూడా ఏలకులు ఉపయోగపడతాయి. చర్మంపై నల్ల మచ్చలను తగ్గించడంలో కూడా సహాయపడతాయి.

మార్కెట్

## ధర పెరిగినా తగ్గేదేలే..

**మూడు నెలల్లోనే బంగారం కొనుగోళ్లు ఎంతంటే..?!**



బంగారం ధరలు ధగధగ మెరుస్తున్నా.. గిరాకీ మాత్రం తగ్గడం లేదు. 2022-23తో పోలిస్తే గత ఆర్థిక సంవత్సరం (2023-24) ఆర్థిక సంవత్సరం మార్చి త్రైమాసికంలో పసిడికి గిరాకీ ఎనిమిది శాతం పెరిగి 136.6 టన్నులకు చేరిందని ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజీసీ) వెల్లడించింది. బలమైన ఆర్థిక పరిస్థితులతోపాటు ఆర్బీఐ భారీగా బంగారం కొనుగోలు చేయడం కూడా గిరాకీ పుంజుకోవడానికి కారణం అని డబ్ల్యూజీసీ ఇండియా సీఈఓ సచిన్ జైన్ చెప్పారు. 2023లో 16 టన్నుల బంగారం కొనుగోలు చేసిన ఆర్బీఐ.. కేవలం మార్చి త్రైమాసికంలోనే 19 టన్నులు కొనుగోలు చేసిందన్నారు. ముమ్ముందు బంగారం కొనుగోళ్లు కొనసాగిస్తామని ఆర్బీఐ సంకేతాలిచ్చిందని చెప్పారు. 2022-23 మార్చి త్రైమాసికంతో పోలిస్తే 2023-24 జనవరి-మార్చి త్రైమాసికంలో బంగారా నికి గిరాకీ విలువ పరంగా 20 శాతం గ్రోత్‌తో రూ.75,470 కోట్లు చేరుకున్నది. మొత్తం బంగారం గిరాకీలో ఆభరణాల విలువ నాలుగు శాతం పుంజుకుని 95.5 టన్నుల కొనుగోళ్లు జరగ్గా, పెట్టుబడి కోసం జరిపే బంగారం కొనుగోళ్లు 19 శాతం పెరిగి 41.1 టన్నుల వద్ద నిలిచింది. దేశంలో బలమైన స్థూల ఆర్థిక వాతావరణం వల్లే బంగారం ఆభరణాల గిరాకీకి దోహద పడిందని, అయితే, మార్చిలో ఒక్కసారిగా ధరలు పెరగడంతో సేల్స్ తగ్గాయని సచిన్ జైన్ వెల్లడించారు. ఈ ఏడాది మొత్తంలో బంగారం డిమాండ్ 700-800 టన్నులకు చేరుతుందని అంచనా వేశారు. పాశ్చాత్య మార్కెట్లో ధరలు పెరిగితే బంగారానికి డిమాండ్ పెరుగుతుందని సచిన్ జైన్ పేర్కొన్నారు. మామూలుగా బంగారం ధరలు తగ్గితే భారత్, చైనా మార్కెట్లలో కొనుగోళ్లు పెరుగుతాయన్నారు. కానీ ఈసారి అందుకు భిన్నమైన ధోరణి నెలకొందన్నారు. ఆభరణాలతోపాటు బంగారం బిస్కట్లు, నాణాలు, ఈటీఎఫ్‌లకు కూడా డిమాండ్ పెరిగిందన్నారు. ఇక బంగారం ఆభరణాల విలువ పరంగా 15 శాతం గ్రోత్‌తో రూ.52,750 కోట్లు, పెట్టుబడుల వాటా 32 శాతం పుంజుకుని రూ.22,720 కోట్లకు దూసుకెళ్లింది. మొత్తం మార్చి త్రైమాసికంలో బంగారం కొనుగోళ్లు 20 శాతం పెరిగి రూ.75,470 కోట్లకు చేరుకున్నది. 2023-24 మార్చి త్రైమాసికంలో బంగారం దిగుమతులు 25 శాతానికి పెరిగి 179.4 టన్నులకు చేరుకున్నాయి.

## లాభాల స్వీకరణకు ఇన్వెస్టర్ల మొగ్గు



### నష్టాలతో ముగిసిన ఇండెక్సులు

దేశీయ స్టాక్ మార్కెట్లలో మంగళవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడంతో ఇండెక్సులు నష్టాలతో ముగిశాయి. యూఎస్ ఫెడ్ రిజర్వ్ పాలసీ మీటింగ్ నేపథ్యంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు ప్రాధాన్యం ఇచ్చారు. ఫలితంగా బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ ఇంట్రాడే ట్రేడింగ్ 75,11.39 పాయింట్ల గరిష్ట స్థాయికి దూసుకెళ్లి, ట్రేడింగ్ ముగిసే సమయానికి 188.50 పాయింట్ల నష్టంతో 74,482.35 పాయింట్ల వద్ద ముగిసింది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ సైతం 22,783.35 పాయింట్ల గరిష్టానికి దూసుకెళ్లి, 38.55 పాయింట్ల నష్టంతో 22,603.85 పాయింట్ల వద్ద స్థిర పడింది. బీఎస్ఈలో మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్ గ్రిడ్, ఇండస్ ఇండ్ బ్యాంకు భారీగా లబ్ధి పొందగా, టెక్ మహీంద్రా, టాటా స్టీల్ భారీ నష్టాలతో ముగిశాయి. ఎన్ఎస్ఈలో శ్రీరామ్ ఫైనాన్స్, పవర్ గ్రిడ్ ప్రధానంగా లబ్ధి పొందగా, టాటా స్టీల్, టెక్ మహీంద్రా తదితర స్టాక్స్ నష్టపోయాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ 0.07 శాతం లబ్ధి పొందగా, స్మాల్ క్యాప్ 0.04 శాతం నష్టపోయాయి. నిఫ్టీ ఆటో 1.82 శాతానికి పైగా లాభ పడితే, నిఫ్టీ రియాల్టీ 1.45 శాతం పుంజుకున్నాయి.

### ఎండీహెచ్, ఎవరెస్ట్ మసాలాలపై

## దర్యాప్తు చేస్తున్నామన్న ఆస్ట్రేలియా..!

భారత్‌కు చెందిన ఎవరెస్ట్, ఎండీహెచ్ మసాలాలపై విచారణ జరుపు తున్నట్లు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలు ప్రకటించాయి. ఇటీవల ఎవరెస్ట్ మసాలాలో పురుగుల మందు అవశేషాలు ఉన్నట్లు సింగపూర్ ప్రభుత్వం గుర్తించి.. తిరిగి వాటిని భారత్ పంపేయాలని ఆదేశించింది. ఎండీహెచ్ సాంబార్ మసాలాలో సైతం కేన్సర్ కారకాలు ఉన్నట్లుగా తేలింది. దాంతో ఎండీహెచ్ మలాసాపై హాంకాంగ్ సర్కారు నిషేధం విధించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత రెండు ఉత్పత్తులపై భారత ప్రభుత్వం సైతం దృష్టి సారించి.. ఆయా ఉత్పత్తులపై దృష్టి సారించి.. వివరాలు సేకరిస్తున్నది. ఆయా దేశాల నుంచి సైతం వివరాలు సేకరణలో నిగమగ్నమైంది. ఈ క్రమంలో ఫుడ్ స్టాండర్డ్స్ ఆస్ట్రేలియా-న్యూజిలాండ్ మంగళవారం ఎండీహెచ్, ఎవరెస్ట్ మసాలాలపై దర్యాప్తు చేస్తున్నట్లు ప్రకటించింది. ఆస్ట్రేలియా మార్కెట్ నుంచి ఆయా కంపెనీల మసాలాలను రీకాల్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. హాంకాంగ్ ఇటీవల మూడు ఎండీహెచ్ మసాలా దినుసులు, ఎవరెస్ట్ చేపల మసాలాలు విక్రయాలను నిషేధించింది. ఎథిలీన్ ఆక్సైడ్ అధికంగా ఉన్నందున సింగపూర్ ఎవరెస్ట్ మసాలాను మార్కెట్ నుంచి రీకాల్ చేసింది. సమస్యను అర్థం చేసుకునేందుకు ఇతర దేశాలతో కలిసి పని చేస్తున్నామని. ఆస్ట్రేలియాలోనూ తదుపరి చర్యలు అవసరమా? కాదా? అని నిర్ణయించేందుకు ఫెడరల్ స్టేట్ అండ్ టెరిటరీ ఫుడ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలతో కలిసి పని చేస్తున్నట్లు ఫుడ్




స్టాండర్డ్స్ ఒక ప్రకటనలో పేర్కొంది. ఆస్ట్రేలియాలో విక్రయించే ఆహార పదార్థాల్లో ఇథిలీన్ ఆక్సైడ్ వాడేందుకు అనుమతి లేదని స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా.. ఎండీహెచ్, ఎవరెస్ట్ ఆసియా, యూరప్, ఉత్తర అమెరికాలో అధికంగా అమ్ముడయ్యే మసాలాలు. అమెరికాలోని యునైటెడ్ స్టేట్స్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ సైతం ఈ విషయాన్ని పరిశీలిస్తున్నది.

## శాంసంగ్ గెలాక్సీ ఎస్23పై భారీ డిస్కౌంట్



శాంసంగ్ తన శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఫోన్‌పై భారీ తగ్గింపు ప్రకటించింది. ఫ్లిప్‌కార్ట్ బిగ్ సేవింగ్ డేస్ సేల్‌లో భాగంగా శాంసంగ్ తన ఫ్లాగ్ షిప్ ఫోన్ శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఫోన్ మీద రూ.20,000 భారీ ధర తగ్గించింది. ఈ నెల 29 నుంచి ప్రారంభమైన ఫ్లిప్ కార్ట్ బిగ్ సేవింగ్ డేస్ సేల్‌లో భాగంగా సెలెక్టెడ్ బ్యాంక్ కార్డులు, ఈఎంఐ లావాదేవీలపై అదనపు రాయితీలు ప్రకటించింది. శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఫోన్ క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8 జెన్ 2, డైనమిక్ అమోలెడ్ 2ఎక్స్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. ఫ్లిప్ కార్ట్ బిగ్ సేవింగ్ డేస్ సేల్‌లో భాగంగా రూ.44,999లకే సొంతం చేసుకోవచ్చు. సెలెక్టెడ్ బ్యాంకుల క్రెడిట్ కార్డుపై రూ.2000 డిస్కౌంట్ ఇస్తోంది. మే రెండో తేదీ వరకూ ఈ డిస్కౌంట్ లభిస్తుంది. గతేడాది ఫిబ్రవరిలో మార్కెట్లో ఆవిష్కరించిన శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఫోన్ బేస్ వేరియంట్ రూ.74,999, 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.79,999 ధర ప్రకటించింది. ఈ ఏడాది ప్రారంభంలో శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఫోన్ ధర రూ.10 వేలు తగ్గించేసింది. దీంతో 8జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.64,999, 8జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.69,000లకు లభిస్తుంది. ఓల్డ్ ఫోన్ ఎక్స్ఛేంజ్ కింద గెలాక్సీ ఎస్23 ఫోన్ ధర మరింత తగ్గుతుంది. ఫ్లిప్ కార్ట్ పే లేటర్ సర్వీసు కూడా అందుబాటులో ఉంది. శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.1 అంగుళాల ఫుల్ హెచ్డీ + డైనమిక్ అమోలెడ్ 2ఎక్స్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8 జెన్ 2 మొబైల్ ప్లాట్ ఫామ్, 50-మెగా పిక్సెల్ ప్రైమరీ వైడ్ యాంగిల్ సెన్సర్ కెమెరాతో కూడిన ట్రిపుల్ రేర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 12-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా, 25వాట్ల వైర్డ్ చార్జింగ్, 15 వాట్ల వైర్ లెస్ చార్జింగ్ మద్దతుతో 3,900 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ కలిగి ఉంటుంది.

## ఆర్థిక అక్షరాస్యతతోనే మహిళలకు చేయూత

- మహిళ సాధికారిత గ్రామాభివృద్ధికి కృషి చేయాలి
- పెద్దపల్లి సిడిపిఓ కవిత, కోఆర్డినేటర్ దయ అరుణ



**సుల్తానాబాద్, ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** మహిళ సాధికారిత గ్రామాభివృద్ధి కి కృషి చేయా లి అని పెద్దపల్లి సిడి పిఓ కవిత తెలియజేశారు. ఈ మేరకు పెద్దపల్లి మండలం గౌరెడ్డిపల్లి గ్రామం లోని ఉపాధి హామీ పథకం కార్యక్రమంలో సిడి పిఓ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి డి పిఓ మాట్లాడుతూ మహిళా సాధికారిత గ్రామా భివృద్ధి కి కృషి చేయాలని అని సూచించారు. అ నంతరం జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేట ర్ దయా అరుణ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశు భ్రత,సైబర్ నేరాల పైన అవగాహన,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల పైన అవగాహన కల్పిస్తూ వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. అలాగే బాలికల చదువు యొ క్క ప్రాముఖ్యత బాల్య వివాహాల నిషేధం గురిం చి వివరించారు. మహిళాపట్ల జరుగుతున్న హిం స,దాడుల అరాచకాలు గురుంచి తెలియ పరు స్తూ,సఖి సేవలు,అంగన్వాడి సేవలు,చైల్డ్ హెల్ప్ లైన్,టోల్ ఫ్రీ నెంబర్స్,వయోవృద్ధులు వికలాం గులకు సంబంధించిన అంశాలపై అవగాహన క ల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్ర టరీ ప్రకాష్,అంగన్వాడీ సూపర్వైజర్ పుష్పలత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభంజనం చాటిన కాకతీయ హై స్కూల్ విద్యార్థులు



**మంథని ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** మంథని పట్టణ కేంద్రం లోనీ కాకతీయ హై స్కూల్ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి ప్రభంజనం చటారని పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంగళ వారం ఆయన మాట్లాడుతూ మొత్తము 33 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 100 శాతము ఫలితాలు సాధించారనీ ఆయన తెలిపారు . అందులో నలుగురు 10/10 %ఉూ% సాధించారు. వీరిలో సూర్య మణిదీప్ పటేల్, మెట్ట అశ్విత. వడ్లకొండ శ్రీవిన్య.. వోల్లాల హారిక 10/10 %ఉూ% సాధించారు. అదేవిధంగా ఆర్ రాహుల్ 9.8 జిపిఏ, మని చరణ్ 9.7 జిపిఏ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ,వారి తల్లిదండ్రులకు. సహకరించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా రాబోయే విద్యా సంవత్సరంలో కూడా మెరుగైన ఫలితాలు సాధిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి. స్రవంతి మరియు పావని లు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో విజయ డంకా మోగించిన విశ్వభారతి హై స్కూల్




**గోదావరిఖని ఏప్రిల్ 30 (నినాదం న్యూస్ ):** 2023 -24, పదవ తరగతి పరీక్షా ఫలితాలలో విశ్వభారతి విద్యాసంస్థలు విజయ దంక మ్రోగించడం జరిగింది. విశ్వభారతి, నవోదయ, సెయింట్ జోసెఫ్ విద్యాసంస్థల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణులవడం తో విద్యాసంస్థల అధినేత బందారపు యాదగిరి గౌడ్ వారికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ పదవ తరగతి పరీక్షా ఫలితాలలో సాత్విక్ చరణ్ 10 జిపిఏ సాధించడం జరిగినది. 9.8 జిపిఏ నలుగురు విద్యార్థులు, 9.7 జిపిఏ నలుగురు విద్యార్థులు, 9.5 జిపిఏ ఆరుగురు విద్యార్థులు, ఇంకా చాలామంది విద్యార్థులు 9.0 జిపిఏ కు పైగా చాలామంది విద్యార్థులు ఫలితాలు సాధించారు. పదవ తరగతి విద్యార్థులు అందరూ పాఠశాల ప్రాంగణంలో జరిగిన అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారు, ఇంకా ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల అధినేత బందారపు యాదగిరి గౌడ్ తో పాటు, హెడ్మాస్టర్ బందారపు తిరుపతి గౌడ్, ప్రిన్సిపల్ బందారపు ప్రవీణ్ గౌడ్, ఇంకా ఇన్చార్జెస్, ఉపాధ్యాయులు ఈ అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పదవ తరగతిలో 96.32 శాతం ఉత్తీర్ణత.

- రాష్ట్రస్థాయిలో జిల్లాకు 8వ స్థానం
- జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 30( నినాదం న్యూస్):** పదవ తరగతి ఫలితాలలో పెద్దపల్లి జిల్లాలో 96.32 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు జిల్లాలో 45 పరీక్ష కేంద్రాలలో నిర్వహించిన పదవ తరగతి పరీక్షలలో 7716 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాశారని తెలిపారు. వీరిలో 7432 మంది విద్యార్థులు ఉత్తీర్ణత( 96.32 శాతం) సాధించారని తెలిపారు. 3874 మంది బాలురకు గాను 3688 మంది (95.2 )శాతం, బాలికలు 3842 మందికి గాను 3744 మంది (97.45) శాతం ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రంలో పెద్దపల్లి జిల్లా 8వ స్థానంలో నిలిచిందన్నారు. మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పేర్కొన్నారు.

## కమాన్ పూర్ ఎంపిటిసి 2 పదవికి బోనాల వెంకటస్వామి రాజీనామా



**రామగిరి ఏప్రిల్ 30 నినాదం న్యూస్:** కమాన్ పూర్ ఎంపీటీసీ 2 పదవికి బోనాల వెంకటస్వామి మంగళవారం రాజీనామా చేశా రు. తమ రాజీనామా పత్రాన్ని పెద్దపల్లి జెడ్పి సిఈఓ నరేందర్ కు అందజేశారు. కాగా వ్యక్తిగత కారణాలవల్ల తన పదవికి రాజీనామా చేయడం జరుగు తుంది కేవలం ఎంపిటిసి కి మాత్రమే రాజీనామా చేయడం జరుగుతుందని టిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతానని తెలిపారు. తమ రాజీనామాను ఆమోదించాలని జెడ్పిసిఓ నరేందర్ ను వెంకట స్వామి కోరారు. రాజీనామా పత్రాన్ని జడ్పిసిఓ కమాన్ పూర్ ఎంపీడీవో శ్రీనివాస్ కు అందజేసి పరిశీలించాలని నరేందర్ కోరారు.

# కుందన పల్లి గ్రామ ప్రజలకు అండగా నేనున్న

- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





**గోదావరిఖని ఏప్రిల్ఏ 30 (నినాదం న్యూస్ )** ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ బలపరిచిందంటే గడ్డం వంశీకృష్ణ పెద్దపెల్లి ఎంపీ గా గెలుపొందినట్లే, పట్టువదలని విక్రమార్కుడు మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ పెద్దపల్లి ఎంపీ స్థానం మన కాంగ్రెస్ పార్టీ దే అయితే పారిశ్రామిక ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయొచ్చునని ఎమ్మెల్యే అన్నారు. పెద్దపెల్లి గడ్డ, గడ్డం వారి అడ్డ వంశీకృష్ణను పెద్దపెల్లి ఎంపీగా రికార్డు స్థాయి మెజారిటీతో గెలిపించబోతున్నాం. రాష్ట్రంలో టిఆర్ఎస్ కు బొందపెట్టినట్టు దేశంలో బిజెపి కి బొంద పెట్టే సమయం ఆసన్నమైంది శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ అన్నారు. రామగుండం నియోజకవర్గం అంతర్గం మండలం కుందన పల్లి గ్రామం లో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో జరిగిన పెద్దపెల్లి పార్లమెంటు అభ్యర్థి సన్నాహక సభ కార్యక్రమంలో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు స్థానం అంటే గడ్డం వారి అడ్డ అని దివంగత నాయకులు స్వర్గీయ శ్రీ గడ్డం వెంకటస్వామి రాజకీయ వారసులు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ కుమారుడు గడ్డం వంశీకృష్ణని ను మీ కుటుంబ సభ్యులుగా భావించి రికార్డు స్థాయి మెజారిటీతో గెలిపించారో అదే విధంగా పెద్ద పెల్లి ఎంపీ అభ్యర్థిగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ బలపరిచిన పెద్ద పెల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను దేశంలోనే రికార్డు స్థాయి మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగినది. నిరంతరం రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం అనుక్షణం పరితపించే వ్యక్తి మన ప్రియతమ నాయకులు మంత్రివర్యులు దుద్దుల శ్రీధర్ బాబు ని, ఆయన గెలుపొందింది మొదలు అటు అసెంబ్లీలోనే కాకుండా మంత్రివర్గ సభ్యులని మంత్రివర్యులను ముఖ్యమంత్రిని తదితర సంబంధిత అధికారులను రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసము పలుమార్లు పవర్ ఫ్లాంట్ గురించి అడిగిందే అడిగి మమ్మల్ని పట్టువదలని విక్రమార్కుడి లాగా నిరంతరం కార్య సాధన కోసమే కృషి చేస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ గారు అని,అలాంటి నాయకుడు ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణను బలపరిచిందం టే ఆయన విజయం దాదాపు ఖరారు అయినట్లే రేపు జరగబోయే ఎంపీ ఎలక్షన్లలో గడ్డం వంశీకృష్ణ భారీ మెజారిటీతో గెలవబోతున్నాడని అలాగే పెద్దపెల్లి ఎంపీ స్థానం కాంగ్రెస్ పార్టీదే అయితే రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి మరింతగా ఉపయోగపడనున్నది, అంతేకాకుండా పారిశ్రామిక ప్రాంతాన్ని టీ హబ్ గా, మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగినది.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులతో పాటు కార్పొరేటర్లు, అధ్యక్షులు ఆయా విభాగాల అధ్యక్షులు మహిళా సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖాళీ అవుతున్న బిఆర్ఎస్ పార్టీ

- బిజెపిలో బండి సంజయ్ సమక్షంలో చేరిన మాజీ జెడ్పిటిసి గుర్రాల మల్లేశం లావణ్య
- 2 రోజులలో పూసాలకు చెందిన ఇద్దరు నేతలు పార్టీ ఫిరాయింపులు



**సుల్తానాబాద్, ఏప్రిల్ 30(నినాదం న్యూస్):** పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి వైఖరి నచ్చక తెలంగాణ తొలి ఉద్యమకారుడు కేసీఆర్కు అత్యంత సన్నిహితంగాపార్టీ ఆవిర్భా వం నుండి వెన్ను దన్నుగా నిలిచిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గుర్రాల లావణ్య మల్లేశం,తనఅనుచరులతో కలిసి కరీంనగర్ పా ర్లమెంటు సభ్యులు మాజీ బిజెపి రాష్ట్ర అధ్యక్షు లు బండి సంజయ్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరగా,వారికి బండి సంజయ్ పార్టీ కండువా వే సి సాధారణంగా ఆహ్వానించారు. ఈ మేరకు సో మవారం బీ ఆర్ఎస్ సీనియర్ నేత పార్టీ మండ ల అధ్యక్షులు పురం ప్రేమ్ చందర్ రావు పార్టీలో జరుగుతున్న తీరుపై పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పై పలు ఆసక్తికర ఆరోప ణలు చేసి రాజీనామా చేసి ఒక్కరోజు గడవక ముందే తిరిగి పెద్దపల్లి నియోజకవర్గం లో ముది రాజు నాయకునిగా బలమైన బీసీ వర్గం నేతగా గుర్తింపు పొందిన గుర్రాల లావణ్య మల్లేశం అదే రీతిలో దాసరి మనోహర్ రెడ్డి పై అతని వ్యవహా ర శైలిపై నచ్చక పార్టీని వీడి బిజెపిలో చేరడంపై సర్వత్ర చర్చనీయాంసంఅయింది. రాష్ట్రంలో కాం గ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో బీ ఆర్ ఎస్ పార్టీ రోజురోజుకు పెద్దపల్లి నియోజకవర్గంలో ఖాళీ అవుతుందనే సాంకేతాలు వెలువడుతు న్నాయి. ఇప్పటికే సుల్తానాబాద్ మండలంలో బీ ఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు మాజీ సర్పం చులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరగా, గుర్రాల లావణ్య మల్లేశం బిజెపిలో చేరడం ఆన వాయతి అయింది. అలాగే పూసాల గ్రామానికి చెందిన పురం ప్రేమ్చందర్రావు ఏ పార్టీలో చేరు తారు అన్నది ప్రకటించలేదు. ఈ సందర్భంగా బి జెపిలో చేరిన మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గు ర్రాల లావణ్య మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ప్రారంభంలో పార్టీ వ్యవస్థాపకులు కేసీ ఆర్ కు చేదోడు వాదోడుగా ఉండి తెలంగాణ రా ష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన అధికారం లోకి వచ్చి పది సంవత్సరాలు ఉన్నా,10 సంవ త్సరాలు రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన దాసరి మనోహర్ రెడ్డి గుర్తింపు ఇవ్వకపోగా మా యొక్క ఆర్థిక వ్యాపార రంగంలో ఎదగకుండా అ డ్డుకున్నాడని అయినా కానీ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి పనిచేశామని ఆవేదన వ్యక్తం చేశారు. పా ర్టీలో గుర్తింపు లేకనే వేరే పార్టీలోకి వెళ్లాల్సి వ స్తుందని స్పష్టం చేశారు. గుర్రాల లావణ్య మల్లే శం వెంట మాజీ ఉమ్మడి జిల్లా మత్స్య పారిశ్రా మిక సహకార సంఘం అధ్యక్షులు పోలు లక్ష్మ ణ్,ముదిరాజ్ జిల్లా నాయకులు మంగలి పల్లి వినోద్, భాష వేణి భాను ప్రకాష్, కంకటి నరేష్, దాసరి రాజమల్లు,ఈర్లశ్రీనివాస్,బండారి నరేం దర్,బండి శంకరయ్య,నేదూరి కొమురయ్య, శం కర్,ప్రభాకర్,చొప్పరి మధురయ్య,రమేష్, మహే ష్,కంకటి రాజారామ్,అంజయ్య,బాలయ్య, రా జయ్య,వీరన్న,రాజ కొమురయ్య,రాజేశం,భూ మన్న తోపాటు దాదాపు 150 మంది ముదిరాజ్ సంఘం నాయకులు బిజెపి పార్టీలో చేరారు.

# గడ్డం వంశీని గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తాం


- ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



**గోదావరిఖని ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** 2 ఇంక్లైన్ బాయి బాట కార్యక్రమంలో, ఆర్ జి వన్ సి ఎస్ పి సింగరేణి కార్మికులతో అందరితో కలిసి మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మే నెల 13:2024 న తెలంగాణ రాష్ట్రంలో పెద్దపల్లి ఎంపీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దివంగత నాయకులు గడ్డం వెంకటస్వామి కాకా వారసులు గడ్డం వంశీకృష్ణ ని ఆదరించండని మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుపై వేసి గెలిపించండి అని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి సీఎం ఆదేశానుసారం, ఉప ముఖ్యమంత్రి బట్టి సహకారంతో, మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో. సింగరేణి కార్మిక నాయకులు జనక్ ప్రసాద్ వేజ్ బోర్డు చైర్మన్ గా కార్మికుల కష్టాల పక్షాన ప్రక్షాళన గావించేందుకు పోరాటం చేసే వ్యక్తి అని. సింగరేణి కార్మికుల భవిష్యత్తు బంగారం అయ్యే విధంగా మరిన్ని బొగ్గు బావుల ఏర్పాటుకు రూపకల్పన చేపట్టాము. సింగరేణి కార్మికులకు ప్రమాద బీమా ఒక కోటి రూపాయలు అందించే చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని. సింగరేణి సంస్థలో కారుణ్య ఉద్యోగాల నియామక పత్రాలను అంబేద్కర్ విగ్రహ%శీ% సాక్షిగా అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది. కార్మికుల చెమట చుక్క రూపంతో సంపాదించిన డబ్బులతో నెలకొల్పిన మెడికల్ కాలేజీకి సింగరేణి మెడికల్ కాలేజ్ అని నామకరణం చేసిన బాధ్యత కాంగ్రెస్ పార్టీది. సింగరేణి కార్మికునిగా మీలో ఒక్కడిగా నిరాడంబరంతో వ్యవహరించే డైనమిక్ ఆఫీసర్ బలరాం నాయక్ ని సిఎండిగా నియమించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఫ్లోర్ లీడర్లు మహంకాళి స్వామి,బొంతల రాజేష్, శంకర్, తదితరులో పాటు కార్మిక నాయకులు,కార్మికులు, కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు, ఆయా విభాగాల అధ్యక్షులు, ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో మీరు చేసిన సేవలు ఎంతో అభినందనీయం





- రామగుండం సిపి ఎం శ్రీనివాస్
- శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి

**గోదావరిఖని ఏప్రిల్ 30 (నినాదం న్యూస్):** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో పనిచేసిన నలుగురు ఎస్ఐ లు టి. విక్టర్ 1981 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఎంపికై 42 సంవత్సరాల ఆరు నెలల సర్వీస్, ఎన్. సురేందర్ 1983 బ్యాచ్ కానిస్టేబుల్ గా ఎంపికై 40 సంవత్సరాల 9 నెలల సర్వీస్, టి. గంగరాజు గౌడ్ 1983 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఎంపికై 40 సంవత్సరాల తొమ్మిది నెలల సర్వీస్,ఎన్ .లింగాన్న 1989 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఎంపికై 35 సంవత్సరాల ఒక నెల సర్వీస్ పోలీసు శాఖ లో అమూల్యమైన సేవలు అందించి ఈరోజు పదవి విరమణ సందర్భంగా సీపీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు ఏర్పాటు చేసి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్. పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పదవీ విరమణ ప్రతి ఒక ఉద్యోగికి తప్పదని, ఉద్యోగంలో ఉన్నపుడు చేసిన సేవలే ఉద్యోగణాంతరం కూడా వ్యక్తి గుర్తుండేలా మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తాయని, పదవి విరమణ పొందుతున్న నలుగురు ఎస్ఐ పోలీసు శాఖలో కానిస్టేబుల్ గా ,హెడ్ కానిస్టేబుల్ గా, ఏ.ఎస్.ఐగా, ఎస్.ఐగా పదోన్నతి పొంది సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి 40 సంవత్సరాల పై చిలుకు సర్వీస్ పూర్తి చేసుకుని చేసిన సేవను మరువమని, పోలీస్ శాఖలో ఎంతో పని ఒత్తిడితో విధులు నిర్వర్తించి, ప్రజా రక్షణ కోసం వీరు పోలీస్ శాఖకు చేసిన సేవలు ఎంతో అభినందనీయమని సిపి అన్నారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి డ్యూటీలు చేసినారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. పదవీ విరమణ పొందిన ఎస్ఐ లకు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలను త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మీకు ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీసు శాఖ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏ ఆర్ ఏసీపీ సురేంద్ర, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ బుద్దె స్వామి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లు రమేష్ బాబు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు చేయడం నేరం!



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి( నినాదం న్యూస్ ):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, రెబ్బెన మండలం కొండపల్లి గ్రామంలో మంగళవారం రోజున మైనర్ బాలికకు వివాహం నిశ్చయించినట్లు సమాచారం తెలుసుకున్న జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారులు కొండపల్లి గ్రామాన్ని సందర్శించారు. బాలిక తల్లిదండ్రులకు బంధువులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. గ్రామ పెద్దల సమక్షంలో మైనర్లకు వివాహం చేయడం ద్వారా ఎదురయ్యే సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా బాలస%శీ%రక్షణ అధికారి బూర్ల మహేష్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, అమ్మాయిలకు 18 సంవత్సరాలు అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహాలు చేయాలని అన్నారు. లేనిపక్షంలో బాల్య వివాహం నిషేధిత చట్టం 2006 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అజార్ అలీ, బాల రక్షణ భవన్ సిబ్బంది ప్రవీణ్ కుమార్, చంద్రశేఖర్ డోంగ్రి ప్రవీణ్, అంగన్వాడి టీచర్ సంతోషి సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో 30పోలీస్ యాక్ట్ అమలు!



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్ ):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో శాంతిభద్రతల దృష్ట్యా, జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి ఈరోజు(మే 1నుండి మే 31) వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ తెలిపారు . ఈ మేరకు మంగళవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ వివరాలు వెల్లడించారు. 30 పోలీస్ యాక్ట్-1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఏలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, తదితర ప్రజలు గుమికూడి ఉండేవిధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసి కోలిపే ఎటువంటి ఆయుధాలు కల్గిఉండరాదని తెలిపారు. ప్రజా జనజీవనానికి ఇబ్బంది, చిరాకు కల్గించేందుకు దారితీసే ఇబ్బందికర ప్రజా సమావేశాలు, జన సమూహం అలాంటివి పూర్తిగా నిషేధం అన్నారు. లౌడ్ స్పీకర్లు, డీజే లు వంటివి నిషేధమని తెలిపారు. ప్రచార రథాలు, మైకులు, తదితర అధిక శబ్ద పరికరాలు నిషేధించబడినవని సూచించారు. చట్టపరమైన జారీచేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం శిక్షార్హులు అవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా అందరూ పాటించాలన్నారు. ఏలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని సూచించారు. 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎటువంటి అనుమతులు లేని ర్యాలీలు నిర్వహించిన వారిపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ముఖ్యమంత్రి జనజాతర సభను విజయవంతం చేయండి!



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్ ):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో మే రెండవ తేదీన నిర్వహించనున్న జనజాతర మహాసభను విజయవంతం చేయాల ని కాంగ్రెస్ పార్టీ నియో జకవర్గ ఇన్చార్జి అజ్మీర శ్యాం నాయక్ అన్నారు. మంగళవారం రోజున ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శ్యామ్ నాయక్ మాట్లాడుతూ ఈ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నరని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్ పక్కన ఉన్న మైదానంలో ఈ జన జాతర సభను గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్యమంత్రితో పాటు జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ గెలుపుకై అందరూ కృషి చేయాలని కోరారు ఈ జన జాతర సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు,ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి జనజాతర సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి రాజభత్తుల మల్లికార్జున్, కోఆర్డినేటర్ రాపర్తి మురళి,మాలి సంఘం అధ్యక్షుడు శంకర్ పాల్గొన్నారు.

# నియోజకవర్గ పరిధిలో దివ్యాంగుల హోమ్ పోలింగ్

### ఆర్డీవో, ఆరో. జి శ్రీనివాసరావు



**మిర్యాలగూడ, ఏప్రిల్ 30, (నినాదం న్యూస్):** మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో 363 మంది 85సంవత్సరాల వృద్ధులు, దివ్యాంగుల హెూం పోలింగ్ కోసం 10 రూట్లలో పోలింగ్ అధికారులు వెళ్తారని మిర్యాలగూడ ఎఆర్ఓ, ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావు, తహసీల్దార్ ఎన్. హరి బాబులు మంగళవారం విలేకరులకు తెలిపారు. సెక్టోరల్ ఆఫీసర్, రూట్ ఆఫీసర్, పిఓ, ఎపిఓ, పీపీఓ, పోలీస్ సిబ్బందితో మే 4, 5న ఓటర్ల ఇంటి కి చేరుకొని బ్యాలట్ బాక్స్‌లో ఓటు వేయించుకుంటారని తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది సుమారు 2,695మంది ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికల సామాగ్రి పంపిణి, స్వీకరణ కేంద్రం (డిఆర్సి) లో బాలట్ బాక్స్ ఏర్పాటు చేస్తున్నట్టు అదేవిధంగా పోలీస్ అధికారులు, సిబ్బందికి రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో బాక్స్ ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. మే ఒకటిన పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, ఏర్పాట్ల గురించి మండలాల పంచాయతీ కార్యదర్శులు, మునిసిపల్ సిబ్బందికి స్థానిక ఎఆర్సి గార్డెన్స్ లో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

# ఆల్ఫోర్స్ అదుర్స్...

- 135 మందికి10 జి.పి.ఏలతో జయకేతనం
- అత్యుత్తమ బోధనతోనే అద్భుత ఫలితాలు
- విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 30(నినాదం న్యూస్):** అత్యుత్తమ భోధన ద్వారా అగ్రశ్రేణిలో ఫలితాలను సాధించవచ్చని, ఇదే ఉజ్వల భవిష్యత్తుకు పునాది అని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేంద్రరెడ్డి అన్నారు. నగరంలోని వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనిటాట్స్ ప్రాంగణంలో 10వ తరగతి ఫలితాలలో ఆల్ఫోర్స్ గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్‌కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ 10 జి.పి.ఏ. లు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి విజయోత్సవ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. అల్ఫోర్స్ గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్ కు చెందిన అత్యధిక 135 మంది విద్యార్థులు 10 జి.పి.ఏ లను సాధించడం చాలా గొప్ప విషయమని, జిల్లాలో అగ్రగామిగా కొనసాగటం చాలా స్ఫూర్తిదాయకమని. అత్యుత్తమ ఫలితాలకు అల్ఫోర్స్ నిర్వచనమని చెప్పారు. 139 మంది విద్యార్థులు 9.8 జి.పి.ఏ సాధించారని, 113 మంది విద్యార్థులు 9.7 జి.పి.ఏ లను సాధించారని తెలిపారు. 1140 మంది విద్యార్థులకు గాను 747 మంది విద్యార్థులు 9 జి.పి.ఏ ఆపై మార్కులు పొందారన్నారు. కాగా ఇటీవల కాలంలో ప్రకటించిన ఇంటర్, ఐఐటి- జెఇఇ (మెయిన్) ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రస్థాయి ఉత్తమ మార్కులను మరియు వివిధ విభాగాల్లో ప్రశంసనీయ ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారని చెప్పారు. అత్యధిక స్థాయిలో 10 జి.పి.ఏ లు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తు విజేతలందరికి పుష్ప గుచ్ఛాలను అందజేసి అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని అకాక్షించారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ ప్రోత్సాహాన్ని అందిస్తున్న తల్లిదండ్రులకు మరియు విజయపరంపరను కొనసాగించడానికై ఆహర్నిశలు కృషిచేస్తున్న ఉపాధ్యాయులకు సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.







## తెలంగాణ ఎస్.ఎస్.సీ. ఫలితాల్లో

# శ్రీ చైతన్య విజయధంకా

- 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులు 1402
- 9.8 జీపీఏ ఆపైన సాధించిన విద్యార్థులు 2803
- 9.0 జీపీఏ ఆపైన సాధించిన విద్యార్థులు 8216
- కేవలం మాథ్స్, సైన్స్ సబ్జెటక్టులలో ఏ గ్రేడ్స్ సాధించిన విద్యార్థులు 17,913



**హైదరాబాద్ ,(నినాదం న్యూస్) :** ఎస్ ఎస్ సీ 2023-24 ఫలితాల్లో శ్రీ చైతన్య నుండి 1402 మంది విద్యార్థులు 10/10 జీపీఏ ని సాధించి విజయ ధంకా మోగించారని శ్రీ చైతన్య స్కూల్స్ డైరెక్టర్ సీమ తెలిపారు. అదేవిధంగా 9.8 జీపీఏ ఆపైన సాధించిన విద్యార్థులు 2803 మంది మరియు 9.5 జీపీఏ ఆపైన సాధించిన విద్యార్థులు 5207 మంది మరియు 9.0 జీపీఏ ఆపైన సాధించిన విద్యార్థులు 8216 మంది ఉన్నారని ఆమె తెలిపారు. అదేవిధంగా శ్రీ చైతన్య స్కూల్ ఓవర్ ఆల్ జీపీఏ 10 కిగాను 9.2, ఓవరాల్ పాస్ పర్సంటేజ్ 99.2% గాను ఉన్నట్లు ఆమె చెప్పారు. 100% విద్యార్థులు పాసైన బ్రాంచీల సంఖ్య 84 అనీ, మాథ్స్ మరియు సైన్స్ సబ్జెక్టులలో17913మంది విద్యార్థులు ఏ గ్రేడ్స్ సాధించారని ఆమె చెప్పారు. కాగా శ్రీ చైతన్య సాధించిన 10/10 జిపిఏ సాధించిన విద్యార్థుల సంఖ్య 1402 కి మరే ఇతర విద్యా సంస్థ దరిదాపుల్లో కూడా లేదని ఆమె మరియు అన్ని విభాగాల్లో కూడా శ్రీ చైతన్య స్టేట్ నెంబర్ వన్ మరోసారి నిరూపితమైందని ఆమె స్పష్టం చేశారు. అదేవిధంగా గ్రేడ్ పాయింట్స్ అయినా మార్కులైనా పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రం ఏదైనా ఎల్లప్పుడూ శ్రీ చైతన్యే నెంబర్ 1 స్థానంలో నిలుస్తుందని శ్రీ చైతన్య స్కూల్స్ డైరెక్టర్ సీమ ఈ సందర్భంగా అన్నారు. ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ, రీసెర్చ్ ఓరియెంటెడ్ టీచింగ్ మెథడాలజీ, సి-ఐపీఎల్, ఎం పి ఎల్, ఐకాన్, సి-బ్యాచ్, సివిల్స్, మెడికానై మరియు టెక్నో వంటి పటిష్ఠమైన అకాడమిక్ ప్రోగ్రామ్స్, మైక్రో లెవెల్ టీచింగ్ సిస్టం మరియు అంకితభావంతో పనిచేసే అధ్యాపకుల వలన మాత్రమే ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమవుతున్నాయని శ్రీచైతన్య స్కూల్స్ డైరెక్టర్ సీమ తెలిపారు. కాగా, 2023 సంవత్సరంలో ఐఐటీ-జేఈఈ మెయిన్, అడ్వాన్స్ మరియు నీట్ పరీక్షల్లో “ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరి” లో ఫస్ట్ ర్యాంకులు అన్నీ శ్రీ చైతన్య స్కూల్స్ విద్యార్థులు సాధించిన విషయం ఈ సందర్భంగా ఆమె మరోసారి గుర్తు చేశారు. ఇంతటి అనితర సాధ్యమైన విజయానికి కారణమైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు మరియు అధ్యాపక బృందానికి ఆమె అభినందనలు తెలియజేశారు.

# ‘ట్రినిటి’ లేరెవరు సాటి

### పెద్దపల్లిలో పెద్దవిద్యాసంస్థ - పదోతరగతి ఫలితాల్లో జయకేతనం - 29 పదికిపది 24 9.8 జిపిఏలు



**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ (30 నినాదం న్యూస్)** పదో తరగతి పరీక్ష ఫలితాల్లో పెద్దపల్లి ట్రినిటి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. జిల్లాస్థాయిలో తమ విద్యాసంస్థ ప్రథమ స్థానంలో నిలిచినట్లు పాఠశాల యాజమాన్యం ప్రకటించింది. ఇందులో 29 మంది విద్యార్థులు 10 జీపీఏ, 24 మంది 9.8 జీపీఏ, 40 మంది 9.7 జీపీఏ, 28 మంది 9.5 జీపీఏ, 29 మంది 9.3 జీపీఏ, 28 మంది 9.2 జీపీఏ, 20 మంది 9 జీపీఏ సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి, కరస్పాండెంట్ ప్రశాంత్ రెడ్డి, ప్రిన్సిపల్ రమేష్, వైస్ ప్రిన్సిపల్ కుమార్ స్వామిలు అభినందించారు.

## శబరి నుంచి అలసిన ఊపిరి పాట విడుదల




కోలీవుడ్ బ్యూటీ వరలక్ష్మి శరత్ కుమార్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న నటిస్తోన్న చిత్రం శబరి. అనిల్ కట్జ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం మల్టీలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతోంది. ఇప్పటికే మేకర్స్ శబరి ప్రపంచాన్ని పరిచయం చేస్తూ రిలీజ్ చేసిన వీడియోలో? వరలక్ష్మి శరత్‌కుమార్ బైక్‌పై స్టైలిష్‌గా రైడ్ చేస్తున్న విజువల్స్ ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రం నుంచి అలసిన ఊపిరి సాంగ్‌ను లాంఛ్ చేశాడు డైరెక్టర్ కరుణకుమార్. వరలక్ష్మి సోలో ట్రాక్ సినిమాకు హైలెట్‌గా నిలవనుందని విజువల్స్ చూస్తే అర్థమవుతోంది. ఈ సందర్భంగా కరుణకుమార్ మాట్లాడుతూ.. పాట లిరిక్స్, విజువల్ ప్రెజెంటేషన్ నాకు బాగా నచ్చాయి. సినిమాలో చూపించిన తల్లీ కూతుళ్ల సెంటిమెంట్ యూనివర్సల్ స్థాయిలో ఉంది. సినిమా కోసం టీమ్ తమ మనస్సు పెట్టి పనిచేసింది. వరలక్ష్మి లేడీ ఓరియెంటెడ్ పాత్రలో అద్భుతంగా నటిస్తోంది. దర్శకుడు అనిల్ కట్జ్ చాలా ఆసక్తికరమైన విషయాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాడని మాత్రం ఖచ్చితంగా చెప్పగలనన్నాడు. వరలక్ష్మి శరత్ కుమార్ కూతురితో కలిసి అటవీ ప్రాంతంలో ఉన్న ఓ ఇంటికొస్తుంది. అయితే ఆ ఇంట్లోకి గుర్తు తెలియని ఆగంతుడు ప్రవేశిస్తాడు. ఇంతకీ ఆ ఇంట్లో ఏం జరిగిందనేది సస్పెన్స్ లో పెడుతూ కట్ చేసిన వీడియో సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ వీడియోతో సినిమాలో థ్రిల్లింగ్‌కు గురి చేసే అంశాలున్నట్టు చెబుతున్నాడు. శబరి చిత్రంలో గణేశ్ వెంకట్రామన్, మిమే గోపి, సునయన, శశాంక్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి గోపీ సుందర్ సంగీతం అందిస్తున్నాడు. మహర్షి కొండ్ల సమర్పణలో మహేంద్ర నాథ్ కొండ్ల నిర్మిస్తున్న ఈ చిత్రంలో బేబి కృతిక, రాజశ్రీ నాయర్, భద్రమ్, ఫణి, కృష్ణ తేజ, ప్రభు, అర్చన అనంత్, కేశవ్ దీపక్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## ఎగ్ ఫ్రీజింగ్ చేయించా : నటి మెహ్రీన్ వెల్లడి



ఇటీవల హీరోయిన్ మృణాల్ ఠాకూర్ చేసిన కామెంట్స్ ఫిల్మ్ వర్గాల్లో హాట్ టాపిక్ అయిన సంగతి తెలిసిందే. ప్రస్తుత రోజుల్లో సరైన రిలేషన్ షిప్ దొరకడం చాలా కష్టమని.. అందుకే తాను ఎగ్ ఫ్రీజింగ్ గురించి ఆలోచిస్తున్నట్లు చెప్పుకొచ్చింది. దీంతో అసలు ఎగ్ ఫ్రీజింగ్ అంటే ఏంటీ ? అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. ఎగ్ ఫ్రీజింగ్ అంటే వయసులో ఉన్నప్పుడే ఆరోగ్యకరమైన అండాల్ని భద్రపరచుకో వడం. కావాల్సినప్పుడు పిల్లలను కనే వెసులుబాటు కల్పిస్తోన్న ఈ సంతాన పద్ధతిని చాలా మంది హీరోయిన్స్ పాటిస్తున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ ఈ ఎగ్ ఫ్రీజింగ్ చేయించుకోగా.. ఇప్పుడు హీరోయిన్ మెహ్రీన్ కూడా ఆ జాబి తాలో చేరారు. తాను ఎగ్ ఫ్రీజింగ్ చేయించుకున్నానని.. గత రెండేళ్లుగా దీనికోసం ప్రయత్నిస్తున్నట్లు ఓ వీడియోను షేర్ చేస్తూ అసలు విషయం బయటపెట్టింది. ‘ఇది నా వ్యక్తిగత విషయం.. కానీ అందరితో పంచుకోవాలా ?వద్దా? అని చాలాసార్లు ఆలోచించాను. కానీ నాలాంటి చాలా మంది మహి ళలు ఈ ప్రపంచంలో ఉన్నారు. ఎప్పుడు పెళ్లి చేసుకోవాలి ?ఎప్పుడు పిల్లలను కనాలి ? అని ఇంకా నిర్ణయించుకోలేక పోతున్నారు. భవిష్యత్తు కోసం ఇది చాలా ముఖ్యం అని నేను భావించాను. దీని గురించి ఎవరు ఎక్కువగా మాట్లాడడం లేదు. కానీ ఇప్పుడు మారుతున్న టెక్నాలజీ సాయంతో మన కోసం మనం మంచి నిర్ణయాలు తీసుకోగలుగుతున్నాం. తల్లి కావాల నేది నా కల. కానీ అందుకు కొన్ని సంవత్సరాలు ఆలస్యం కావచ్చు. అందుకే ఈ ఎగ్ ఫ్రీజింగ్. ఆసుపత్రులంటే భయం ఉన్న నాలాంటి వారికి ఇది పెద్ద సవాలుగా మారింది. ఎందు కంటే హార్మోన్ల ఇంజక్షన్స్ కారణంగా నేను ఆసుపత్రికి వెళ్లిన ప్రతిసారీ కళ్లు తిరిగి పడిపోయాను. ఇది విలువైదేనా అని అడిగితే కచ్చితంగా అవును అని చెబుతాను. మీరు ఏ పని చేసినా మీకోసమే చేయండి.. ఇందుకు ఎప్పుడూ నా పక్కనే ఉన్న నా గైనకాలజిస్ట్ డాక్టర్ రిమ్మి.. మా అమ్మకు ధన్యవాదాలు‘ అంటూ మెహ్రీన్ రాసుకొచ్చారు. ప్రస్తుతం మెహ్రీన్ షేర్ చేసిన వీడియో నెట్టింట వైరలవుతుంది.

## నినాదం సినిమా

## చకచకా తండేల్ షూటింగ్

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య నటిస్తోన్న చిత్రం తండేల్ చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. రొమాంటిక్ డ్రామా నేప థ్యంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో కోలీవుడ్ భామ సాయి పల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో పోషిస్తోంది. తండేల్ డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌కు సంబంధించిన వార్త ఇప్పటికే అక్కినేని అభిమానులను ఖుషీ చేస్తోంది. తండేల్ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ నెట్‌ప్లిక్స్ దక్కించుకోగా.. తండేలా స్ట్రీమింగ్ రైట్స్‌ను నెట్‌ప్లిక్స్ రూ.40 కోట్లకు సొంతం చేసుకుంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన వర్కింగ్ స్టిల్ ఒకటి బయటకు వచ్చింది. చైతూ, సందీప్ వేద్, జబర్దస్త్ మహేశ్, చందూ మొండేటి అండ్ టీం షూటింగ్ లొకేషన్‌లో తీసిన స్టిల్‌ను షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. తండేల్ నుంచి లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో చైతూ మత్స్యకారుడిగా మాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు. తండేల్ లో సాయిపల్లవి పోషిస్తున్న సత్య పాత్ర ఇంట్రడక్షన్ వీడియో ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది.

# లవ్ డ్రామా సినిమాలంటే ఇష్టం

### నటి మాళవికా మోహన్



మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్ సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్‌గా ఉంటారో తెలిసిందే! ప్రస్తుతం ఆమె చేతిలో తమిళంలో ’తంగలాన్’, తెలుగులో ’రాజా సాబ్’, హిందీలో ’యుద్ర’ చిత్రాలున్నాయి. అయితే ఈ మూడు చిత్రాలు షూటింగ్‌కు విరామం రావడంతో ఆమె కాస్త చిల్ అవుతున్నారు. ఇటీవల ఫారిన్ ట్రిప్ వేసిన ఆమె ప్రస్తుతం ఇంట్లో ఉంటూ అభిమానులతో నెట్టింట ముచ్చట్లు పెడుతున్నారు. ’ఆస్క్ మాళవిక’ అంటూ ట్విటర్‌లో క్వశ్చన్ అండ్ ఆన్సర్ సెషన్ నిర్వహించారు. ఆమె నటిస్తున్న చిత్రాలు, ఇష్టాయిష్టాల గురించి పలువురు నెటిజన్లు అడగగా, ఓ నెటిజన్ మాత్రం అసహనానికి గురయ్యే ప్రశ్న అడిగాడు. ఇంతకీ అతను అడిగిన ప్రశ్న ఏంటంటే.. ‘గ్లామర్ షో చేయడం కాకుండా పాత్రకు తగ్గట్లు యాక్ట్ చేయడం ఎప్పుడు మొదలుపెడతారు’ అని అడిగాడు. ఆ ప్రశ్నకు అసహనానికి లోనైన మాళవిక ’నేను చేయను. నీకు ఏమైనా ఇబ్బందా?’ అంటూ ఘాటుగా సమాధానం ఇచ్చింది. ’ఫీల్ అవ్వకండి మేడమ్’, ’మీరు అలాంటి వారికి ఎందుకు ఆన్సర్ ఇస్తారు’ అంటూ మరికొందరు అభిమానులు ఆమెను కూల్ చేశారు. తనకు లవ్ డ్రామా, రొమాంటిక్ కామెడీ, థ్రిల్లర్ జానర్ సినిమాలంటే చాలా ఇష్టమని చెప్పారు. కథానాయికల్లో అనుష్కాశెట్టి, సమంత అంటే చాలా ఇష్టమని, ఫస్ట్ సెలబ్రిటీ క్రష్ హృతిక్ రోషన్ అని తెలిపింది.

## పరిశ్రమలో తగినంత గుర్తింపు రాలేదు

ఇలియానా



ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా అగ్ర కథానాయకుల సరసన అలరించారు ఇలియానా. తాజాగా ఆమె ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తాను నటించిన ఓ బాలీవుడ్ చిత్రం తర్వాత దక్షిణాదిలో అవకాశాలు తగ్గాయన్నారు. ’2012లో అనురాగ్ బసు దర్శకత్వంలో తెరకెక్కిన ’బర్ఫీ’లో ప్రధానపాత్ర పోషించాను. అప్పటికే నేను దక్షిణాదిలో ఫుల్ బిజీ. బర్ఫీ కథా చాలా నచ్చింది. అలాంటి చిత్రాల్లో అవకాశాలు అరుదుగా వస్తాయనిపించింది. దాన్ని వదులుకోవడం తెలివి తక్కువతనంగా భావించాను. అందుకే ఓకే చేశా. అనుకున్నట్లుగానే అది ప్రేక్షకాదరణ పొందింది. దీంతో అందరూ నేను దక్షిణాదిని వదిలేసి బాలీవుడ్‌కు మకాం మార్చానని అనుకున్నారు. ఇక సౌత్ ఫిల్మ్స్‌లో నటించనని భావించారు. ఆ అపోహతోనే నాకు అవకాశం ఇచ్చేందుకు దర్శకనిర్మాతలు ఆసక్తి చూపలేదు. బాలీవుడ్‌కు వెళ్లాక నేను సినిమాలు ఎంపిక చేసే విధానంలో మార్పు వచ్చింది. చాలా సెలక్టివ్‌గా వ్యవహరించా. ఏ పని అయినా నిజాయితీగా చేస్తా. నా పాత్రకు వందశాతం న్యాయం చేయడానికి ప్రయత్నిస్తాను. కానీ పరిశ్రమకి వచ్చి ఇన్నేళ్లు అవుతున్నా.. నాకు రావాల్సిన గుర్తింపు రాలేదనిపిస్తుంది. దానికి కారణం కూడా తెలీదు’ అని చెప్పారు.తాజాగా ఇలియానా ’దో ఔర్ దో ప్యార్’తో ప్రేక్షకులను పలకరించారు. విద్యాబాలన్, ప్రతిక్ గాంధీలు ఇందులో కీలకపాత్రలు పోషించారు. ఇటీవల విడుదలైన ఈ రొమాంటిక్ కామెడీ డ్రామా బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ అందుకుంది. కొన్ని నెలల క్రితం ఆమె ఓ బిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చి మాతృత్వాన్ని ఆస్వాదిస్తోంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741